
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కర్నూలు
సోమవారం 28 ఆగస్టు 2017 | 12



ఊరేగింపులు నిషేధం



- మూడంచల భద్రత నడుమ కౌంటింగ్
- పాస్‌లు ఉన్నవారికే అనుమతి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.సత్యనారాయణ

9

కౌంటింగ్‌కు భారీ భద్రత



- నంద్యాలలో 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమలు
- ర్యాలీలు, బాణ సంచాకు అనుమతి లేదు
- ఎస్పీ గోపినాథ్ జెట్టి

10

నేడే గెలిచేది..!



వివరాలు 9వ పేజీలో



- ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్
- 11 గంటలకు ఫలితం వచ్చే అవకాశం
- 14 టేబుళ్లు.. 19 రౌండ్లు
- భారీగా మోహరించిన పోలీసులు
- ప్రధాన పార్టీలు, రాష్ట్ర ప్రజల్లో ఉత్కంఠ



భూమా బ్రహ్మానందరెడ్డి, శిల్పా మోహన్ రెడ్డి. ఎలాంటి సంచలనాలూ జరక్కుంటే.. ఈ ఇద్దరిలో ఒక్కరు.. ఈ రోజు గెలుస్తారు. ఎవరి లెక్కలు వారికున్నాయి. బరిలో ఉన్నది 15 మంది అయినా.. ఇద్దరి మధ్యనే ప్రధాన పోటీ. ఎప్పుడెప్పుడు తెలవారతుందా అని అందరిలో ఉత్కంఠ. ఊపిరి బిగబట్టి.. టీవీలకు అతుక్కుపోయి.. ఒక్కో రౌండ్ ఫలితం కోసం ఎదురుచూపు. నంద్యాల ప్రజలు సైకిల్‌కి జై కొట్టారా..? ఫ్యాన్‌కు ఊరట నిచ్చారా..? 23వ తేదీన ఈవీఎంలలో జడ్జిమెంట్ రిజర్వ్ అయింది. అందులో ఏముందో ఈ రోజు తేలుతుంది. ఎన్నికల్లో పోటీ అభ్యర్థుల మధ్య జరుగుతుంది. కానీ ఈ ఉప ఎన్నిక భిన్నం. రెండు పార్టీల నడుమ అని కొందరు, రెండు పార్టీల అధినేతల మధ్య అని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. అధికార పార్టీ అభివృద్ధిని, ప్రతిపక్షం వివాదాస్పద విమర్శలను అస్త్రాలుగా సంధించాయి. నోటిఫికేషన్ నుంచి పోలింగ్ దాకా మొత్తం ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన అధికార యంత్రాంగానికి.. ఈ రోజే అసలైన పరీక్ష. అందుకే ఎన్నికల అధికారులు, పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు.

నిమజ్జనోత్సాహం

- జిల్లాలో తొలివిడత ముగింపు
- కలిసొచ్చిన భారీ వర్షాలు

వినాయక నిమజ్జనోత్సవాలు ప్రారంభమయ్యాయి. జిల్లాలోని పలు ప్రాంతాల్లో మూడు రోజుల పూజ అనంతరం అట్టహాసంగా స్వామివారికి వీడ్కోలు పలికారు. జలాశయాలు ఒట్టిపోవడంతో నిజమజ్జనానికి సమస్యలు వస్తాయని భక్తులు ఆందోళన చెందారు. అయితే మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు సమస్యను దూరం చేశాయి. దీంతో మరింత ఉత్తేజంగా స్వామివారి ఊరేగింపులు నిర్వహించారు. రంగులు జల్లుకుంటూ, నృత్యాలు చేస్తూ ఉత్సవాలకు ముగింపు పలికారు.

మరిన్ని ఫొటోలు సెంటర్ స్ప్రెడ్‌లో...



డోన్ చెరువులో..

- ఆదివారం సగటు 38.8 మిల్లీమీటర్లు
- పొంగి ప్రవహిస్తున్న వాగులు, వంకలు
- మిద్దెలు కూలి ఇద్దరి మృతి



చాగలమర్రి మండలంలోని కలుగొట్లపల్లెలో వక్కిలేరు ఉధృతి

భారీ వర్షాలు

ఖరీఫ్‌లో తొలిసారిగి జిల్లాలో కరువుదీరా వర్షం కురుస్తోంది. మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో జలాశయాల్లో నీరు చేరుతోంది. ఆగస్టు నెల సగటు వర్షపాతం 136 మి.మీ.ని అధిగమించి.. 162 మి.మీ.కు చేరుకుంది. కొసిగి, గోనెగండ్ల, కృష్ణగిరిలో ఎనిమిదిన్నర సెంటీమీటర్లకుపైగా వర్షం కురిసింది. ఆదివారం ఒక్కరోజే 38.8 మి.మీ. సగటు వర్షపాతం నమోదైంది. పలు ప్రాంతాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఉల్లి, పత్తి పంటలతోపాటు పూలతోటలకు నష్టం వాటిల్లింది. మట్టిమిద్దెలు కూలి బండి ఆత్మకూరులో వృద్ధురాలు, కోడుమూరులో వృద్ధుడు మృతిచెందారు.

వివరాలు 3, 10 పేజీల్లో..
ఫొటోలు: 12వ పేజీలో

'అభివృద్ధే టీడీపీని గెలిపిస్తుంది'

గోస్పాడు: నంద్యాల ఉప ఎన్నికలో అధికార తెలుగు దేశం పార్టీ చేసిన అభివృద్ధి పనులే టీడీపీని గెలిపిస్తాయని మండల టీడీపీ నాయకులు శీలం భాస్కర్‌రెడ్డి, ఏరాసు చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. దివంగత ఎమ్మెల్యే భూమా నాగిరెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ సీఎం చంద్రబాబు నాయుడు అమలు చేశారన్నారు. ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారన్నారు. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

పూజలందుకుంటున్న గణనాథులు


విహార యాత్రలో విద్యా గణపతి

నంద్యాల (కల్చరల్): గణేష్ మహోత్సవాల్లో భాగంగా నంద్యాల గణేష్ మండపాల వద్ద స్వామివారికి సంప్రదాయ బద్ధంగా విశేష పూజలు చేస్తున్నారు. ఆదివారం మూడో రోజున కూడా పట్టణంలోని పలు కూడళ్లలో గణేష్ మండపాల వద్ద ఉదయం సాయంత్రం అర్చకులు స్వామివారికి మంగళ హారతులు ఇచ్చి నైవేద్యాలు సమర్పిస్తున్నారు. ప్రతి మండపం వద్ద విద్యుత్ దీపాలంకరణ ఆకట్టుకుంటోంది. భక్తి పాటలు మారుమ్రోగుతున్నాయి. సాయంత్రం వేళలో స్వామివారిని దర్శించుకునేందుకు పట్టణంలోని అన్ని మండపాల సందర్శనకు భక్తులు వెళ్తున్నారు.

ఆకట్టుకుంటున్న విద్యాగణపతి

సంజీవనగర్ కోదండ రామాలయంలో విద్యాగణపతి ప్రాంగణంలో విహార యాత్రకొలను, ఆధ్యాత్మిక కేంద్రం, భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. సాయంత్రం నుంచి విద్యాగణపతిని చూసేందుకు భక్తులు అత్యధిక సంఖ్యలో తరలివచ్చారు. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కొలనులో నీటిపై తేలియాడుతూ హంస వాహనంపై విద్యా గణపతి విహరించడం అందరినీ అలరించింది.

స్టేడియం.. సర్వం గణనాథమయం

కోదండ రామాలయం ప్రాంగణంలోనే క్రికెట్ స్టేడియం మాదిరి ఏర్పాటు చేశారు. అందులో గణపతులను ప్రతిష్ఠించారు. క్రికెట్, బౌలర్, బ్యాట్స్‌మెన్, కీపర్, ఎంపైర్ మాదిరి విగ్రహాలను ఏర్పాటు చేసి సర్వం గణపతి మయమంటూ స్ఫురించేలా మోడల్ స్టేడియాన్ని ఏర్పాటు చేశారు.

'గిడుగు జయంతిని అధికారికంగా నిర్వహించాలి'

నంద్యాల (ఎడ్యుకేషన్): గిడుగు రామమూర్తి పంతులు జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసరెడ్డి, అధ్యక్షుడు కొండయ్య ప్రభుత్వాన్ని కోరారు. వాడుక భాష జాతి జనుల జీవన భాష అని ఎలుగెత్తి చాటిన వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించినప్పటికీ అమలు కావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు భాషా వికాసానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు.

రేపు జిల్లా కలెక్టరేట్ ఎదుట ఉపాధ్యాయుల నిరసన

నంద్యాల (ఎడ్యుకేషన్): నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ ఎస్టీయూ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట నిరసన దీక్షను చేపడుతున్నట్లు ఆ సంఘం రాష్ట్ర కౌన్సిలర్ చంద్రశేఖర్ తెలిపారు. ఆదివారం స్థానిక ఎస్టీయూ ప్రాంతీయ కార్యాలయంలో నిరసన దీక్షకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వహిస్తోందని పేర్కొన్నారు. నిరసన దీక్షకు జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు నాగేంద్ర, శ్రీనివాసరెడ్డి, సుబ్బారావు, శేఖర్, విశ్వనాథ్‌రెడ్డి, నరసింహారావు పాల్గొన్నారు.

గడివేములలో జోరుగా మద్యం అమ్మకాలు

గడివేముల: మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో, కూల్‌డ్రింక్స్ షాపుల్లో ఆదివారం బెల్ట్‌షాపుల నిర్వాహకులు జోరుగా మద్యం విక్రయించారు. నంద్యాల ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉన్నందున ఎక్సైజ్ అధికారులు మద్యం షాపులను సీజ్ చేశారు. ఇదే అదునుగా భావించిన బెల్ట్‌షాపు నిర్వాహకులు భారీగా మద్యం నిల్వ ఉంచుకున్నారు. మండలంలోని గ్రామాల్లో, ఆదివారం మందుబాబులు మద్యం కోసం బారులు తీరారు. వీరికి బెల్ట్‌షాపు నిర్వాహకులు గుట్టుచప్పుడు కాకుండా అధిక ధరలకు మద్యాన్ని విక్రయించడం విశేషం.


బెల్టు షాపు వద్ద మందుబాబులు

వైభవంగా వినాయక నిమజ్జనం



మహానందిలో నిమజ్జనానికి తరలుతున్న వినాయకుడు, గడివేములలో వినాయకుడిని ఊరేగిస్తున్న భక్తులు

నంద్యాల టౌన్: మహానంది మండలంలో ఆదివారం వినాయక నిమజ్జనాన్ని భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఎస్‌ఐ పెద్దయ్యనాయుడు పర్యవేక్షణలో నిమజ్జన కార్యక్రమం కొనసాగింది. మహానంది మండలంలోని 13 గ్రామాల్లోని 60కి పైగా విగ్రహాలను ఆదివారం నిమజ్జనం చేశారు. తెలుగుగంగ కాలువలో నీరు లేకపోవడంతో మండలంలోని గ్రామాల సమీపంలోని నీటి వనరుల్లో నిమజ్జనం చేశారు. మండల పరిధిలోని తిమ్మాపురం, బుక్కాపురానికి చెందిన విగ్రహాలు గ్రామ సమీపంలోని బావుల్లో నిమజ్జనం చేశారు. బొల్లవరం, తమ్మడపల్లె, గోపవరం గ్రామాలకు చెందిన విగ్రహాలను గ్రామ చెరువుల్లో నిమజ్జనం చేశారు. పోలీసుల సలహా మేరకు గ్రామాల్లోని విగ్రహాలను సాయంత్రం 4 గంటల నుంచి నిమజ్జనానికి తరలించారు. విగ్రహాలను వీధుల్లో ఊరేగింపు చేస్తూ వాయిద్యాల మధ్య నృత్యం చేస్తూ కోలాహలంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. వినాయకుల విగ్రహాల వద్ద ఉచిత భోజన వసతులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గడివేములలో..

ప్రత్యేక మండపాల్లో మూడు రోజుల పాటు పూజలందుకున్న గణనాథులు ఆదివారం గంగమ్మ ఒడికి చేరుకున్నారు. గడివేముల మండలంలో 39 వినాయక విగ్రహాలకు వినాయక కమిటీ సభ్యులు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని అన్ని ఆలయాల్లో టెంకాయలు కొట్టి వినాయక విగ్రహాన్ని భజంత్రీలతో నిమజ్జనానికి తరలించారు. గణపతిబప్ప మోరియా.. జైజై గణేశా అంటూ భక్తులు వినాయకుడిని ఊరేగించుకుంటూ తీసుకెళ్లారు. వేదపండితులు వినాయక విగ్రహాలకు ప్రత్యేక పూజలతో కుందూనదిలో నిమజ్జనం చేశారు. వినాయక నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్‌ఐ రామాంజనేయరెడ్డి తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

గోస్పాడులో..

వినాయక చవితి సందర్భంగా గోస్పాడు మండలంలో ఏర్పాటు చేసిన గణేశ్ విగ్రహాలను ఆదివారం నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్‌ఐ నరేష్ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు అందుకున్న వినాయకుడ్ని ప్రజలు భక్తి శ్రద్ధలతో నిమజ్జనం చేశారు.

పాణ్యంలో..

గణేశ్ నిమజ్జన కార్యక్రమం పాణ్యం మండలంలో ఆదివారం ఆనందోత్సాహాల మధ్య జరిగింది. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణేశ్ విగ్రహాన్ని ఘనంగా ఊరేగించి నిమజ్జనం చేశారు. చెంచుకాలనీలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద గిరిజనులు పెద్దఎత్తున నృత్యాలు నిర్వహించి, గంధం చల్లుకుంటూ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. కొండజూటూరు, బస్టాండ్ ప్రాంతాల్లో వినాయకులను డప్పు వాయిద్యాలు, బాణసంచా మధ్య ఊరేగిస్తూ నిమజ్జనోత్సవం నిర్వహించారు. పాణ్యం పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

ఇళ్లలోని విగ్రహాల నిమజ్జనం

నంద్యాల (కల్చరల్): పట్టణంలోని వినాయక చవితి విగ్రహాలు నెలకొల్పి మూడు రోజులు కావడంతో చిన్న విగ్రహాలను ఆదివారం చిన్న చెరువులో నిమజ్జనం చేశారు. నంద్యాల ప్రజలు తమ ఇళ్లలో పెట్టుకున్న మట్టి వినాయకులకు మూడో రోజు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేశారు. చిన్న చిన్న విగ్రహాలను, పిల్లలు, పెద్దలు గణేష్ మహారాజ్‌కీ జై అంటూ సంతోషంగా ప్రసాదాలు పంచుతూ విగ్రహాలను నిమజ్జనానికి తీసుకెళ్లారు. చిన్న చెరువులో నిమజ్జనం చేశారు.

బండిఆత్మకూరులో..

పార్వతీ పరమేశ్వర తనయా.. చల్లంగా వెళ్లి మళ్లీ రావయ్యా అంటూ భక్తులు గణేశుడి నిమజ్జనం నిర్వహించారు. వినాయక చవితి పండుగ సందర్భంగా ఈ నెల 25న బండిఆత్మకూరు మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణనాథులకు నిర్వాహకులు ఆదివారం నిమజ్జన ఉత్సవాలు నిర్వహించారు. మధ్యాహ్నం నుంచి ప్రత్యేకంగా అలంకరించిన వాహనాల్లోకి విగ్రహాలను చేర్చి ప్రత్యేక పూజలు చేసి ప్రజలకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం మేళతాళాలు, డ్రమ్స్, తప్పెట్ల వాయిద్యాల నడుమ బాణ సంచా పేల్చుతూ యువకులు కేరింతలు కొట్టారు. సమీపాల్లోని చెరువులు, బావులు, వాగుల్లో గణనాథుడ్ని నిమజ్జనం చేశారు. ఎస్‌ఐ విష్ణునారాయణ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.


నంద్యాలలో నిమజ్జనానికి తరలివెళ్తున్న గణనాథులు

జడ్పీటీసీ నారాయణమ్మపై పోలీసులకు ఫిర్యాదు

పాణ్యం: జడ్పీటీసీ బాలరాజు మృతికి టీడీపీ ఇన్‌చార్జి ఏరాసు ప్రతాపరెడ్డి కారణమన్న పాణ్యం జడ్పీటీసీ నారాయణమ్మ ఆరోపణలపై బాలరాజు కుటుంబ సభ్యులు పాణ్యం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ చిరంజీవికి నారాయణమ్మపై కేసు నమోదు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాలరాజు కుమారుడు విజయప్రతాప్, సోదరుడు జయపాల్ మాట్లాడుతూ ఏరాసు ప్రతాపరెడ్డితో బాలరాజు కుటుంబానికి మంచి సంబంధాలు ఉన్నాయన్నారు. వైసీపీ ద్వారా గెలిచినా ఏరాసుపై ఉన్న గౌరవంతో టీడీపీలోకి చేరామన్నారు. ఏరాసుపై అసత్య ఆరోపణలు చేసి శవరాజకీయాలు చేయడం నారాయణమ్మకు తగదన్నారు. బాలరాజు కర్మకాండలు ముగియక ముందే ఇటువంటి ఆరోపణలు చేయడం మా కుటుంబాన్ని ఎంతో బాధించిందన్నారు. మాకు తెలియకుండా ఏరాసుతో ఉన్న సత్సంబంధాలను చెడగొట్టడానికి ఇచ్చిన ప్రకటనపై కేసు నమోదు చేయాలని ఎస్‌ఐ చిరంజీవిని కోరారు. బాలరాజు గుండెపోటుతో మృతి చెందాడని, బాలరాజు మృతికి ఏరాసుకు ఎటువంటి సంబంధం లేదన్నారు. ఈ కార్యక్రమంలో గడివేముల టీడీపీ నాయకులు అంగజాల కృష్ణయాదవ్, పోలిరెడ్డి రామకృష్ణారెడ్డి, కె.దామోదరరెడ్డి ఉన్నారు.


పాణ్యం ఎస్‌ఐకి ఫిర్యాదు అందజేస్తున్న బాలరాజు కుటుంబ సభ్యులు

స్తంభాన్ని ఢీకొన్న బైకు

ఇద్దరి పరిస్థితి విషమం.. ఒకరికి గాయాలు

చాగలమర్రి: మండలంలోని నగల్లపాడు గ్రామ సమీపంలోని ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు గాయపడ్డారు. నగల్లపాడుకు చెందిన ఆంజనేయులు, రామస్వామిరెడ్డి, పి.ఆంజనేయులు చాగలమర్రి సమీపంలోని కేసీ కెనాల్ వద్ద వినాయక నిమజ్జనం ముగించుకొని తిరిగి ఇంటికి వస్తుండగా టోల్‌ప్లాజా సమీపంలో స్తంభాన్ని ఢీకొన్నారు ఈ ఘటనలో వారికి గాయాలయ్యాయి. మోటార్ సైకిల్ నుజ్జయింది. గాయపడ్డ వీరిని వైద్యశాలకు తరలించారు. వీరిలో రామస్వామిరెడ్డి, ఆంజనేయులు పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



నుజ్జయిన బైక్



గాయపడిన ఆంజనేయులు

కట్టమంచి స్కూల్ విద్యార్థిని మృతిపై ఆరా

పాఠశాలను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

కర్నూలు(ఎడ్యుకేషన్): కట్టమంచి రామలింగారెడ్డి రెసిడెన్షియల్ స్కూల్‌లో ఈనెల 19వ తేదీన విద్యార్థిని ప్రీతిబాయి ఆత్మహత్య చేసుకున్న ఘటనపై విచారించేందుకు ఆదివారం కలెక్టర్ సత్యనారాయణ, ఎస్పీ గోపినాథ్ జెట్టి పాఠశాలకు వెళ్లారు. ప్రీతిబాయి తరగతి గది, హాస్టల్ గది, స్విమ్మింగ్‌పూల్ పరిసరాలను వారు పరిశీలించారు. స్కూల్ కరెస్పాండెంట్ జనార్దన్‌రెడ్డి, ఆయన కుమారులు హర్షవర్దన్‌రెడ్డి, దివాకర్‌రెడ్డి, పీఈటీలు, వార్డెన్ కవితను వేర్వేరుగా విచారించి స్టేట్‌మెంట్ తీసుకొని నివేదిక ఇవ్వాలని ఆర్డీవో ఉసేన్‌సాహెబ్‌కు సూచించారు. కలెక్టర్, ఎస్పీ వెంట డీఎస్పీ రమణమూర్తి, డీఈవో తాహేరాసుల్తానా, ఎమ్మార్వోలు, సోషియల్ వెల్ఫేర్ డీడీ ప్రసాద్‌రావు, సీఐ మహేశ్వరెడ్డి ఉన్నారు.



కట్టమంచి స్కూల్‌లోకి వెళ్తున్న కలెక్టర్, ఎస్పీ, ఆర్‌డీవో, తదితరులు

బాధిత కుటుంబానికి

న్యాయం చేస్తాం: కలెక్టర్

కర్నూలు(కలెక్టరేట్): ప్రీతిబాయి కుటుంబానికి న్యాయం చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఆదివారం తన బంగ్లాలో విలేఖరులతో మాట్లాడుతూ ప్రీతిబాయ్ మృతిపై విచారణకు ముగ్గురు సభ్యుల కమిటీలో మరో ఇద్దరి చేర్చి చేర్చామన్నారు. ఆర్‌డీవో, డీఈవో, సోషల్‌వెల్‌ఫేర్ డీడీలతో పాటు ఎస్సీఎస్టీ విద్యార్థి సంఘం నాయకులలో ఒకరు, గైనిక్ నిపుణుడు సభ్యులుగా ఉంటారన్నారు. ఇప్పటికే కట్టమంచి రామలింగారెడ్డి స్కూల్ యాజమా న్యంపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదైందని, విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు ఆందోళనలు విరమించాలని కోరారు.

కోడుమూరులో నీళ్ల డీజిల్

● తహసీల్దార్ ఆదేశాలతో విక్రయాలు నిలిపివేత



పంపులోని కల్తీ డీజిల్‌ను వేరు చేస్తున్న బంక్ యాజమాన్యం

కోడుమూరు: కోడుమూరులోని ఒక పెట్రోల్ బంక్‌లో నీళ్లు కలిసిన కల్తీ డీజిల్ విక్రయించినట్లు ఆదివారం బయటపడింది. వెల్దుర్తి రోడ్ వైపు ఉన్న శ్రీలక్ష్మీ నరసింహస్వామి పెట్రోల్ బంక్‌లో కర్నూలుకు చెందిన శేఖర్ అనే డ్రైవర్ సుమారు 200 లీటర్ల డీజల్‌ను తన లారీకి పట్టించాడు. డీజిల్ వేసుకొన్న అనంతరం మూడు వందల మీటర్ల తరువాత లారీ ఆగిపోయింది. అన్ని విధాలుగా ప్రయత్నించినప్పటికీ లారీ స్టార్ట్ కాకపోవడంతో డీజిల్ ట్యాంక్‌ను పరిశీలించాడు. 200 లీటర్ల డీజిల్లో కలిసిన 30 లీటర్ల నీటిని పారబోశాడు. ఈ విషయంలో పెట్రోల్ బంక్ యాజమానులు లారీ దగ్గరకు వచ్చి డ్రైవర్‌ను సముదాయించే ప్రయత్నం చేశారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ రామకృష్ణ హుటాహుటిన పెట్రోల్ బంకు వద్దకు చేరుకొన్నారు. తహసీల్దార్ రామకృష్ణ, ఆర్ఐ మధుమతి, వీఆర్‌వోలు ఎల్లప్ప, పరమేష్, చంద్రశేఖర్‌రావు, వెంకట్రాముడులు బంక్‌పై దాడి చేసి డీజిల్ విక్రయాలను నిలిపివేశారు. పెట్రోల్, డీజల్‌కు సంబంధించిన అధికారులు వచ్చి కల్తీ విషయాన్ని తేల్చేంత వరకు డీజిల్ విక్రయించ కూడదని బంక్ యాజమానికి ఆదేశాలు జారీ చేశారు. లారీ డ్రైవర్‌ను విచారించి పంచనామా నిర్వహించారు. ఇదే పెట్రోల్ బంక్‌పై గతంలోనూ పలు ఆరోపణలు ఉన్నాయి. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి కల్తీ డీజిల్‌పై సమగ్ర విచారణ జరిపి వినియోగదారులకు న్యాయం చేయాలని వాహనదారులు విజ్ఞప్తి చేశారు.

నిమజ్జనంలో అపశృతి

● వాగులో పడి యువకుడు మృతి

ఓర్వకల్లు: ఓర్వకల్లు కుందూవాగులో ఆదివారం సాయంకాలం నిమజ్జనోత్సవంలో అపశృతి చోటు చేసుకుంది. బేతంచెర్ల మండలం సీతారామాపురానికి చెందిన తెలుగు చింతకాయల హరిక్రిష్ణ (25) వాగులో పడి మృతి చెందాడు. సీతారామాపురంలో చెరువు కుంటల్లో నీరు లేకపోవడంతో వినాయక విగ్రహాన్ని ఓర్వకల్లు గ్రామ సమీపాన ఉన్న వాగులో నిమజ్జనం చేసేందుకు ట్రాలీ ఆటోలో యువకులు తీసుకొచ్చారు. నిమజ్జనం చేస్తుండగా హరిక్రిష్ణ ప్రమాదవశాత్తు వాగులో పడ్డాడు. గమనించిన గ్రామస్థులు వెతికినా కనబడకపోవడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్సై చంద్రబాబు నాయుడు, పోలీసులు, గ్రామస్థులు ట్రాలీ ఆటోకు తాడు సహాయంతో వాగులోకి దిగి మృతదేహాన్ని బయటకు తీశారు.

వర్షాలకు మిద్దెలు కూలి వృద్ధుల మృతి

కోడుమూరు: గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మిద్దె కూలి గుంటెన్న(85) అనే వృద్ధుడు మృతి చెందాడు. ఈ ఘటన కోడుమూరులో ఆదివారం చోటు చేసుకొంది. ఇందుకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక కొమ్మసాని వీధిలో ఇంటి కుటుంబ సభ్యులు వలస వెళ్లడంతో గుంటెన్న అనే వృద్ధుడు తన పాత ఇంటిలో ఉంటున్నాడు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మిద్దె కూలి మట్టి పెళ్లలు మీద పడ్డాయి. ఇరుగు పొరుగు ప్రజలు వీటిని గమనించి మట్టిని తీసి కాపాడే ప్రయత్నం చేశారు. కాని అప్పటికే వృద్ధుడు మృతి చెందాడు. ఈ విషయం కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. తహసీల్దార్ రామకృష్ణ ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

బండిఆత్మకూరులో..

బండిఆత్మకూరులో రెండు రోజులుగా జోరుగా కురుస్తున్న వర్షాలతో ఆదివారం ఉదయం మట్టి మిద్దె కూలి మంచంపై నిద్రిస్తున్న వృద్ధురాలిపై పడటంతో వెంకటమ్మ(65) అనే వృద్ధురాలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఎస్ఐ విష్ణునారాయణ ఘటన స్థలానికి చేరుకొని బంధువులను అడిగి ప్రమాద వివరాలు తెలుసుకున్నారు. శవ పరీక్ష నిమిత్తం మృతదేహాన్ని నం ద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.

బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.

పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

\- మేనేజర్

టంగ్ ట్విస్టర్స్

1. Clean clams crammed in clean cans.
2. There those thousand thinkers were thining how did the other three thieves go through.
3. Singing Sammy sung songs on sinking sand.
4. Picky people pick Peter Pan PeanutButter, 'tis the peanut-butter picky people pick.

సూక్తి

అసత్యంతో సాధించే విజయం కంటే.. సత్యంతో సాధించే పరాజయమే మేలు.

ఔనా!



డాల్ఫిన్లు ప్రతి అరగంటకు ఒకసారి సముద్ర ఉపరితలానికి వచ్చి ఊపిరి పీల్చుకుంటాయి.

అద్దాల మయసభ

అదో అద్దాల దారి. అందులో అడుగుపెట్టామో.. ఎటు వైపు చూసినా ప్రతిబింబాలే కనిపిస్తాయి. ఏ దిక్కుకు వెళ్లాలో అర్థం కాదు. కాలు తీసి కాలు వేద్దామంటే.. అంతా అయోమయం. అద్దాల తళుకులు, మిరుమిట్లుగొలిపే కాంతులు కనులను మాయ చేస్తాయి. మరి అద్దాల దారుల్లో అసలు దారేదో కనుక్కోవడమే దీని ప్రత్యేకత. ఇదో 'దారి కనుక్కోండి' పజిల్ అన్న మాట. సింగపూర్‌లోని 'విజ్ఞాన కేంద్రం'(సైన్స్ సెంటర్)లో ఆకట్టుకుంటున్న ఈ 'మిర్రర్ మేజ్' ఓ ఆధునిక మయసభ అన్నమాట!



'దారి కనుక్కోండి' పజిల్ అంటే చాలామందికి ఎంతో ఇష్టం. చాలా దేశాల్లో రకరకాల 'మేజ్ పజిళ్లు' పర్యాటకులను ఆకట్టుకుంటాయి. మొక్కజొన్న, పొద్దు తిరుగుడు తోటల్లోనూ తికమక పెట్టే దారులు ఏర్పాటు చేస్తుంటారు. అలానే సింగపూర్‌లో 'సైన్స్ సెంటర్' ఏర్పాటు చేసి 40 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఇటీవలే అందులో ఓ 'మిర్రర్ మేజ్'ను ఏర్పాటు చేశారు. పెద్ద పెద్ద అద్దాలు ఫ్రేములతో దీన్ని తీర్చిదిద్దారు. ఇందులోకి అడుగుపెడితే చాలు.. పైనా, కిందా, ఎటు వైపు చూసినా అద్దాల అందాలే. ఒకటికి పది ప్రతిబింబాలు కనిపిస్తుంటే.. అంతా అయోమయంగా తోస్తుంది. ఎటువైపు వెళ్లాలో తెలియదు. దారి ఉంది కదా అని అటు వైపు వెళ్లామో.. అంతే అది 'డెడ్ ఎండ్'ను సూచిస్తుంది. ప్రతి మలుపులో భ్రమింపచేసే ఎన్నో మాయలు. అసలు దారి ఎటు ఉందో తెలుసుకుంటే ఈ పజిల్ పూర్తి చేసినట్టే. ఈ అద్దాల గందరగోళానికి తోడు, మిరుమిట్లు గొలిపే లైట్ల కాంతులు కళ్లను తప్పుదోవ పట్టిస్తాయి. మొత్తంగా 270 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఆ అద్దాల మేజ్ సందర్శకులన ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ మేజ్ సెప్టెంబర్ వరకు పర్యాటకుల కోసం అందుబాటులో ఉంటుంది. మయసభను తలపిస్తున్న ఈ మాయ అద్దాల దారిలో నడుస్తూ, తెగ సంతోష పడుతు ఆ జ్ఞాపకాల్ని తమ సెల్‌ఫోనుల్లో బంధించుకుంటున్నారు. ఎవరైనా ఉచితంగానే మిర్రర్ మేజ్‌ను సందర్శించవచ్చు.



- ఆసియాలోని అతి పెద్ద 'మిర్రర్ మేజ్'గా ఇది రికార్డు సృష్టించింది.
- కాంతి భౌతిక ధర్మంతో పాటు, రంగులు కలిగించే భ్రమను సందర్శకులకు తెలియజేయడమే ఈ మిర్రర్ మేజ్ లక్ష్యమని నిర్వాహకులు అంటున్నారు.
- బ్రిటన్‌కు చెందిన ప్రముఖ మేజ్ డిజైనర్ 'అడ్రియన్ ఫిషర్' ఈ మేజ్‌ను రూపొందించాడు.

నవ్వుల్ నవ్వుల్

లంబూ : ఏరా! మేధావీ కొత్త కారు కొన్నావట? ఏ కంపెనీది?
మిస్టర్ మేధావి : కంపెనీ పేరు గుర్తుకు రావడం లేదు కానీ 'టీ'తో స్టార్ట్ అవుతుంది.
లంబూ : అవునా! నాది పెట్రోల్ పోస్తే గానీ స్టార్ట్ కాదు.

చెప్పగలరా?


వనంలో ఉన్నా కానీ మనంలో లేను
దివిలో ఉన్నా కానీ భువిలో లేను
నత్తిలో ఉన్నా కానీ సుత్తిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?




పడుకున్నప్పటికంటే టీవీ చూస్తుంటేనే ఎక్కువ క్యాలరీలు ఖర్చు అవుతాయి.


బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



రంగులు వేయండి



జవాబులు

చెప్పగలరా? : వదిన
జంతర్‌మంతర్ :
1. మెలకువ
2. వినియోగం
3. సుప్రభాతం
4. పంచాయతి

జంతర్‌మంతర్

1. మెకువల ▸ ....
2. వియోనిగం ▸ ....
3. భాతంసుప్ర ▸ ....
4. చాపంయతి ▸ ....

చుక్కలు కలపండి



జీఎస్‌టీ పేరుతో నిలువు దోపిడీ: బీజేపీ

నంద్యాల టౌన్: పట్టణంలోని పలువురు వ్యాపారులు పాత స్టాకును జీఎస్‌టీ పేరుతో అంటగడుతూ వినియోగదారులను నిలువునా దోపిడీ చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ ముక్తార్ బాషా ఆవేదన వ్యక్తం చేశారు. పలువురు వ్యాపారులు నిత్యావసర వస్తువులు, సిగరెట్లు, ఇతర వస్తువులపై జీఎస్‌టీ పన్నుతో ప్రజలపై భారం వేస్తున్నారని పేర్కొన్నారు. వినియోగదారులకు ఎటువంటి రసీదులు ఇవ్వటం లేదని, ప్రజలను, ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారని ఆరోపించారు. సిగరెట్ ప్యాకెట్ మీద ఎంఆర్‌పీ రూ.57 ఉండగా జీఎస్‌టీ పేరుతో రూ.70 వసూలు చేస్తున్నారని, ఆరోపించారు. ఇటువంటి వ్యాపారులపై ప్రభుత్వం దృష్టి సారించి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

గోస్పాడులో ఓ మోస్తరు వర్షం



పసురుపాడులో జలమయమైన ఎస్సీ కాలనీ

గోస్పాడు: మూడు రోజులుగా మండలంలో ఓ మోస్తరు వర్షం కురుస్తుండటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నాలుగు రోజుల్లో దాదాపు మండలంలో 8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఖరీఫ్‌లో వేసిన మినుము పంట దెబ్బతినడంతో రైతులు కేసీ కాల్వకు నీరువస్తే వరి మాగాణి వేసుకోవడానికి సిద్ధమవుతున్నారు. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షం వల్ల పలు గ్రామాల్లో కొన్ని కాలనీలు నీటిలో మునిగాయి.

'వైసీపీ గెలుపు తథ్యం'

గోస్పాడు: నంద్యాల ఉప ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి గెలుపు తథ్యమని మండల వైసీపీ యువ నాయకుడు పామిరెడ్డి మధుసూదన్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత వల్లే భారీ పోలింగ్ జరిగిందన్నారు. గోస్పాడు మండలంలో వైసీపీకి మంచి మెజార్టీ వస్తుందన్నారు. అధికార పార్టీ నాయకులు గ్రామాల్లో ప్రజలను ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా ప్రజలు వైసీపీ పక్షానే ఓటు వేశారన్నారు.

'రెచ్చగొట్టేలా ప్రవర్తిస్తే కఠిన చర్యలు'

గోస్పాడు: నంద్యాల ఉప ఎన్నిక కౌంటింగ్ సోమవారం జరుగుతున్నందున గెలుపు ఎవరి పక్షాన వచ్చినా గ్రామాల్లో రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ నరేష్ హెచ్చరించారు. టపాకాయలు, బాణసంచా కాల్చి కేకలు వేయడం, హేళన చేయడం తగదన్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. అనవసరంగా ఘర్షణపడి కేసుల్లో ఇరుక్కోవద్దని సూచించారు.

భక్తులకు అన్నదానం



అన్నదానం నిర్వహిస్తున్న ఆర్యవైశ్య నాయకులు

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బింగుమళ్ల శ్యామ్‌సుందర్ గుప్తా ఆధ్వర్యంలో ఆదివారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక హరిజనవాడలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహం వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బింగుమళ్ల శ్యామ్‌సుందర్ గుప్తా మాట్లాడుతూ భక్తులకు, పేదలకు సేవ చేయడంలో ఆర్యవైశ్య సంఘం ముందుంటుందని అన్నారు. నంద్యాల మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి నాగరాజు, సభ్యులు శివకుమార్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

నోరు తెరుచుకున్న బోరు బావులు

నిర్లక్ష్యంగా యజమానులు ● పట్టించుకోని అధికారులు





ప్రమాదకరంగా ఉన్న బోరు బావులు

గడివేముల: చిన్నపాటి నిర్లక్ష్యం ఎన్నో ప్రమాదాలకు తావిస్తుంది. నీళ్ల కోసం వేసుకున్న బోరు బావులు నోళ్లు తెరుచుకొని మృత్యు కుహరాలుగా మారుతున్నాయి. అభం.. శుభం తెలియని చిన్నారుల జీవితాలను సమాధి చేస్తున్నాయి. కొద్దిపాటి సమయం కేటాయించి బోరు బావుల వద్ద రక్షణ చర్యలు చేపడితే ప్రమాదాలను అరికట్టవచ్చన్న అవగాహన బోరు బావుల యజమానుల్లో కల్పించాల్సి ఉంది.

ఇటీవల గడివేముల మండలంలోని రైతులు తమ పంట పొలాల్లో బోరు బావులు వేశారు. నీరు పడని బోరు బావుల్లో మోటార్‌ను బిగించుకొని పొలానికి పారించుకుంటున్నారు. నీరు పడని బోరు బావులను నిర్లక్ష్యంగా వదిలి వేశారు. బోర్‌వెల్స్ యజమాన్యం బోరు బావులలోని కేసింగ్‌ను తీసుకువెళ్లారు. దీంతో బోరు బావులు నోళ్లు తెరుచుకొని ప్రమాదకరంగా తయారయ్యాయి. ప్రస్తుతం కొద్దిపాటి వర్షాలు పడటంతో రైతులు తమ పొలాల్లో పొలం పనులను చేయిస్తున్నారు. ఈ పొలం పనులకు కూలీలు తమతో పాటు చిన్న పిల్లలను తీసుకుపోతుంటారు. బోరు బావుల గురించి చిన్న పిల్లలకు అవగాహన ఉండదు. పిల్లలు ఆడుకుంటూ అందులో పడిపోయే ప్రమాదం ఉంది. ఇటీవల చిన్న పిల్లలు బోరుబావులలో పడి మరణించిన సంఘటనలు తెలుగు రాష్ట్రాల్లో చోటు చేసుకున్న విషయం విదితమే. అధికారులు ముందస్తు చర్యలు తీసుకొని బోరు బావులను మూయించి వేయాలని పలువురు కోరుతున్నారు.

నివారణ చర్యలు

- భూగర్భ శాఖ అధికారులను సంప్రదించి భూమిలో నీరు ఉన్న చోట బోరు బావులను తవ్వించాలి.
- నీరు పడని బోరు బావులపై తాత్కాలికంగా మూతలు వేయాలి.
- నీరు పడని బోరు బావుల పైపుల చివర్లోని పైపును కాల్చి రంధ్రాన్ని పూడ్చి వేయాలి.

ప్రజలకు అవగాహన కల్పించాలి: దామోదరం

నాగశేషుడు, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు



బోరు బావుల వల్ల వచ్చే ప్రమాదాలపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలి. రైతులు బోర్లు వేసేటప్పుడు భూగర్భ శాఖ అధికారులను సంప్రదించి వారి సూచన మేరకే బోర్లను వేయాలి. దీని వలన రైతులు నష్టపోకుండా నీళ్లున్న ప్రదేశంలో మాత్రమే బోర్లు వేసుకునే అవకాశం ఉంటుంది. బోర్లలో నీరు పడకపోతే వాటిని పూడ్చివేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి.

అధికారుల అనుమతితో బోర్లు వేయాలి:

నాగకళ్యాణి, తహసీల్దార్, గడివేముల



రెవెన్యూ అధికారుల అనుమతితోనే బోర్లు వేయాలి. ఇష్టారాజ్యంగా బోర్లు వేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. నీళ్లు పడని బోరు బావులను రైతులు వెంటనే మూసివేయాలి. అలా చేయకపోతే రైతులపై, బోరు వేసే వారిపై చర్యలు తీసుకుంటాం.

గురురాజాలో ఘనంగా వీకెండ్ ఫెస్ట్



నృత్య ప్రదర్శనలు ఇస్తున్న విద్యార్థులు

నంద్యాల (ఎడ్యుకేషన్): పట్టణంలోని గురురాజ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆదివారం సాయంత్రం వీకెండ్ ఫెస్ట్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గురురాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ దస్తగిరిరెడ్డి, మధునిరంజన్‌రెడ్డిలు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు పోయమ్స్, రైమ్స్, మైమ్, స్టోరీ టెల్లింగ్, సంస్కృత శ్లోకాలు, సీనియర్, సబ్ జూనియర్ విభాగాల్లో శాస్త్రీయ, ఆధునిక నృత్య ప్రదర్శనలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ విద్యాసంస్థల కో-డైరెక్టర్లు మౌలాలిరెడ్డి, షేక్షావలిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

గ్రామాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

ఎంఎం రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి, ఏ కోడూరు, బండిఆత్మకూరు మండలం



బండిఆత్మకూరు: ప్రభుత్వం నుంచి మంజూరయ్యే అన్ని రకాల నిధులను గ్రామాభివృద్ధికి కేటాయిస్తున్నామని ఏ.కోడూరు పంచాయతీ కార్యదర్శి ఎంఎం రామకృష్ణ తెలిపారు. గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల సహకారంతో ముందుకు సాగుతున్నట్లు వివరించారు.

ప్రశ్న: పారిశుధ్య పనులు ఏమి చేస్తున్నారు.

జవాబు: గ్రామంలో మురుగు కాల్వల్లో పూడికతీత, చెత్తచెదారాలు తొలగించాం. మురుగు నీటి నిల్వలు ఉన్నచోట్ల బ్లీచింగ్, సున్నం చల్లించాం.

ప్ర: అభివృద్ధి పనులు ఏమి జరుగుతున్నాయి.

జ: సీసీ రోడ్లు, డ్రైనేజీ కాల్వలు 14వ ఆర్థిక సంఘం నిధులు, ఉపాధి హామీ నిధులతో కలిపి వేయించాం.

ప్ర: పంచాయతీకి సొంత భవనం ఉందా.

జ: నూతన భవన నిర్మాణం జరిగింది. ప్రారంభం కావాల్సి ఉంది.

ప్ర: పన్నుల వసూళ్లు ఎలా ఉన్నాయి.

జ: జనంలో పన్నుల పట్ల చైతన్యం వచ్చింది. ఇప్పటికి నీటి, ఇంటి పన్నులు 70 శాతం వసూలు చేశాం.

ప్రతిభ వృద్ధాశ్రమానికి వంట పాత్రల విరాళం

నంద్యాల (కల్చరల్): నంద్యాల పట్టణంలోని రైతునగర్ రోడ్‌లో గల ప్రతిభా వృద్ధాశ్రమానికి రోటరీ క్లబ్ మిడ్ టౌన్ అధ్యక్షుడు సుబ్బయ్య, నరసింహయ్యల సహకారంతో రూ.6 వేల విలువ గల వంట పాత్రలను ఆదివారం విరాళంగా అందజేశారు. వృద్ధాశ్రమ నిర్వాహకులు నారాయణకు వంట పాత్రలు అందజేసి అలాగే వృద్ధాశ్రమంలోని వృద్ధులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు ఓబుల్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, కూడా సుబ్బరామయ్య, ఇసాక్‌వలి, ఉసేన్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

సమాచారం

బండిఆత్మకూరు మండల అధికారుల ఫోన్ నంబర్లు

గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్	7093931284
పంచాయతీ రాజ్ ఇంజనీర్	8886111487
ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్	9642641846
మండల వ్యవసాయాధికారి	8886613103
ఎస్ఐ	9440795532 , 08514- 232433
వెలుగు ఏపీఎం	9177101437
బీసీ వసతి గృహ అధికారి	9908747425
తహసీల్దార్	8333988977
ఏఈ ట్రాన్స్‌కో	9440813402
పశువైద్యాధికారి	8790997527
ఈఓపీఆర్డీ	9866288704
ఏపీఓ	7702074787
అటవీ రేంజ్ ఆఫీసర్	7093008664
కస్తూర్బా స్కూల్ స్పెషల్ ఆఫీసర్	9493548637
మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్	9966467780
మండల అభివృద్ధి అధికారి	9704234590
ఓంకారం క్షేత్ర ఈఓ	9440323285
వైద్యాధికారి (నారాయణపురం)	9493353539
వైద్యాధికారి (బండిఆత్మకూరు)	7702299949
సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం	08514- 252840

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

రుద్రవరం: మండలంలోని తువ్వపల్లె ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ మహమ్మద్ ఇస్మాయిల్ తెలిపారు. ఈనెల 29న తెలుగు భాష దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులు బాగా చదవాలని సూచించారు.

ఘనంగా వీడ్కోలు

● గ్రామాల్లో మూడో రోజు నిమజ్జనం ● అన్నదాన కార్యక్రమాల ఏర్పాటు



ఆళ్లగడ్డలో..



విజేతలకు బహుమతుల ప్రదానం



చాగలమర్రిలోని కేసీ ప్రధాన కాలువలో నిమజ్జనం



రుద్రవరంలో..



శిరివెళ్ల పసుల పేటలో

ఆళ్లగడ్డ: నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో మూడో రోజున వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించారు.ఆయా ప్రాంతాల్లోని వాగుల్లో, వంకల్లో ఆదివారం నిమజ్జనం చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఆయా మండలాల ఎస్ఐలు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా పట్టణంలో వినాయక చవితి రోజున ప్రతిష్ఠించిన మూడు రోజుల గణనాథుడిని మహిళలు, ఆర్యవైశ్యులు ట్రాక్టర్లపై నిమజ్జనానికి తీసుకెళ్లి పట్టణ శివారులోని వకులాదిలో నిమజ్జనం చేశారు. నిమజ్జనం సందర్భంగా నిర్వాహకులు మేళతాళాలతో, రంగులు చల్లుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు. పట్టణంలోని ఆదర్శ అభ్యుదయ కాలనీలో భక్తులకు ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దామోదర్, సమరసత ధర్మ ప్రచారక్ నాగేంద్ర, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఓంకార్, శ్రీధర్, ఈశ్వరయ్య, వంశీ, ప్రతాప్, మహేష్, నరేష్ పాల్గొన్నారు.

చాగలమర్రిలో..

మండల కేంద్రంలో వినాయక నిమజ్జనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి పండుగ రోజు కొలువుదీర్చిన గణనాథులకు గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం గ్రామ సమీపంలోని కేసీ ప్రధాన కాలువలో గణనాథులకు వేద పండితులతో ప్రత్యేక పూజలు చేసి కేసీ నీటిలో నిమజ్జనం చేశారు. అధిక సంఖ్యలో మహిళలు నిమజ్జనాన్ని తిలకించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్ఐలు మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. కొత్తపల్లె, గొడిగనూరు, మల్లేవేముల, శెట్టివీడు గ్రామాలలో వినాయక విగ్రహాలను కేసీ కాలువలో నిమజ్జనం చేసి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పండుగను ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రజలు, పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.



ఉయ్యాలవాడలో ఉట్టి కొడుతున్న యువకులు

దొర్నిపాడులో..

మండలంలోని ఆయా గ్రామాలలో ఆదివారం వినాయక నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. చాకరాజువేముల, గుండుపాపల, భాగ్యనగరం, రామచంద్రాపురం, దొర్నిపాడు తదితర గ్రామాల్లో వినాయక నిమజ్జనాన్ని మేళతాళాల, చెక్క భజనతో కోలాటం మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి కేసీ కెనాల్, ఆయా గ్రామాల్లోని నీటి కుంటల్లో నిమజ్జనం చేశారు. మూడు రోజుల నుంచి వినాయక స్వామి భక్తుల పూజలందుకొని గంగమ్మ ఒడిలోకి చేరారు. ఈ ఉత్సవాలు వినాయ కమిటీ నిర్వాహకులు చేపట్టారు.

శిరివెళ్లలో..

శిరివెళ్ల, యర్రగుంట్ల, గోవిందపల్లె తదితర గ్రామాల్లో గణేష్ నిమజ్జన వేడుకలను ప్రజలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి ట్రాక్టర్లలో గ్రామ పురవీధుల గుండా కోలాహలంగా నిమజ్జనానికి తీసుకెళ్లారు. యువకులు కేరింతలు కొడుతూ, రంగులు చల్లుకుంటూ ఊరేగింపుగా నిమజ్జనం వెంట ముందుకు సాగారు. శిరివెళ్లలోని పసుల పేట, అమ్మవారిశాల, శివాలయం, రామాలయం ప్రాంగణాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను వక్కిలేరువాగులో నిమజ్జనం చేశారు. వినాయక నిమజ్జనం సందర్భంగా గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ సుధాకర్‌రెడ్డి తన సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

ఉయ్యాలవాడలో..

మండలంలోని అన్ని గ్రామాలలో ఆదివారం వినాయక నిమజ్జన కార్యక్రమాలు ఘనంగా జరుపుకున్నారు. రూపనగుడిలో ఎస్ఐ నిరంజన్‌రెడ్డి ఆటల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. గ్రామానికి చెందిన నందారపు చంద్రహాస్‌రెడ్డి వినాయకుడి లడ్డును వేలం పాటలో రూ.15 వేలకు దక్కించుకున్నారు. ఉయ్యాలవాడలో ఉట్టిని కొట్టడానికి యువకులు పోటీపడ్డారు. మండల కేంద్రంలో మధ్యాహ్నం 3 గంటలకు గణనాథులకు ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు. మేళతాళాలతో, విచిత్ర వేషాదారణలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో గణనాథులకు వీడ్కోలు పలికారు. సాయంత్రం 6.30 గంటలకు వేద పండితుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి గణనాథులను కుందూనదిలో నిమజ్జనం చేశారు. చుట్టూ ఉన్న 5 గ్రామాల నుంచి గణనాథులు భారీగా తరలివచ్చాయి. పోలీసులు గట్టిబందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా నిమజ్జనం ప్రశాంతంగా ముగించారు. రూపనగుడి, ఉయ్యాలవాడ, ఇంజేడు, మాయలూరు, కాకరవాడ, అల్లూరు, తుడుమలదిన్నె, గోవిందపల్లె గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో నిమజ్జనానిన తిలకించారు.

రుద్రవరంలో..

గణనాథుడి నిమజ్జనం ఆదివారం ప్రశాంతంగా జరిగింది. రుద్రవరం మండలంలోని 20 పంచాయతీల్లో 46 విగ్రహాలు ఏర్పాటు చేశారని ఎస్ఐ హనుమంతయ్య తెలిపారు. పూజలు అందుకున్న గణనాథుడిని ఆయా గ్రామాల పరిధిలోని కుంటల్లో, కాలువల్లో నిమజ్జనం చేశారు. నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. యువకులు, మహిళలు వసంతాలు చల్లుకుంటూ నిమజ్జన వేడుకల్లో పాల్గొన్నారు. గణ నిమజ్జనానికి తరలివెళ్లే సమయంలో ఎస్ఐ హనుమంతయ్య దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.

ప్రాణాలతో బయటపడ్డ బాలుడు



బాలుడిని బయటకు తీసుకొస్తున్న యువకులు

ఉయ్యాలవాడ: మండలంలోని ఇంజేడు గ్రామ సమీపంలో ఉన్న కుందరవాగు వంతెనపై నుంచి కాలు జారీ కింద పడిన బాలుడిని తృటిలో ప్రాణ గండం తప్పింది. సంజామల మండలం ఆర్.లింగందిన్నె గ్రామానికి చెందిన చిన్న లింగన్న తన కుమారుడు లింగమయ్యను వెంట పెట్టుకొని ఆళ్లగడ్డలో తమ బంధువుల ఇంట్లో శుభకార్యానికి బయలుదేరారు. శనివారం రాత్రి కురిసిన వర్షం ధాటికి కుందరవాగు వంతెనపై నీళ్లు పారుతుండటంతో చిన్న లింగన్న తన కుమారుడిని కిందకు దింపి ముందుగా బైక్‌ను వంతెన దాటించాడు. అనంతరం బాలుడిని తీసుకెళ్తున్న సమయంలో బాలుడి కాలి చెప్పు నీళ్లల్లో కొట్టుకొని పోతుండగా బాలుడు ఆ చెప్పును పట్టుకోడానికి వెళ్లి కాలు జారీ కింద పడిపోయాడు. నీళ్లల్లో కొట్టుకొని పోతున్న బాలుడిని ఇంజేడు గ్రామానికి చెందిన యువకులు బయటకు తెచ్చారు. కుందరవాగుపై నీళ్లు పారుతున్నా వాటికి సూచిక బోర్డులు ఏర్పాటు చేయక పోవటం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. అధికారుల నిర్లక్ష్యానికి ఈ కుందరవాగు నిదర్శనంగా మారుతోందని ఆరోపిస్తున్నారు.

కేసీ కాలువలో 600 క్యూసెక్కులు



కేసీ కాలువలో ప్రవహిస్తున్న నీరు

చాగలమర్రి: మండలంలోని రాజోలి ఆనకట్ట నుంచి కడప జిల్లావైపుగల కేసీ ప్రధాన కాలువకు 600 క్యూసెక్కుల నీటిని ఆదివారం విడుదల చేశారు. చాగలమర్రి కేసీ ప్రధాన కాలువ ద్వారా మైదుకూరులోని చెరువులకు నీరు నింపేందుకు ఈ నీరు విడుదల చేశామని కేసీ ఏఈ మస్తాన్‌వలి తెలిపారు. కేసీ కాలువ కింద వరి నాట్లు వేసుకునేందుకు ఈ నీరు విడుదల చేయలేదని, శ్రీశైలం నుంచి నీరు విడుదల చేయగానే కేసీ కాలువకు నీరు విడుదల చేస్తామని, రైతులు వరి సాగు చేసుకోవచ్చని తెలిపారు.

గంగమ్మకు ప్రత్యేక పూజలు



గంగమ్మకు పూజలు చేస్తున్న దంపతులు

ఉయ్యాలవాడ: హరివరం గ్రామస్థులు గంగమ్మకు ఆదివారం ఘనంగా పూజలు చేశారు. గత మూడు రోజులుగా ఎడతెరిపి లేని వర్షం కురుస్తుండటంతో కుందూనది పొంగి ప్రవహిస్తోంది. దీంతో రైతులు ఆనందోత్సాహంతో గంగమ్మకు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. బోనాలను గ్రామమంతా మేళతాళాలతో గ్రామోత్సవం చేసి స్థానికంగా ఉన్న కుందూ తీరానికి చేరి అక్కడ గంగమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. గంగమ్మకు కాయ కర్పూరం సమర్పించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. వర్షాలు లేక పంటలు ఎండుతున్న సమయంలో గంగమ్మ తల్లి వర్షం కురిపించిందని గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

నేడే గెలిచేది

● ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్
● 11 గంటలకు ఫలితం వచ్చే అవకాశం
● ప్రధాన పార్టీలు, రాష్ట్ర ప్రజల్లో ఉత్కంఠ
● అమరావతి.. లోటస్‌పాండ్‌లో అధికార, ప్రతిపక్షాల సమీక్ష


ఏర్పాట్లు పూర్తయిన కౌంటింగ్ హాలు

ఆంధ్రజ్యోతి - కర్నూలు: మరికొన్ని గంటల్లో విజేత ఎవరో తేలనుంది. నెల రోజులకు పైగా రాష్ట్రవ్యాప్తంగా కొనసాగిన ఉత్కంఠకు తెరపడనుంది. ఓటరు తీర్పు ఎలా ఉంటుందో..? బరిలో నిలిచిన అభ్యర్థులతో పాటు ఆయా పార్టీల అధినేతలు, ముఖ్య నాయకుల్లో టెన్షన్ నెలకొంది. అమరావతి నుంచి టీడీపీ, హైదరాబాద్‌లోని లోటస్ పాండ్ నుంచి వైసీపీ నంద్యాల ఫలితాలపై సమీక్షకు సిద్ధమయ్యారు. ఫలానా అభ్యర్థి గెలుస్తాడని భారీ మొత్తంలో పందెం కాసిన బెట్టింగ్ రాయుళ్లలోనూ టెన్షన్ కనిపిస్తోంది. నంద్యాల ఉప ఎన్నిక బరిలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి, వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్, మరో 12 మంది ఉన్నారు. ఉదయం 7 గంటల్లోగా ఓట్ల లెక్కింపు కేంద్రానికి అభ్యర్థులు, వారి తరపున ఏజెంట్లు, అధికారులు చేరుకోవాలని, ఆ తర్వాత అనుమతి వ్వబోమని ఎన్నికల అధికారులు ప్రకటించారు.

లెక్కలేసుకుంటున్న అభ్యర్థులు..

ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు మొదలవుతుంది. 11 గంటలకు స్పష్టమైన ఫలితం వచ్చే అవకాశం ఉంది. నవనందుల కోటపై రెపరెపలాడే జెండా ఏపార్టీదో తేలిపోతుంది. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి, వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి ఇళ్ల దగ్గర ఆదివారం సాయంత్రం నుంచే గెలుపోటములపై అంచనాలు వేస్తున్నారు. గెలుపు తథ్యమని ఇరు పార్టీలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఆయా సంస్థల సర్వే ఫలితాలను, బూత్‌ల వారిగా పోలైన ఓట్లు, ఏ సామాజిక వర్గం ఎటువైపు మొగ్గు చూపింది, డబ్బుల పంపిణీ ఎంతమేరకు ప్రభావం చూపింది.. తదితర అంశాలను విశ్లేషించుకుంటున్నారు.

పందెంరాయుళ్లలో ఉత్కంఠ

నంద్యాల ఉప ఎన్నిక ఉత్కంఠ నేపథ్యంలో 23న పోలింగ్ ముగిసిన వెంటనే ఓటింగ్ సరళిని అంచనాలు వేస్తూ భారీ మొత్తంలో బెట్టింగ్‌లు జోరందుకున్నాయి. సామాన్యుల నుంచి వ్యాపారులు, బడా కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకుల వరకు ఎవరి స్థాయిలో వారు బెట్టింగ్ కట్టారు. అత్యధికులు టీడీపీ గెలుస్తుందని, 8 వేలకు పైగా మెజారిటీ వస్తుందని పందెం కట్టారు. జిల్లాలోనే వంద కోట్లకుపైగా బెట్టింగ్ జరిగి ఉంటుందని అంచనా. ప్రధానంగా నంద్యాల, ఆళ్లగడ్డ, ఆదోని, కర్నూలు, ఎమ్మిగనూరు ప్రాంతాల్లో భారీ ఎత్తున పందెం కాశారు. కడప, అనంతపురం, గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాలతో పాటు సరిహద్దున ఉన్న బళ్లారి, మహబూబ్‌నగర్, హైదరాబాద్ జిల్లాల్లో పందెం కాశారు. వీరిలో బడాబాబులు కొందరు నంద్యాల, కర్నూలు లాడ్జిల్లో మకాం వేశారు. ఎవరు గెలుస్తారో అన్న ఉత్కంఠతో క్షణం.. క్షణం గడుపుతున్నారు. ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాత వీరి ఆనందం, ఆవేదనలు వినితీరాల్సిందే. మరోవైపు బెట్టింగ్ రాయుళ్లపై పోలీసులు నిఘా పెట్టారు.

అమరావతి.. లోటస్ పాండ్ నుంచి

నంద్యాల ఉప ఎన్నిక ఫలితాలు ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి టీడీపీ అమరావతి నుంచి, వైసీపీ హైదరాబాద్‌లోని లోటస్‌పాండ్ నుంచి రౌండ్ రౌండ్‌కు సమీక్షించేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. రెండు పార్టీల కార్యాలయాల్లో భారీ టీవీ స్క్రీన్లపై ఫలితాలు చూసుకునేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. కౌంటింగ్ కేంద్రాల నుంచి ఎప్పటికప్పుడు సమాచారం తెప్పించుకునే ఏర్పాట్లు చేసుకున్నారు.



కౌంటింగ్ హాలు వద్ద పోలీసు బందోబస్తు

14 టేబుళ్లు.. 19 రౌండ్లు

నంద్యాల: ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపునకు 14 టేబుళ్లు ఏర్పాటు చేశారు. మొత్తం 19 రౌండ్లు ఉంటాయి. ఉదయం 8 గంటలకు ప్రారంభమౌతుంది. 11 గంటల్లోగా తుది ఫలితం వచ్చే అవకాశం ఉంది.

మొత్తం ఓట్లు	: 2,18,858
పోలైన ఓట్లు	: 1,73,189
మొత్తం పోలింగ్ బూత్‌లు	: 255
మొత్తం మహిళా ఓటర్లు	: 1,11,018
పోలైన మహిళా ఓట్లు	: 88,639
మొత్తం పురుష ఓటర్లు	: 1,07,778
పోలైన పురుషుల ఓట్లు	: 84.549
మొత్తం ఇతర ఓటర్లు	: 62
పోలైన ఇతరుల ఓట్లు	: 1
నమోదైన పోలింగ్ శాతం	: 79.13

నంద్యాల అర్బన్‌లో..

మొత్తం ఓటర్లు	: 1,42,6328
పోలైన ఓట్లు	: 1,05,484
పోలింగ్ బూత్‌లు	: 159
మొత్తం మహిళా ఓటర్లు	: 72,228
పోలైన మహిళా ఓట్లు	: 54,358
మొత్తం పురుష ఓటర్లు	: 70359
పోలైన పురుషుల ఓట్లు	: 51,125
మొత్తం ఇతర ఓటర్లు	: 41
పోలైన ఇతరుల ఓట్లు	: 1
నమోదైన పోలింగ్ శాతం	: 73.96

నంద్యాల రూరల్‌లో..

మొత్తం ఓటర్లు	: 47,386
పోలైన ఓట్లు	: 41,512
పోలింగ్ బూత్‌లు	: 57
మొత్తం మహిళా ఓటర్లు	: 24,083
పోలైన మహిళా ఓట్లు	: 20,981
మొత్తం పురుష ఓటర్లు	: 23300
పోలైన పురుష ఓట్లు	: 20,531
మొత్తం ఇతరుల ఓట్లు	: 3
పోలైన ఇతరుల ఓట్లు	: 0
నమోదైన పోలింగ్ శాతం	: 87.60

గోస్పాడు మండలంలో..

మొత్తం ఓటర్లు	: 28,844
పోలైన ఓట్లు	: 26,193
పోలింగ్ బూత్‌లు	: 39
మొత్తం మహిళా ఓటర్లు	: 14,707
పోలైన మహిళా ఓట్లు	: 13,300
మొత్తం పురుష ఓటర్లు	: 14,119
పోలైన పురుష ఓట్లు	: 12,893
మొత్తం ఇతరుల ఓట్లు	: 18
పోలైన ఇతరుల ఓట్లు	: 0
నమోదైన పోలింగ్ శాతం	: 90.81

ఓట్ల లెక్కింపు ప్రదేశం : నంద్యాల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల
మొత్తం టేబుళ్లు : 14
మొత్తం రౌండ్లు : 19

స్ట్రాంగ్ రూమ్ నుంచి ఈవీఎం బాక్స్‌లను లెక్కింపు గదిలోకి తీసుకువచ్చేందుకు శిక్షణ పొందిన సిబ్బంది అదనంగా ఉంటారు.

ఒక్కొక్క లెక్కింపు టేబుల్‌కు ప్రధాన లెక్కింపు అధికారి : 1
సహాయ లెక్కింపు అధికారి : 1
సూక్ష్మ పరిశీలక అధికారి : 1

అలాగే మరికొంత మందిని రిజర్వ్‌లో ఓట్ల లెక్కింపు కోసం శిక్షణ పొందిన వారిని ఉంచారు.



ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎస్పీ గోపినాథ్‌జెట్టి, కౌంటింగ్ కేంద్రం వద్ద ఇనుప కంచె

ఉప ఉత్కంఠకు నేడు తెర

నంద్యాల: నరాలు తెగే ఉత్కంఠ రేపుతున్న ఉప ఎన్నిక ఫలితం తేల్చేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు.
దేశ రాజకీయ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న నంద్యాల.. ఈ ఎన్నికతో మరోమారు పతాక శీర్షిక అయింది. అధికార, ప్రతిపక్షాలతో పాటు కాంగ్రెస్, ఆర్‌పీఎస్, తదితర పార్టీలు, స్వతంత్రులు మొత్తం 15 మంది పోటీలో నిలిచారు. టీడీపీ, వైసీపీల మధ్య హోరాహోరీ పోరు సాగింది. అభ్యర్థిత్వం మొదలు.. ప్రచారం ముగిసేదాకా ఎన్నెన్నో మలుపులకు వేదికైంది. పోలింగ్ ముగిసినా వేడి తగ్గలేదు. చిన్న చిన్న ఘర్షణలు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో ఫలితం వచ్చాక పరిస్థితి అదుపులో ఉంచేందుకు అధికారులు అన్నివిధాలుగా సిద్ధమయ్యారు. ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపునకు నంద్యాలలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వేదిక అయింది. మూడంచెల్లో ఏర్పాటైన భారీ భద్రత నడుమ ఒక్కొక్క ఈవీఎంను ఆన్‌చేసి ఓట్లను లెక్కిస్తారు.

అభ్యర్థుల పోరు కాదు..

నంద్యాల ఉప ఎన్నిక మొదట్లో అభ్యర్థుల పోరుగా మొదలైనా.. రెండు ప్రధాన పార్టీలో పోటాపోటీగా ప్రచారం చేయడం, మాటల తూటాలు పేలడం, విమర్శలు, ప్రతి విమర్శలు, వివాదాలు, ఎన్నికల సంఘం హెచ్చరికలు వంటివి హీట్‌ను అమాంతం పెంచేశాయి. దీంతో పోరు టీడీపీ, వైసీపీ మధ్య అన్నట్లు, సీఎం చంద్రబాబు, ప్రతిపక్ష నాయకుడు వైఎస్ జగన్ మధ్య అన్నట్లు పరిస్థితి మారిపోయింది. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి ఇది తొలి ఎన్నిక. వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్ రెడ్డికి ఎన్నికల్లో గెలిచిన, ఓడిన అనుభవం ఉంది. అధికార పార్టీ అభివృద్ధిని ఆయుధంగా సంధించింది. విపక్షం వాడివేడి విమర్శలనే ప్రధానంగా నమ్ముకుంది. ఈ నేపథ్యంలో ఫలితంపై ఉత్కంఠ రేగుతోంది. కౌంటింగ్ మొదలయ్యాక ఒక్కో రౌండ్ ఫలితం తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

14 టేబుళ్లు.. 19 రౌండ్లు

జిల్లా ఎన్నికల అధికారి సత్యనారాయణ, ఎస్పీ గోపీనాథ్ జెట్టి, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేష్ ఆధ్వర్యంలో ఓట్ల లెక్కింపు ఏర్పాట్లు పూర్తి చేశారు. విధుల్లో పాల్గొనే సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఓట్ల లెక్కింపు గదిలోకి అనుమతి పత్రాలు ఉన్న వారిని మాత్రమే పంపుతారు. రౌండ్ల వారీగా ఫలితాలను ఎప్పటికప్పుడు ప్రకటించే విధంగా ఎలక్ట్రానిక్ డీస్‌ప్లే బోర్డులను ఏర్పాటు చేశారు. ఒక్కొక్క టేబుల్ వద్ద ప్రధాన లెక్కింపు అధికారి ఒకరు, సహాయ లెక్కింపు అధికారి ఒకరు, సూక్ష్మ పరిశీలన అధికారి ఒకరు ఉంటారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి ఈవీఎం బాక్స్‌లను లెక్కింపు గదిలోకి తీసుకు వచ్చేందుకు శిక్షణ పొందిన సిబ్బంది అదనంగా ఉంటారు. శిక్షణ పొందిన వారిలో మరికొంత మందిని రిజర్వ్‌లో ఉంచారు.

ఊరేగింపులు నిషేధం

● కౌంటింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు
● మూడంచెల భద్రత నడుమ కౌంటింగ్
● జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.సత్యనారాయణ

కర్నూలు(కలెక్టరేట్): నంద్యాల ఉప ఎన్నిక కౌంటింగ్ సోమవారం ఉదయం 8 గంటలకు నంద్యాల పాలిటెక్నిక్ కళాశాలలో ప్రారంభం అవుతుందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.సత్యనారాయణ తెలిపారు. తన బంగ్లాలో ఆదివారం విలేఖరుల తో మాట్లాడారు. కౌంటింగ్ 14 టేబుళ్లలో 19 రౌండ్లలో పూర్తవుతుందని తెలిపారు. ఫలితాల అనం తరం ఊరేగింపులను నిషేధించినట్లు ప్రకటించారు. శాంతిభద్రతల దృష్ట్యా గెలిచిన అభ్యర్థి ఎలాంటి ఊరేగింపులు నిర్వహించరాదని అన్నారు. కౌంటింగ్ మూడంచెల భద్రత ఉంటుందని, కౌంటింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాన్ని మూడు విభాగాలు చేశామని, మొదటి విభాగంలో కేంద్ర బలగాలు 250 మంది మూడు షిఫ్టుల్లో విధులు నిర్వహిస్తారని తెలిపారు. ఇక్కడ అభ్యర్థి, ఏజెంటు మాత్రమే ఉంటారని తెలిపారు. మూడో విభాగంలో మీడియా సెంటర్ ఏర్పాటు చేశామని, ఇక్కడ ఏపీఎస్పీ, స్టేట్ పోలీసుల భద్రత ఉంటుందని తెలిపారు. మూడో విభాగంలో ఇతరులకు ప్రవేశం ఉంటుందని తెలిపారు.

కౌంటింగ్ ప్రక్రియలో 20 మంది కౌంటింగ్ ఆఫీసర్లు, 20 మంది అసిస్టెంట్లు, 20 మంది మైక్రో అబ్జర్వర్లు, ఒక్కొక్క టేబుల్‌కు మరో ఇద్దరు సహాయకుల చొప్పున విధులు నిర్వహిస్తారని తెలిపారు. కౌంటింగ్‌కు ముందు అధికారుల ర్యాండమైజేషన్ చేస్తామని తెలిపారు. అధి కారులంతా కౌంటింగ్‌కు సిద్ధంగా ఉన్నారని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా, కౌంటింగ్ పారదర్శకంగా నిర్వహిస్తామని తెలిపారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): రుణాలు మంజూరవుతాయి. సన్నిహితుల ఆంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. పొదుపు పథకాల గురించి సహోద్యోగులతో చర్చిస్తారు. ఆస్పత్రులు, ఔషధ రంగాల వారికి ప్రోత్సాహకరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. ప్రేమాను బంధాలు బలపడతాయి. కొత్త పరిచయాలు ఉల్లాసం కలిగిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

మిథునరాశి: (మే21-జూన్21): వృత్తి, వ్యాపారాల్లో మార్పులు, చేర్పులకు అనుకూలం. సహోద్యోగుల ఆంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. ఉద్యోగ ప్రయత్నాలు కొలిక్కి వస్తాయి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లు లాభిస్తాయి. మెయిల్స్, శుభ సందేశాలు అందుకుంటారు. సాంకేతిక విద్యా కోర్సుల్లో ప్రవేశానికి అనుకూలం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): కుటుంబ సభ్యుల సహకారంతో ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు. రుణాలు మంజూరవుతాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీ, సోదరుల వ్యవహారాలు, ప్రయాణాలు, చర్చలకు అనుకూల సమయం. వాహనాలు కొనుగోలు చేస్తారు. స్టేషనరీ, ఏజెన్సీలు, మార్కెటింగ్, బోధన రంగాల వారికి శుభప్రదం. శుభవార్త అందుకుంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. రాజకీయ, సినీరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులను సమీక్షించుకుంటారు. పాత బకాయిలు వసూలవుతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): స్నేహానుబంధాలు విస్తరిస్తాయి. యూనియన్‌లు, సహకార సంఘాల కార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. ఊరేగింపులు, ప్రదర్శనల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ప్రముఖల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. రాజకీయ, సినీ, బోధన రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. పూర్వానుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): న్యాయ, రక్షణ, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. సంకల్పం నెరవేరుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పెద్దల ఆరోగ్యం మెరుగుపడుతుంది. వృత్తి, వ్యాపారాల్లో పురోగతిని సమీక్షించుకుంటారు. ప్రముఖుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. శ్రమకు తగిన ఫలితం అందుకుంటారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. న్యాయ, రక్షణ, బోధన రంగాల వారు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు సన్నాహాలు చేస్తారు. సంకల్పం ఫలిస్తుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సాధారణానికి మించి వర్షంపాతం

● 137 ఎంఎంకు 162 ఎంఎం



కర్నూలు(అగ్రికల్చర్): జిల్లాలో గత మూడురోజులు నుంచి కురుస్తున్న వర్షాలకు సాధారణం కంటే అధిక వర్షాపాతం నమోదైంది. ఆగస్టులో సగటు వర్షపాతం 136 ఎంఎం కాగా ఇప్పటికే 162 ఎంఎం వర్షంపాతం నమోదైంది. ఆదివారం జిల్లాలో సగటున 38.8 ఎంఎం వర్షం నమోదయ్యింది. కోసిగిలో 88.6ఎంఎం, గోనెగండ్లలో 85.2, క్రిష్ణగిరిలో 85 నందవరంలో 73, ఎమ్మిగనూరులో 69.2, నంద్యాలలో 66.2, బనగానపల్లెలో 63.4, కోయిలకుంట్లలో 63 ఎంఎం, కోడుమూరులో 62.2, చాగలమర్రిలో 61.2, ఆళ్ళగడ్డలో 51.2, రుద్రవరం, దొర్నిపాడులో 51, కర్నూలు, పాములపాడులో 48, ఆత్మకూరులో 44.6, డోన్‌లో 44.2, సంజామలలో 43, మంత్రాలయంలో 39.6, బేతంచెర్లలో 39, జుపాడు బంగ్లాలో 38.2, శిరువెళ్ళలో 37.6, సి.బెళగల్‌లో 36.4, నందికొట్కూరులో 36.2, ఆదోనిలో 35.6, అవుకులో 35.2, పత్తికొండలో 33.8, ఓర్వకల్లులో 33.6, పెద్దకడుబూరులో 32.4, గూడూరులో 31.6, కౌతాళంలో 39, మిడ్తూరులో 29.2, గడివేముల లో26.2, ఉయ్యాలవాడలో 25.2, మద్దికెరలో 23, పాణ్యంలో 22.4, కొత్తపల్లిలో 22, ఆలూరులో 20, హొళగుండలో 18.2, మహనందిలో 14.2, దేవనకొండలో 13.8, తుగ్గలిలో 12.8, హలహర్విలో 12, మిగిలిన మండలాల్లో 9 ఎంఎం చొప్పున వర్షం కురిసింది. జిల్లా మొత్తం మీద 38.8 ఎంఎం వర్షం నమోదైంది.

జీడీపీ, సుంకేసులకు స్వల్ప వరద

కర్నూలు(అగ్రికల్చర్): మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు సుంకేసుల, గాజులదిన్నె జలాశయాలకు వరద ప్రవాహం మొదలయింది. ఈ రెండు నిండితే కర్నూలు, కోడుమూరు, పత్తికొండ, డోన్ నియోజకవర్గాలకు తాగునీటి ఇబ్బందులు ఉండవని జలవనరుల శాఖ అధికారులు తెలిపారు. జీడీపీలోకి ప్రస్తుతం 0.2 టీఎంసీ వరద నీరు చేరింది. ఈ నీళ్ళు కర్నూలు నగర వాసుల తాగునీటి అవసరాలకు 15 రోజులు వరకు సరిపోతాయని అధికారులు చెప్పారు. ఆర్‌డీఎస్‌నుంచి సుంకేసుల జలాశయానికి 200 క్యూసెక్కుల ప్రవాహం మొదలయింది. ఈ నీటి ప్రవాహం ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. తుంగభద్ర జలాశయానికి 10,795 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. ప్రస్తుతం జలాశయంలో 59.8 టీఎంసీల నీరు నిల్వఉంది.

'సెప్టెంబరు 7 వరకు గడువు పొడిగింపు'

కర్నూలు(ఎడ్యుకేషన్): డా.బీ ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీ, పీజీ కోర్సులలో ప్రవేశానికి సెప్టెంబరు 7వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ డా.ఎం.అజంత్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీలో బీఏ, బీకాం, బీఎస్సీ, పీజీలో ఎంఏ, ఎంకాం, ఎంఎస్సీ, ఎంబీఏ, డిప్లొమా సర్టిఫికెట్ కోర్సుల్లో ప్రవేశం పొందవచ్చన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో మరోసారి కరెంటు కోత

కర్నూలు(కలెక్టరేట్): ప్రభుత్వాసుపత్రిలో మరోసారి కరెంటు కోత పడిందని కలెక్టర్ తెలిపారు. శనివారం రాత్రి సర్వజన ప్రభుత్వాసుపత్రిలో కరెంట్ కట్ అయ్యిందని... అయితే ఎలాంటి సమస్య తలెత్తలేదన్నారు. కరెంటు తీగలు పాతబడినట్లు ఉన్నాయని.. వాటిని మార్చేయాలని ఆసుపత్రి అధికారులకు సూచిస్తామని అన్నారు.

బంగారు నేత్రాల సమర్పణ



బంగారు కళ్లు విరాళంగా ఇస్తున్న రాజశేఖర్ దంపతులు

పత్తికొండ: పట్టణంలో ఉప్పరి వీధిలోని పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవ కార్యక్రమాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం ప్రత్యేకపూజలతో పాటు అభిషేకాలు, కుంకమార్చన కార్యక్రమాలు చేశారు. అనంతరం భక్తులు బోనాలతో అమ్మవారికి ముడుపులు చెల్లించుకున్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ దంపతులు అమ్మవారికి బంగారు కళ్లను విరాళంగా అందించారు.

భారీ భద్రత

● నంద్యాలలో 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్

● ర్యాలీలు, బాణా సంచాకు అనుమతి లేదు ● ఎస్పీ గోపినాథ్ జెట్టి



మాట్లాడుతున్న ఎస్పీ గోపినాథ్‌జెట్టి

నంద్యాల(నూనెపల్లె): ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపు సందర్భంగా భారీ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఎస్పీ గోపినాథ్ జెట్టి తెలిపారు. టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఆదివారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రత్యేక బలగాలను మోహరించినట్లు ఎస్పీ తెలిపారు. ఎన్నికల సిబ్బంది, పార్టీల ఏజెంట్లు, మీడియా ప్రతినిధులను ఎన్నికల అధికారి జారీ చేసిన పాస్‌లు ఉంటేనే కౌంటింగ్ కేంద్రంలోనికి అనుమతిస్తామని తెలిపారు. కౌంటింగ్ కేంద్రం లోపల, పరిసర ప్రాంతాల్లో భారీ ఎత్తున పోలీస్ బలగాలను ఏర్పాటు చేశామన్నారు. స్ట్రైకింగ్ ఫోర్స్ 5, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ 3, మొబైల్ పార్టీలు 12, పికెట్స్ 21, సీఆర్‌పీఎఫ్ ఒక కంపెనీ, ఏపీఎస్పీ 4 ప్లటూన్లు, 12 మంది డీఎస్పీలు, 18 మంది సీఐలు, 63 మంది ఎస్ ఐలు, 58 మంది హెడ్‌కానిస్టేబుళ్ళు, పోలీస్ కానిస్టేబుళ్లు 232, మహిళా కానిస్టేబుళ్లు 18, స్పెషల్ పార్టీలు 12, హోంగార్డులు 118 మం దిని నియమిం చామని తెలిపారు.

ట్రాఫిక్ ఆంక్షలు

ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపు కేంద్రం పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ట్రాఫిక్ ఆంక్షలను విధించినట్లు ఎస్పీ తెలిపారు. ఎస్‌బీఐ కాలనీ - సుద్దులపేట, టూటౌన్ పీఎస్ - పాలిటెక్నిక్ కళాశాల, పద్మావతినగర్ - సరస్వతి నగర్, సుద్దులపేట- రెవెన్యూ క్వార్టర్స్, సుద్దులపేట-సరస్వతినగర్, పద్మావతినగర్ -సుద్దుల పేట రహదారులను బ్లాక్ చేసినట్లు తెలిపారు. పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.

అమలులో 30 పోలీస్ యాక్ట్

పట్టణంలో 30 పోలీస్ యాక్ట్, 144 సెక్షన్ అమలులో ఉంటాయని ఎస్పీ తెలిపారు. ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించరాదన్నారు. రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయరాదని, కవ్వింపు చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు. ఉప ఎన్నిక ఫలితాలు వెలువడిన అనంతరం ర్యాలీలకు అనుమతి లేదన్నారు. విజయం సాధించిన పార్టీల కార్యాలయాల వద్ద గాని, అభ్యర్థి ఇంటి వద్ద గాని ఏలాంటి బాణా సంచాళ్లు పేల్చకూడదని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

శ్రీగిరిపై భక్తజన కోలాహలం



క్యూలో వేచిఉన్న ఆర్జిత అభిషేకం భక్తులు

శ్రీశైలం: శ్రీశైల క్షేత్రంలో భక్తుల రద్దీ మరింత పెరిగింది. ఆదివారం ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి సైతం భక్తులు పెద్దసంఖ్యలో తరలి వచ్చారు. శుక్ర వారం (వినాయక చవితి), శని, ఆది వారాల్లో భక్తుల తాకిడి అధికంగా ఉండడంతో క్షేత్రంలో రద్దీ పెరిగింది. దీంతో క్షేత్రంలో రెండురోజులుగా భక్తజన కోలాహలం నెలకొంది. భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల ఉభయదేవాలయాలు, క్షేత్ర ప్రధాన వీ ధులు భక్తులతో సందడిగా మారాయి. రద్దీ నేపథ్యంలో స్వామి అమ్మవార్ల దర్శనాలు, ఆర్జిత సేవల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. ఉభయదేవాలయ నిర్వహణలో ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది ప్రత్యేక విధులు నిర్వర్తించారు. తెల్లవారుజామున 3గంటలకే ఆలయ ద్వారాలు తెరచి మంగళవాయిద్యాలు, సుప్రబాతం, ప్రాతః కాలపూజ, మహామంగళహారతి సేవల అనంతరం స్వామి అమ్మవార్ల దర్శనాలకు అనుమతించారు. భక్తుల తాకిడి దృష్ట్యా ఉచిత, శీఘ్ర, అతిశీఘ్ర దర్శన క్యూలైన్లు తెల్లవారుజాము నుంచే నిండిపోయాయి. ఆర్జిత అభిషేకాలను విడతల వారీగా నిర్వహిస్తూనే మరోవైపు స్వామివారి దర్శనానికి వీలు కల్పించారు. ఈ క్రమంలో ఆదివారం 50వేల మందికిపైగా భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నట్లు అంచనా.

కర్నూలు సినిమాగైడ్

ఆనంద్ సినీ కాంప్లెక్స్: అర్జున్ రెడ్డి, ఫిదా, ఆనందో బ్రహ్మ, జయ జానకి నాయక, విజన్, **శ్రీరామ:** జయ జానకి నాయక, **రాజ్:** నేనే రాజు నేనే మంత్రి, **వెంకటేష్ కాంప్లెక్స్:** వీఐపీ -2, విజన్, ఆనందో బ్రహ్మ, **భరత్ కాంప్లెక్స్:** లై, ఎ జెంటిల్‌మన్, ప్రతీకారం **విక్టరీ:** డీజే

'పారిశుధ్యం మెరుగునకు కృషి'

రుద్రవరం: పారిశుధ్య మెరుగునకు కృషి చేస్తున్నామని సర్పంచ్ కొల్లం లక్ష్మీదేవి, ఈవో జనార్దన్‌రెడ్డి తెలిపారు. రుద్రవరం మేజర్ పంచాయతీలో ఫారెస్టు కార్యాలయానికి వెళ్లే రహదారిలో మురుగు నీరు చేరటంతో ఎక్స్‌కవేటర్‌తో పూడ్చి వేసిన కాలువను తవ్వటంతో నీరంతా వెళ్లిపోయేందుకు సౌకర్యంగా మారింది. పంచాయతీ కార్యాలయ సమీపంలో సుమారు 150 మీటర్ల పొడవున సీసీ రోడ్డుపై మురుగు నీరు నిల్వ చేరింది.

'నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి'


కరపత్రం విడుదల చేస్తున్న నాయకులు

ఆళ్లగడ్డ: నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని ఎస్టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. పట్టణంలోని ఎస్టీయూ కార్యాలయంలో ఆదివారం నూతన పెన్షన్ విధానంలో ఎదురయ్యే సమస్యలతో కూడిన కరపత్రాన్ని విడుదల చేశారు. రాష్ట్రంలో 94 వేల మంది టీచర్లు, 70 వేల మంది ఉద్యోగులు పని చేస్తున్నారని, వీరందరికి నూతన పెన్షన్ పథకంలో ఉన్నారని చెప్పారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ మంగళారం కలెక్టరేట్ ఎదుట నిరసన దీక్ష చేపడుతున్నామని తెలిపారు. ఉపాధ్యాయ, ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా సంయుక్త అధ్యక్షుడు బాలరాజు, మండలాల అధ్యక్షులు వెంకటరాముడు, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన నీటి ప్రవాహం

- వర్షపు నీటితో నిండిన వాగులు, వంకలు
- నీట మునిగిన పంటలు


ఆళ్లగడ్డలో పొలంలో నిలిచిన నీరు


చాగలమర్రిలో నీట మునిగిన పత్తి పంట

ఆళ్లగడ్డ: వ్యవసాయ సబ్‌డివిజన్‌లో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పొలాలు కుంటలను తలపిస్తున్నాయి. సబ్‌డివిజన్‌లో ఆదివారం 6 సెం.మీ. వర్షపాతం నమోదైంది. దీంతో సబ్‌డివిజన్‌లోని వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. బోరుబావుల్లో భూగర్భజలాలు పెరిగి పంటలకు అవసరమయ్యే నీటిని సరఫరా చేస్తున్నాయి.

చాగలమర్రిలో..

మండలంలో ఆదివారం తెల్లవారుజామున కుండపోత వర్షం కురిసింది. వంకలు, వాగులు పొంగి ప్రవహించాయి. గోపాయపల్లె రహదారి సమీపంలోగల అడ్డవాగు పొంగి ప్రవహించటంతో పూలతోటలు సాగు చేసిన రైతుల పొలాలు కోతకు గురయ్యాయి. కలుగొట్లపల్లె, మల్లేవేముల, చిన్నవంగలి పొలాల్లో నీరు ప్రవహించి పొలాలు కోతకు గురయ్యాయి.

ఉయ్యాలవాడలో..

మండలంలో శనివారం రాత్రి నుంచి కురిసిన వర్షంతో పలు గ్రామాల్లో పంటలు పూర్తిగా మునిగి పోయాయి. ఇంజేడు గ్రామంలోని కుందరవాగు పొంగి పొర్లుతోంది. మండలంలో 3 సెం.మీ. వర్షం పాతం నమోదైంది.

రుద్రవరంలో..

మండలంలో శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం తెల్లవారుజాము వరకు భారీ వర్షం కురిసింది. నల్లమల అటవీ తీరంలో భారీ వర్షం కురవటంతో చెరువులు, కాలువల్లో నీరు ప్రవహిస్తోంది. నల్లకాలువ, చిన్నేరువాగు పొంగి ప్రవహించాయి. నర్సాపురం, తిప్పారెడ్డిపల్లె, టి.లింగందిన్నె గ్రామాల సమీపంలోని పంట పొలాలు జలమయమయ్యాయి. చిన్నరాజు చెరువు, వెంగనపల్లె చెరువుకు వర్షపు నీరు చేరటంతో జలకళ సంతరించుకున్నాయి.


ఉయ్యాలవాడలో..

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ప్రకృతి వ్యవసాయం లాభదాయకం

చెన్నయ్య, వ్యావసాయాధికారి



చాగలమర్రి: ప్రకృతి వ్యవసాయమే లాభాదాయకమని మండల వ్యవసాయాధికారి చెన్నయ్య అన్నారు. రసాయనిక ఎరువులు అధికంగా వాడటం వలన భూసారంతో పాటు దిగుబడి తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో ఆయన మరిన్ని వివరాలు..

ప్ర: చాగలమర్రిలో ఏవిధమైన పంటలు పండిస్తున్నారు?

జ: చాగలమర్రి మండలంలో ముఖ్యంగా వరి, పసుపు, పత్తి, మొక్కజొన్న, మిరప, మినుము కంది వంటి పంటలను పండిస్తున్నారు. వాణిజ్య పరంగా కాకుండా విత్తనోత్పత్తికి రైతులు పంటలు వేస్తున్నారు.

ప్ర: రైతులకు పనిముట్లు ఏవైనా పంపిణీ చేశారా ?

జ: ప్రభుత్వం సన్న, చిన్న కారు రైతులకు 50 శాతం సబ్సిడీతో మండలంలో 12 చిన్న ట్రాక్టర్లు, 2 పెద్ద ట్రాక్టర్లు, వరి నూర్పిడి యంత్రం, వేరుశనగ నూర్పిడి యంత్రం, 200 మంది రైతులకు తైవాన్ స్ప్రేయర్లు పంపిణీ చేసింది.

ప్ర: నష్టపోయిన పంటలకు బీమా వర్తించేందుకు తీసుకున్న చర్యలు?

జ: మండలంలో నష్టపోయిన పంటల వద్దకు వెళ్లి పంట కోత ప్రయోగాలు చేసి జిల్లా అధికారులకు పంపిస్తున్నాం. వారు పరిశీలించి నష్టపోయిన రైతులకు ఎంత మొత్తం బీమా చెల్లించేది నిర్ణయిస్తారు.

ప్ర: ఖరీఫ్ సీజన్‌లో ఎన్ని హెక్టార్లలో పంటలు సాగు చేశారు?

జ: 9,788 హెక్టార్లకు గాను 7,650 హెక్టార్లలో పంటలు సాగు చేశారు.

ప్ర: రబీ సీజన్‌లో ఎన్ని హెక్టార్లలో పంటలు సాగు చేశారు?

జ: 7,850 హెక్టాలకు 6,858 హెక్టార్లు పంటలు సాగు చేశారు. 770 హెక్టార్లు టీజీపీ, 1702 హెక్టార్లు కేసీ కాల్వ కింద, బోర్‌వెల్ 1716 హెక్టార్లు, వర్షాధార పంటల 1978 హెక్టార్లు, 228 హెక్టార్లలో వరి పంట, 200 హెక్టార్లలో ఇతర పంటలు సాగు చేశారు.

ప్ర: ఎంత మంది రైతులకు రైతు ఉపశమనం పత్రాలు పంపిణీ చేశారు?

జ: 8750 మంది రైతులకు రైతు ఉపశమన పత్రాలను పంపిణీ చేశాం. మిగిలిన 275 మంది రైతుల పత్రాలను జెడీ కార్యాలయానికి పంపించాం.

శాంతి కోసం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ల సైకిల్‌యాత్ర


యాత్రలో పాల్గొన్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు

చాగలమర్రి: శాంతి కోసం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఉద్యోగులు సైకిల్‌యాత్ర చేపట్టారు. ఈ నెల 25న హైదరాబాద్ నుంచి ప్రారంభించిన సైకిల్‌యాత్ర ఆదివారం చాగలమర్రికి చేరింది. పీఎస్ డాబా సమీపంలోని 40వ జాతీయ రహదారిపై వారిని ఆంధ్రజ్యోతి పలుకరించగా బైక్ అఫైర్ యువకుల సంఘం నాయకుడు సంపత్ ఆదివారం మాట్లాడుతూ నాలుగు రోజుల పాట సైకిల్‌యాత్ర చేస్తున్నామని తెలిపారు. శ్రీశైలం, కర్నూలు ప్రాంతాల్లో పర్యటించి కడప మీదుగా బెంగుళూరు సమీపంలోని హస్లిహిల్స్‌కు చేరుకుంటామని తెలిపారు. 560 కి.మీ సైకిల్‌పై వెళ్తున్నామని తెలిపారు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లతో పాటు మెడికల్ ఉద్యోగులు ఈ యాత్రలో పాల్గొన్నారు.

కూలిన మట్టి మిద్దెలు


కూలిన మట్టి మిద్దె

చాగలమర్రి: మండలంలోని ముత్యాలపాడు, చాగలమర్రి గ్రామాలలో రెండు మట్టి మిద్దెలు భారీ వర్షానికి ఆదివారం కూలిపోయాయి. ముత్యాలపాడు గ్రామంలో మాబాషాకు చెందిన మట్టిమిద్దె కూలిపోయింది. దీంతో రూ.లక్ష దాకా నష్టం వాటిలిందని బాధితుడు ఆవేదన వ్యక్త చశాడు. అలాగే చాగలమర్రి గ్రామంలోని రచ్చబండ వీధిలో నివాసం ఉంటున్న రామకృష్ణకు చెందిన మట్టిమిద్దె కూలిపోయింది. ఇంట్లో ఉన్న వస్తువులు దెబ్బతిని రూ.లక్ష నష్టం వాటిల్లిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. కూలిన మిద్దెను పరిశీలించి నష్టపరిహారం అందేలా చూడాలని బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

రుద్రవరంలో..

మండలంలోని కె.కొత్తూరు గ్రామంలో ఉసేన్‌బి అనే మహిళకు చెందిన గుడిసె నేలమట్టమైంది. రుద్రవరం సమీపంలోని దొర్ని ప్రాంతంలో కల్వర్టు కూలీ రంధ్రం పడింది.

మన పట్టణంలో..

సినిమాలు

ప్రతాప్:	ఆనందో బ్రహ్మ
భవాని:	అర్జున్‌రెడ్డి
శ్రీరామ మినీ:	మాయన్మార్
ఏవీ:	జయ జానకి నాయక
రామలక్ష్మి:	వీఐపీ-2

మార్కెట్ ధరలు

కూరగాయలు	కిలో(రూ.లలో)
టమోట	40
వంకాయలు	30
బంగాళాదుంప	25
మట్టికాయలు	30
బీన్స్	40
కాకరకాయలు	30
క్యాలిఫ్లవర్	30
బెండకాయలు	30
క్యారెట్	30
క్యాబేజీ	40
ముల్లంగి	30
బీరకాయలు	40
దొండకాయలు	30
బీట్రూట్	40
పచ్చిమిర్చి	40
ఉల్లిగడ్డలు	25
చిక్కుడు కాయలు	40
అల్లం	80



ఎమ్మిగనూరులో నీటమునిగిన వరి పంట



ఇంజేడులోని కుండరవాగులో లో కొట్టుకపోయిన బాలుడిని తీసుకొస్తున్న యువకులు

వర్షం..హర్షం

●జిల్లాలో గత రెండు రోజుల నుంచి విస్తరంగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పంటలు పచ్చగా కళకళలా డుతున్నాయి. రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

● బండిఆత్మకూరు మండలంలో రాళ్లవాగు, సంకలవాగు, మద్దిలేరు, జల్లవాగు, ఎల్ వాగు, వంకలు పూర్తి స్థాయిలో ప్రవహించాయి. అలాగే కుందూనది ఈ ఏడాది మొట్ట మొదటిసారిగా పూర్తి స్థాయిలో నిండి ప్రవహించింది.

●ఎమ్మిగనూరు, గోనెగండ్ల, నందవరం, మంత్రాలయం, పెద్దకడుబూరు, కోసిగి మండలాల్లో శనివారం రాత్రినుంచి భారీ వర్షం కురిసింది. దీంతో వాగులు, వంకలు పొంగి పోర్లాయి. ఎమ్మిగనూరులో 69.2 మి.మీ వర్షపాతం నమోదు కాగా, నందవరంలో 73మి.మీ, అత్యధికంగా గోనెగండ్లలో 85మి.మీ, కోసిగిలో 80.8మి.మీ, పెద్దకడుబూరులో 32 మి.మీ, మంత్రాలయంలో 39.6 మి.మీ వర్షపాతం నమోదైంది.

● వెల్దుర్తి మండలంలో రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి చెరువులకు, కుంటలకు, వాగులకు నీరు వచ్చి చేరింది. పట్టణంలోని వీరన్నగట్టు చెరువు, ఎర్రచెరువుకు, పులికుంటకు దాదాపు రెండు అడుగుల నీరు చేరింది.

● జిల్లాలోని అన్ని మండలాల్లో వర్షం కురిసింది. గత రెండు నెలల నుంచి వర్షం లేక పంటలు ఎండుముఖం పట్టాయి. ఈ వర్షం ప్రాణం పోసినట్లయిందని రైతులు ఆనదం వ్యక్తం చేస్తున్నారు.

- కర్నూలు



జలమయమైన తహసీలార్ కార్యాలయం ఆవరణం



చాగలమర్రిలో కోతకు గురైన పంట పొలం



కోడుమూరు మండలంలో ఉల్లిపైరులో వర్షం నీటిని తొడేస్తున్న రైతు



గోనెగండ్లలో వర్షపునీటిలో మునిగిన ఆముదం పంట



నంద్యాలలో ప్రవహిస్తున్న వాగు



కోడుమూరులో నిండిన చెక్‌డ్యాం



వర్షపు నీటితో ప్రవహిస్తున్న కుందూనది

కర్నూలు వాసులకు మదర్ థెరిస్సా అవార్డు





మాజీ గవర్నర్ కొనిజెటి రోశయ్య చేతుల మీదుగా మదర్ థెరిస్సా అవార్డు అందుకుంటున్న డాక్టర్ స్వరూప్ సిన్హా దంపతులు, డాక్టర్ భాస్కర్‌రెడ్డి

కర్నూలు(హాస్పిటల్/కల్చరల్): కర్నూలుకు చెందిన ప్రముఖ హోమియో వైద్యుడు భాస్కర్‌రెడ్డి, రచయిత బీవీ స్వరూప్ సిన్హా, ఆయన సతీమణి బీవీ వయోలా సిన్హా మదర్ థెరిస్సా అవార్డు-2017 అందుకున్నారు. ఆదివారం హైదరాబాదులోని హెల్త్‌కేర్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్ రోశయ్య అవార్డులను అందజేశారు. తెలంగాణ ప్రభుత్వ చీఫ్‌విప్ సుధాకర్‌రెడ్డి, అవార్డు ప్రధాన సంస్థ నిర్వాహకులు ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, అధ్యాత్మికవేత్త దైవజ్ఞశర్మ తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు.

హైదరాబాద్ నాంపల్లిలోని పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. వివిధ రంగాల్లో సేవలందించిన వారికి ఈ అవార్డును ప్రదానం చేస్తారు.



సుదర్శన హోమం చేస్తున్న వేద పండితులు

వైభవం నారసింహుడి స్వాతి ఉత్సవం

ఆళ్లగడ్డ: అహోబిలంలో లక్ష్మీనారసింహుడి స్వాతి ఉత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఆలయ ఈవో కామేశ్వరి ఆధ్వర్యంలో ప్రధాన అర్చకుడు వేణుగోపాలన్, అర్చక బృందం, మణియార్ సౌమ్యనారాయణన్ తదితరులు ఉత్సవాన్ని నిర్వహించారు. ఉత్సవమూర్తులైన ప్రహ్లాదవరదస్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు నిత్య పూజలు చేశారు. స్వామి, అమ్మవార్లను పట్టువస్త్రాలు, పూలమాలతో ప్రత్యేకంగా అలంకరించారు. స్వామి, అమ్మవార్ల సమక్ష్యంలో అర్చక బృందం వేద మంత్రాలతో మహాపూర్ణాహుతి, సుదర్శన హోమం నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే కాలిబాటన వెళ్లి నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన కారంజ, ఉగ్ర, వరహా, మాళోల, జ్వాలా, పావన, యోగానంద, ఛత్రవాట, భార్గవ, క్షేత్రాల్లోని నవనారసింహులను భక్తులు దర్శించుకున్నారు.

నిమజ్జనోత్సాహం



ఆత్మకూరులో నిమజ్జనానికి తరలుతున్న విగ్రహాలు



ఆత్మకూరు భక్తుల సంబరాలు



డోన్ పట్టణంలో యువతుల కేరింతలు



పాణ్యం చెంచుకాలనీలో గిరిజనుల నృత్యాలు



గోనెగండ్లలో నిమజ్జనం చేస్తున్న భక్తులు



బనగానపల్లెలో..



కర్నూలు నగర శివార్లలోని గుత్తిరోడ్‌లో విద్యార్థుల కోలాహలం



రుద్రవరంలోని పెద్దరాజు చెరువులో నిమజ్జనం



మండ్లెం గ్రామంలో యువకుల నృత్యాలు

జిల్లాలో తొలివిడత గణేష్ నిమజ్జనం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ నెల 25న వినాయక చవితి సందర్భంగా విగ్రహాలను ప్రతిష్ఠించిన భక్తులు మూడు రోజుల పాటు పూజలు నిర్వహించారు. అనంతరం ఆదివారం ఎమ్మిగనూరు, ఆదోని, ఆళ్లగడ్డ, బనగానపల్లె, పత్తికొండ, డోన్, ఓర్వకల్లు తదితర ప్రాంతాల్లో విగ్రహాలను సమీప చెరువు, కుంట్లో నిమజ్జనం చేశారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.





ఓర్వకల్లులో నిమజ్జనానికి తరలుతున్న విగ్రహాలు



జూపాడు బంగ్లాలో నిమజ్జనం



కౌతాళంలో నిమజ్జనం



ఆత్మకూరులో ప్రసాదం పంపిణీ



కోడుమూరులో..



దేవనకొండలో..



హాలహర్వి మండలం బాపురం ఎల్లెల్సీ కాలువలో నిజ్జనం



ముగతి పేటలో స్వామికి చిన్నారుల హారతులు



కౌతాళంలో నిమజ్జనానికి తరలుతున్న విగ్రహాలు



ఆదోని మండలం చాగిలో పాటలు పాడుతున్న కళాకారులు



కోడుమూరు మండలంలో నిమజ్జనానికి తరలుతున్న గణపతి



పత్తికొండ పట్టణంలో ఆకట్టుకున్న వేషధారణ..

తహసీల్దార్ భవన నిర్మాణ స్థలం పరిశీలన

చిప్పగిరి: చిప్పగిరిలో తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణ స్థలాన్ని తహసీల్దార్ బాలగణేశయ్య, డిప్యూటీ తహసీల్దార్ వలిబాషా పరిశీలించారు. తహసీల్దార్ భవన నిర్మాణానికి చిప్పగిరి గ్రామానికి చెందిన వైకుంఠం సురేంద్ర, శ్రీనివాసులు 20సెంట్ల స్థలాన్ని ఉచితంగా ఇస్తామన్నారు. అందుకు తహసీల్దార్ బాలగణేశయ్య, డిప్యూటీ తహసీల్దార్ ప్రభుత్వ ఆస్పత్రి వెనుక వైకుంఠం సురేంద్రకు సంబంధించిన స్థలంలో 20 సెంట్ల స్థలాన్ని పరిశీలించారు.

గంగమ్మ ఒడికి గణనాథులు

డప్పులు, వాయిద్యాలతో వినాయక విగ్రహాల ఊరేగింపు

ఎల్లెల్సీ కాలువ, చెరువు, కుంటల్లో నిమజ్జనం చేసిన భక్తులు


చాగిలో నిమజ్జనానికి తరలుతున్న వినాయకుడు


నెట్టేకల్లులో..


హాలహర్విలో..


చిప్పగిరి మండలం దౌల్తాపురంలో..

ఆదోని: వినాయక నిమజ్జన కార్యక్రమం ఆదివారం వైభవంగా జరిగింది. ఉదయం నిమజ్జనానికి సిద్ధమైన గణనాథులకు ఆయా గ్రామాల్లోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని చాగి, నెట్టేకల్లు, పెద్దహరివాణం, పర్వతాపురం, నారాయణపురం, విరుపాపురం, మదిరె, చిన్నహరివాణం, సంతెకుడ్లూరు తదితర గ్రామాల్లో మూడు రోజుల పాటు పూజలు అందుకున్న గణనాథులకు పూజలు చేసిన అనంతరం నిమజ్జనానికి ఎల్లెల్సీ కాలువ, చెరువులకు తరలించారు. భక్తులు, యువత పెద్దసంఖ్యలో పాల్గొని ఆటపాటలతో చిందులేస్తూ సాగనంపారు.

రూ.21,500లు పలికిన వినాయకుడి లడ్డు

నెట్టేకల్లు గ్రామం వినాయకుడి దగ్గర ఉంచిన 21 కేజీల లడ్డూకు ఆదివారం వేలంపాట నిర్వహించారు. గ్రామానికి చెందిన గొల్ల మహేష్ యాదవ్ రూ.21,500లకు దక్కించుకున్నారు. వేలంపాటలో పోటీలో రూ.21,500 పలకడం ఇదే ప్రథమం.

ఆలూరులో..

వినాయక నిమజ్జనం ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. పోలీసులు ముందస్తుగానే నిర్వాహకులకు కౌన్సెంగ్ ఇవ్వడంతో మధ్యాహ్నం నుంచే గణనాథులను నిమజ్జనానికి తరలించారు. యువకులు, పెద్దలు నిమజ్జన కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని నృత్యాలు చేశారు. వినాయకులను చూసేందుకు మహిళలు తరలివచ్చారు. బాపురం ఎల్లెల్సీ కాల్వకు వినాయకులను తరలించారు. ఎస్ఐ ధనుంజయ్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. మొత్తం మండలంలో 125కు పైగా విగ్రహాలను నిమజ్జనం చేశారు.

హాలహర్విలో..

మండలంలో గణేశ్ నిమజ్జన కార్యక్రమాన్ని భక్తులు వైభవంగా నిర్వహించారు. ఆదివారం విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపు నిర్వహించారు. వర్షాలతో వాగులు, వంకలు కళకళలాడడం వల్ల గణేశ్ విగ్రహాలను గ్రామ సమీప వాగుల్లోనే నిమజ్జనం జరిపారు. ఆలూరు పట్టణం, హాలహర్వి, బాపురం గ్రామాల విగ్రహాలు మాత్రం ఎల్లెల్సీ కాల్వకు తరలించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హాలహర్వి ఎస్ఐ కృష్ణమూర్తి ప్రత్యేక నిఘా ఉంచి ఎల్లెల్సీ కాల్వ వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

చిప్పగిరిలో..

మండలంలోని ఆయా గ్రామాల్లో వినాయక నిమజ్జనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం వినాయకుడి విగ్రహాలకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. సాయంత్రం విగ్రహాలను ట్రాక్టర్లు, ఎద్దుల బండ్లు, ఆటోలపై ఉంచి గ్రామ వీధుల గుండా మంగళ వాయిద్యాలు, డ్రమ్స్ మధ్య టపాసులు పేల్చుతూ ఊరేగించారు. అనంతరం విగ్రహాలను కాల్వలు, బావులు, చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు.

ఆస్పరిలో..

మండలంలో ఆదివారం గణేశ్ నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్ర, శని, ఆది వారాల్లో నిత్య పూజలు చేసి సాయంత్రం వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. గ్రామాలకు దగ్గరలో ఉండే చెరువు, కుంటల్లో నిమజ్జనం చేశారు. చిన్నారులు, యువకులు, మహిళలు నిమజ్జనంలో పాల్గొని ఆనందం పంచుకున్నారు.

హొళగుంద(ఆలూరు రూరల్)లో..

మండలంలో చవితి సందర్భంగా శుక్రవారం ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాలను ఆదివారం సాయంత్రం నిమజ్జనం చేశారు. వాడవాడలా ప్రతిష్ఠించిన విగ్రహాలను మేళతాళాలు, డ్రమ్స్‌లతో భక్తుల ఆటపాటలతో భారీ ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. హొళగుందలో దేవమ్మవ్వ, దర్శినమూర్తి, భోగేశ్వర, నీలకంఠేశ్వర, పేటబసవేశ్వర, దిడ్డికాలనీ, జంగాలికాలనీ, ఎస్సీ కాలనీ, సిద్ధేశ్వర దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విగ్రహాలను గ్రామ సమీపంలో ప్రవహిస్తున్న తుంగభద్ర దిగువ కాల్వలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి నిమజ్జనం చేశారు. అలాగే మండలంలోని హెబ్బటం, గజ్జహల్లి, వందవాగిలి, హెబ్బటం, కోగిలతోట గ్రామాల్లో కూడా వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు.


ఆస్పరిలో వినాయక విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం


హొళగుందలో..





ఆలూరులో నిమజ్జనానికి తరలుతున్న వినాయకులు

లారీ ఢీకొని యువకుడికి తీవ్ర గాయాలు

ఆదోని: పట్టణంలోని బైపాస్ రోడ్డులో ఆదోని వైపు ద్విచక్ర వాహనంపై వస్తున్న రియాజ్ అనే వ్యక్తిని వెనక నుంచి అతివేగంగా వచ్చిన లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో రియాజ్ కింద పడి చేయి విరిగింది. స్థానికులు 108 ద్వారా ఏరియా ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూలుకు తీసుకెళ్లాలని వైద్యులు సూచించారు. త్రీటౌన్ ఎస్ఐ నాయక్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.


ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రియాజ్

ముగిసిన ఉపవాస దీక్షలు

మత గురువులను ఊరేగించిన జైనులు

ఆదోని టౌన్: చతుర్మాసం సందర్భంగా జైనులు పాటించే ఉపవాస దీక్షలు ఆదివారంతో ముగిసాయి. 45 రోజులుగా హంసాజీపేటలోని జైన్ మందిరంలో జైన్ మత గురువుల ఆధ్వర్యంలో వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. జైనులు 8 రోజుల పాటు కేవలం నీరు మాత్రమే తీసుకుంటూ చేపట్టిన ఉపవాస దీక్షలు ఆదివారంతో ముగిసాయి. ఈ సందర్భంగా జైన్ ప్రముఖ గురువులు పరమపూజ్య ఆచార్య కీర్తిప్రభ సురీశ్వర్‌జీ, మునిరాజ్ తప్‌ప్రభ విజయ్‌జీ, మునిరాజ్ సయ్యంప్రభ విజయ్‌జీలను జైన్ భక్తులు వీధులలో ఊరేగింపును నిర్వహించారు. కార్యక్రమంలో జైన్ సంఘం సభ్యులు వినోద్‌కుమార్ గాంధీ, దేవరాజ్‌ధోకా, లీలాచంద్, విజయ్‌గాంధీ, దిలీప్‌ధోకా పాల్గొన్నారు.


ఊరేగింపులో పాల్గొన్న జైన్ మత గురువులు

'కుమార్‌గౌడ్ మృతి బాధాకరం'



కుమార్‌గౌడ్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న వ్యాపారులు

ఆదోని టౌన్: వ్యాపారులందరికీ సుపరిచితుడైన కుమార్‌గౌడ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం ఎంతో బాధాకరమని గ్రౌండ్‌నట్ మర్చెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.శరణబసప్ప అన్నారు. ఆదివారం అసోసియేషన్ ఆధ్వర్యంలో సంతాప సభను నిర్వహించారు. కుమార్‌గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపార రంగంలో అందరికి ఆప్తుడుగా ఉంటూ తన సహాయ సహకారాలు అందించిన మంచి మిత్రుడిని కోల్పోవడం ఎంతో దురదృష్టకరమని అన్నారు. అటు వ్యాపార రంగంలో, ఇటు రాజకీయ రంగంలో అందరి మన్ననలు పొందుతూ అందరివాడుగా ఎదుగుతున్న సందర్భంలో ఆయన మృతి తీరనిలోటని అన్నారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి సన్నప్ప, కార్యవర్గ సభ్యులు అస్లాంబాషా, తాయప్ప, నిజామ్, రంగస్వామి, లక్ష్మన్న పాల్గొన్నారు.

'నేడు ఆలూరులో కుమార్‌గౌడ్ సంతాప సభ'

ఆలూరు: రాష్ట్ర అపెక్స్ కమిటీ సభ్యుడు కుమార్‌గౌడ్ సంతాప సభ సోమవారం వాసవి కల్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు జడ్పీటీసీ రాంభీంనాయుడు, టీడీపీ నాయకులు శేషగిరి, రామనాథ్‌యాదవ్, నర్సప్ప, నారాయణ, శివప్రసాద్‌శెట్టి కోరారు. ఆలూరు నియోజకవర్గంతో పాటు ఆదోని నుంచి కూడా భారీ ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివస్తారని తెలిపారు.

ఆస్పరిలో..

ఆలూరులో సోమవారం జరిగే కుమార్‌గౌడ్ సంతాప సభకు మండలం నుంచి తరలిరావాలని ఎంపీపీ రత్నమ్మ తెలిపారు. కార్యక్రమంలలో సొసైటీ డైరెక్టర్ కృష్ణాయాదవ్, మాజీ ఎంపీటీసీ మల్లికార్జున, నాయకులు తిమ్మన్న, గోవిందు పాల్గొన్నారు.

'వేదవతి ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి'

ఆలూరు: ఆలూరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు వేదవతి ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సీపీఎం జిల్లా నాయకుడు రమేష్‌కుమార్ డిమాండ్ చేశారు. సీపీఎం చేపట్టిన జీపుజాతా ఆదివారం ఆలూరుకు చేరుకుంది. అంబేద్కర్ సర్కిల్ వద్ద ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు నారాయణస్వామి, కృష్ణ, డీవైఎఫ్ఐ. రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

తహసీల్దార్ భవన నిర్మాణ స్థలం పరిశీలన

చిప్పగిరి: చిప్పగిరిలో తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణ స్థలాన్ని తహసీల్దార్ బాలగణేశయ్య, డిప్యూటీ తహసీల్దార్ వలిబాషా పరిశీలించారు. తహసీల్దార్ భవన నిర్మాణానికి చిప్పగిరి గ్రామానికి చెందిన వైకుంఠం సురేంద్ర, శ్రీనివాసులు 20సెంట్ల స్థలాన్ని ఉచితంగా ఇస్తామన్నారు. అందుకు తహసీల్దార్ బాలగణేశయ్య, డిప్యూటీ తహసీల్దార్ ప్రభుత్వ ఆస్పత్రి వెనుక వైకుంఠం సురేంద్రకు సంబంధించిన స్థలంలో 20 సెంట్ల స్థలాన్ని పరిశీలించారు.

గంగమ్మ ఒడికి గణనాథులు

డప్పులు, వాయిద్యాలతో వినాయక విగ్రహాల ఊరేగింపు

ఎల్లెల్సీ కాలువ, చెరువు, కుంటల్లో నిమజ్జనం చేసిన భక్తులు


చాగిలో నిమజ్జనానికి తరలుతున్న వినాయకుడు


నెట్టేకల్లులో..


హాలహర్విలో..


చిప్పగిరి మండలం దౌల్తాపురంలో..

ఆదోని: వినాయక నిమజ్జన కార్యక్రమం ఆదివారం వైభవంగా జరిగింది. ఉదయం నిమజ్జనానికి సిద్ధమైన గణనాథులకు ఆయా గ్రామాల్లోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని చాగి, నెట్టేకల్లు, పెద్దహరివాణం, పర్వతాపురం, నారాయణపురం, విరుపాపురం, మదిరె, చిన్నహరివాణం, సంతెకుడ్లూరు తదితర గ్రామాల్లో మూడు రోజుల పాటు పూజలు అందుకున్న గణనాథులకు పూజలు చేసిన అనంతరం నిమజ్జనానికి ఎల్లెల్సీ కాలువ, చెరువులకు తరలించారు. భక్తులు, యువత పెద్దసంఖ్యలో పాల్గొని ఆటపాటలతో చిందులేస్తూ సాగనంపారు.

రూ.21,500లు పలికిన వినాయకుడి లడ్డు

నెట్టేకల్లు గ్రామం వినాయకుడి దగ్గర ఉంచిన 21 కేజీల లడ్డూకు ఆదివారం వేలంపాట నిర్వహించారు. గ్రామానికి చెందిన గొల్ల మహేష్ యాదవ్ రూ.21,500లకు దక్కించుకున్నారు. వేలంపాటలో పోటీలో రూ. 21,500 పలకడం ఇదే ప్రథమం.

ఆలూరులో..

వినాయక నిమజ్జనం ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. పోలీసులు ముందస్తుగానే నిర్వాహకులకు కౌన్సెంగ్ ఇవ్వడంతో మధ్యాహ్నం నుంచే గణనాథులను నిమజ్జనానికి తరలించారు. యువకులు, పెద్దలు నిమజ్జన కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని నృత్యాలు చేశారు. వినాయకులను చూసేందుకు మహిళలు తరలి వచ్చారు. బాపురం ఎల్లెల్సీ కాల్వకు వినాయకులను తరలించారు. ఎస్ఐ ధనుంజయ్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. మొత్తం మండలంలో 125కు పైగా విగ్రహాలను నిమజ్జనం చేశారు.

హాలహర్విలో..

మండలంలో గణేశ్ నిమజ్జన కార్యక్రమాన్ని భక్తులు వైభవంగా నిర్వహించారు. ఆదివారం విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపు నిర్వహించారు. వర్షాలతో వాగులు, వంకలు కళకళలాడడం వల్ల గణేశ్ విగ్రహాలను గ్రామ సమీప వాగుల్లోనే నిమజ్జనం జరిపారు. ఆలూరు పట్టణం, హాలహర్వి, బాపురం గ్రామాల విగ్రహాలు మాత్రం ఎల్లెల్సీ కాల్వకు తరలించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హాలహర్వి ఎస్ఐ కృష్ణమూర్తి ప్రత్యేక నిఘా ఉంచి ఎల్లెల్సీ కాల్వ వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

చిప్పగిరిలో..

మండలంలోని ఆయా గ్రామాల్లో వినాయక నిమజ్జనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం వినాయకుడి విగ్రహాలకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. సాయంత్రం విగ్రహాలను ట్రాక్టర్లు, ఎద్దుల బండ్లు, ఆటోలపై ఉంచి గ్రామ వీధుల గుండా మంగళ వాయిద్యాలు, డ్రమ్స్ మధ్య టపాసులు పేల్చుతూ ఊరేగించారు. అనంతరం విగ్రహాలను కాల్వలు, బావులు, చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు.

ఆస్పరిలో..

మండలంలో ఆదివారం గణేశ్ నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్ర, శని, ఆది వారాల్లో నిత్య పూజలు చేసి సాయంత్రం వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. గ్రామాలకు దగ్గరలో ఉండే చెరువు, కుంటల్లో నిమజ్జనం చేశారు. చిన్నారులు, యువకులు, మహిళలు నిమజ్జనంలో పాల్గొని ఆనందం పంచుకున్నారు.

హొళగుంద(ఆలూరు రూరల్)లో..

మండలంలో చవితి సందర్భంగా శుక్రవారం ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాలను ఆదివారం సాయంత్రం నిమజ్జనం చేశారు. వాడవాడలా ప్రతిష్ఠిపించిన విగ్రహాలను మేళతాళాలు, డ్రమ్స్‌లతో భక్తుల ఆటపాటలతో భారీ ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. హొళగుందలో దేవమ్మవ్వ, దర్శినమూర్తి, భోగేశ్వర, నీలకంఠేశ్వర, పేటబసవేశ్వర, దిడ్డికాలనీ, జంగాలికాలనీ, ఎస్సీ కాలనీ, సిద్ధేశ్వర దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విగ్రహాలను గ్రామ సమీపంలో ప్రవహిస్తున్న తుంగభద్ర దిగువ కాల్వలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి నిమజ్జనం చేశారు. అలాగే మండలంలోని హెబ్బటం, గజ్జహల్లి, వందవాగిలి, హెబ్బటం, కోగిలతోట గ్రామాల్లో కూడా వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు.


ఆస్పరిలో వినాయక విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం


హొళగుందలో..




ఆలూరులో నిమజ్జనానికి తరలుతున్న వినాయకులు

లారీ ఢీకొని యువకుడికి తీవ్ర గాయాలు

ఆదోని: పట్టణంలోని బైపాస్ రోడ్డులో ఆదోని వైపు ద్విచక్ర వాహనంపై వస్తున్న రియాజ్ అనే వ్యక్తిని వెనక నుంచి అతివేగంగా వచ్చిన లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో రియాజ్ కింద పడి చేయి విరిగింది. స్థానికులు 108 ద్వారా ఏరియా ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూలుకు తీసుకెళ్లాలని వైద్యులు సూచించారు. త్రీటౌన్ ఎస్ఐ నాయక్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.


ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రియాజ్

ముగిసిన ఉపవాస దీక్షలు

మత గురువులను ఊరేగించిన జైనులు

ఆదోని టౌన్: చతుర్మాసం సందర్భంగా జైనులు పాటించే ఉపవాస దీక్షలు ఆదివారంతో ముగిసాయి. 45 రోజులుగా హంసాజీపేటలోని జైన్ మందిరంలో జైన్ మత గురువుల ఆధ్వర్యంలో వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. జైనులు 8 రోజుల పాటు కేవలం నీరు మాత్రమే తీసుకుంటూ చేపట్టిన ఉపవాస దీక్షలు ఆదివారంతో ముగిసాయి. ఈ సందర్భంగా జైన్ ప్రముఖ గురువులు పరమపూజ్య ఆచార్య కీర్తిప్రభ సురీశ్వర్‌జీ, మునిరాజ్ తప్‌ప్రభ విజయ్‌జీ, మునిరాజ్ సయ్యంప్రభ విజయ్‌జీలను జైన్ భక్తులు వీధులలో ఊరేగింపును నిర్వహించారు. కార్యక్రమంలో జైన్ సంఘం సభ్యులు వినోద్‌కుమార్ గాంధీ, దేవరాజ్‌ధోకా, లీలాచంద్, విజయ్‌గాంధీ, దిలీప్‌ధోకా పాల్గొన్నారు.


ఊరేగింపులో పాల్గొన్న జైన్ మత గురువులు

'పార్ట్ టైం అధ్యాపకులకు దరఖాస్తు చేసుకోండి'

శ్రీశైలంప్రాజెక్టు: సున్నిపెంటలోని గిరిజన గురుకుల జూ నియర్ కళాశాల(బాలురు)నందు పార్ట్ టైం అధ్యాప కులు గా పనిచేయుటకు అర్హత కలిగిన వారి నుంచి దర ఖాస్తు లు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సుధాక రరెడ్డి తెలిపారు. ఆదివారం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ శ్రీశైలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి జేవీ.మురళి ఆదేశాల మేరకు కళాశాలో ఈ విద్యాసంవత్సరానికి గాను పార్ట్ టైం అధ్యాపకులుగా పని చేసేందుకు కామర్స్ సబ్జెక్టులో ఎం.కాం, బీ.ఈడీ విద్యార్హతలు కలిగి, అసక్తి గల అభ్య ర్థులు 30వ తేదీ ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలలో ఉదయం 10గంటలకు నిర్వహించూ డెమోకు హాజరుకా వాలని తెలిపారు.

సున్నిపెంటలో పడకేసిన పారిశుధ్యం

- పట్టణంలో పేరుకుపోయిన చెత్త దిబ్బలు
- చెత్తను తొలగించే వాహనం కొరత
- మురికి కూపాలుగా చెత్తదిబ్బలు
- రోగాల బారిన పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు

సున్నిపెంటలో చెత్తదిబ్బలు పేరు కుపోతున్నాయి. చెత్తను తొల గించే సిబ్బంది ఉన్నా చెత్తను తీసుకెళ్లేందుకు వాహన సౌకర్యం లేదు. దీంతో దోమలు వృద్ధి చెంది ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ఇరిగేషన్ అధికారులు వాహనాలు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే ఇద్దరి చిన్నారులకు డెంగ్యూ వ్యాధి సోకినట్లు వైద్యులు నిర్ధారణ చేయడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

- శ్రీశైలం ప్రాజెక్టు





రోడ్డుపక్కనే..

సున్నిపెంటలో 32వేల జనాభా ఉంది. పట్టణంలో పరిపాల నంతా ఇరిగేషన్ ఆధీనంలో ఉంది. పట్టణంలో పారిశుధ్యం, చెత్త తొలగింపు తదితర పనులను సీనియర్ ఎంటమాల జిస్ట్ కమ్ శానిటేరియన్ అధికారులు నిర్వహిస్తున్నారు. అయితే కాలనీలో ప్రతిరోజు హెల్త్‌సిబ్బందిచే ప్రధాన కూడళ్ల వద్ద, పలు ఏరియాలలో చెత్తను తొలగి స్తారు. దాతల సహకారంతో ఉన్న రెండు రిక్షాల ద్వారా చెత్తను తీసుకెళ్లి అడవి ప్రాంతంలో వేస్తున్నారు. అయితే ఆయా కాలనీల వద్ద కాలనీ వాసులు చెత్తను వేస్తారు. రోజుకు కొంచెం కొంచెం చొప్పున చెత్తవేయ డం తో అవి చెత్తది బ్బలు మారి మురికి కూపాలుగా దర్శనమిస్తు న్నారు. అస లే వర్షాకాలం కావ డంతో వర్షాలకు చెత్త దిబ్బల వద్ద వర్షపు నీరు నిల్వఉండి దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. కాల నీలోని ఫైర్‌స్టేషన్‌కు ముందు, సులేమాన్‌సెంటర్, సోంటికాఫీ టీ కోట్టు వెనుక, ఫిల్టర్‌హౌస్ సెంటర్ వద్ద, వైజాగ్‌క్యాంప్, మటన్‌మార్కెట్ మసీదు వద్ద, ప్ర భుత్వ ఉన్నత పాఠశాల వద్ద చెత్తదిబ్బలు పేరుకుపోయాయి. ఆయా ప్రదేశాల వద్ద స్థానికులు చెత్తదిబ్బల నుంచి వచ్చే దుర్వాసనను భరించలేకపోతున్నారు. కొన్ని రోజులుగా తొలగించని చెత్తది బ్బల వలన దోమలు వ్యాప్తి చెందడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద పేకు పోయిన చెత్తదిబ్బ నుంచి కంపువెదజల్లుతుండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చెత్తను తొలగించేందుకు వాహనాన్ని ఏర్పాటు చేయాలని సీఅండ్‌బీ ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్‌కు హెల్త్ అధికారులు పలుమార్లు విన్నవించినా ఫలితం లేకుండా పొయింది. దీంతో చెత్తదిబ్బ లను తొలగించేందుకు హెల్త్ సిబ్బంది ఏమి చేయలేని పరిస్థితి. స్థానికుల సహకా రంతో ప్రైవేట్ ట్రాక్టర్ ద్వారా చెత్తను తొలగిస్తున్నా పూర్తిస్థాయిలో చెత్తను తొలగించ లేకపోతున్నారు. ఇప్పటికైనా ఇరి గేషన్ శాఖ అధికారులు స్పందించి చెత్తను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

దోమల బెడద అధికమైంది



ఇంటి పరిసరాల వద్దే చెత్త దిబ్బలు ఉన్నాయి. వర్షా కాలం కావడంతో దోమలు వ్యాప్తిచెందుతున్నాయి. ఆయా కాలనీలలో చెత్తలను తీసుకుళ్లకపోవడంతో దుర్వాసన వెదజల్లుతుంది. చెత్తదిబ్బలతో ప్రజలు అనా రోగ్యాల పాలవుతున్నారు. చెత్తను తొలగించాలని అధికారులను కోరినా పట్టించుకోవడం లేదు.

- పి.రహింఖాన్, స్థానికుడు



ఇళ్ల వద్దే పేరుక పోయిన చెత్త

ఆటో ఢీకొని ముగ్గురుకి తీవ్ర గాయాలు

కొత్తపల్లి: మండలంలోని దుద్యాల, కొత్తమాడుగుల గ్రామాల మధ్యలో శనివారం రాత్రి గుర్తు తెలియని ఓ ఆటో ఢీకొన్న సంఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలైనట్లు కొత్త పల్లి ఎస్ఐ శివశంకర్‌నాయక్ తెలిపారు. ఆత్మకూరుకు చెందిన షేక్ అలిబాషా, షయిన్‌షా, ఇర్ఫాన్‌ఖాన్ అను వ్యక్తులు మండలంలోని కొక్కెరంచ లో గౌండ పని ముగిం చుకుని శనివారం రాత్రి 10గంటలకు స్వగ్రామమైన ఆత్మకూ రుకు బైకుపై వస్తున్నారు. ఆత్మకూరు నుంచి కొత్తమాడు గుల వైపు వెళ్తున్న గుర్తు తెలియని ఆటో వారిని ఢీకొట్టింది. తీవ్ర గాయాలైన వారిని ఆసుపత్రికి తరలించారు. కేసు న మోదు చేసుకుని దర్యాప్తు సాగిస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

'మదర్ థెరిస్సాను ఆదర్శంగా తీసుకోవాలి'

శ్రీశైలంప్రాజెక్టు: మదర్‌థెరిస్సాను ప్రతి ఒక్క మహిళా ఆదర్శంగా తీసుకొని సమాజ సేవలో తమవంతు పాత్రను పోషించాలని మదర్‌థెరిస్సా మహిళా మండలి సర్వీస్ సొసై టీ అధ్యక్షురాలు దమయంతి తెలిపారు. ఆదివారం సున్ని పెంటలో మదర్‌థెరిస్సా జయంతి వేడుకలను మదర్‌థెరి స్సా మహిళా మండలి సర్వీస్ సొసైటీ అధ్యక్షురాలు దమ యంతి ఆధ్వర్యంలో ఆ కార్యాలయంలో ఘనంగా నిర్వహిం చారు. ముందుగా స్థానిక మహిళలు జయ, ఉమాగౌరీల చే తులమీదుగా మదర్‌థెరిస్సా చిత్రపటానికి జ్యోతిప్రజ్వలన చే సి, పూలమాలలు వేసి నివాళి సమర్పించారు. ఈ కార్యక్ర మంలో నారాయణమ్మ, జరినా, లక్ష్మీకుమారి, దివెనమ్మ తది తరులు పాల్గొన్నారు.

'ఉత్సవాలను ఆనందంగా జరుపుకోవాలి'

ఆత్మకూరు: వినాయక ఉత్సవాలను ప్రజలు ఆనందంగా జరు పుకోవాలని తహసీల్దార్ రాజశేఖరబాబు, ఆత్మకూరు సీఐ కృష్ణ య్య, మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు పేర్కొన్నారు. ఆదివారం ఆత్మకూరులో జరిగిన నిమజ్జన కార్యక్రమాన్ని పురస్కరించుకుని తహసీల్దార్ రాజశేఖరబాబు తన సొంత ఖర్చులతో 2వేల మంది భక్తులకు అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక తోటగేరిలోని గంగమ్మ ఆలయం ఎదుట నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయాశాఖల అధికారులు పాల్గొని భక్తులకు అల్పహార ప్రసాదాన్ని పంపిణీ చేశారు. అనంతరం గౌడ్‌సెంట ర్‌లో విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్రను ప్రారంభించారు. కాగా గౌడ్‌సెంటర్‌లో ఏర్పాటు చేసిన వేదిక వద్ద ఆత్మకూరు పట్టణ పురోహితులు గరుడాద్రి సత్యనారాయణ శర్మ వినాయక చవితి ఉత్సవ ప్రాముఖ్యతను, నిమజ్జన విశిష్ట తను వివరించారు. ఇదిలావుంటే ఉత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన వినాయక ఉత్సవ సమితి నిర్వా హకులు చిట్యాల రమణారెడ్డి, వాసుదేవరెడ్డి, బలరామ్‌నాయక్, కృష్ణ, సత్యనారాయణ, శ్రీధర్‌గుప్త తదితరులను అధికారులు అభినందించారు.

భారీగా పలికిన గణనాథుడి లడ్డూ వేలాలు: ఆత్మకూరు ప్రాంతంలో ఆదివారం నిర్వహించిన గణేష్ నిమజ్జన మహోత్సవంలో భాగంగా నిర్వహించిన గణనాథుడి లడ్డూవే లాలు ఈ ఏడాది భారీగా పలికాయి. పట్టణంలోని రెడ్డిగారివీధికి చెందిన గణనాథుడి లడ్డూను రూ.8వేలతో వెన్నా శ్రీధర్‌రెడ్డి దక్కించుకున్నారు. అదేవిధంగా తోటగేరి లడ్డూను రూ. 12వేలకు పాణ్యం నాగకిష్టయ్య దక్కించుకోగా, అర్బన్‌కాలనీ శివశక్తిగణేష్ నిర్వాహకులు ఏర్పాటు చేసిన గణనాథుడి లడ్డూ రూ.17116లకు ప లికింది. వేలం పాటలో దక్కించుకున్న లడ్డూ ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు.

783.30అడుగులకు చేరిన శ్రీశైలం డ్యాం నీటిమట్టం

శ్రీశైలంప్రాజెక్టు: నదిపరివాహక ప్రాంతాలలో కురుస్తున్న వర్షా లకు డ్యాం నీటిమట్టం పెరుగుతుంది. శ్రీశైలం డ్యాం నీటిమట్టం ఆదివారం సాయంత్రం 6గంటల సమయానికి 783.30అడుగులుగా జలాశయ నీటినిల్వాలు 21.6486టీఎంసీలుగా నమోదయ్యాయి. పగటి ఉష్ణోగ్రతలు గరిష్టంగా 28డిగ్రీలు, కనిష్టంగా 21డిగ్రీలుగా నమోదయ్యాయి. పగటి ఉష్ణోగ్రతల ప్రభావంతో జలాశయంలో 46క్యూసెక్కుల నీరు అవిరైంది.





పిండివంటలతో నైవేద్యం

గణపతికి 216రకాల పిండివంటలతో నైవేద్యం

శ్రీశైలంప్రాజెక్టు: వినాయక చవితి ఉత్సవా లను పురస్కరించుకొని సున్నిపెంటలోని మె యిన్‌బజార్ వద్ద లక్ష్మీగణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్ర హానికి ఆదివారం 216రకాల పిండివంటలతో నైవేద్యం సమర్పించారు. ఈ 216 రకాల నైవేద్యం సమర్పణ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొని, అనంతరం గణపతిని ద ర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. లక్ష్మీగణ పతి ఉత్సవ కమిటీ సభ్యులు సుంకు ప్రేమ్ కుమార్, టీ.సత్తిబాబు, ఎం.నాగార్జున, కా సుల పుల్లారావు, చెక్కా రఘునాథరావు, పేర్ల శ్రీనివాసరావు, బ్రదర్స్, మానేపల్లి సత్యనారా యణ, గోళ్ల శ్రీను, చల్లా కిషోర్, పి.నాగేశ్వర రావు, కె.శ్రీనివాసరావు, రాచమడుగు మహేష్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఘనంగా వినాయక నిమజ్జనం

ఆత్మకూరురూరల్: మండలంలోని పరిధిలోని కరివేన, నల్లకాల్వ, కురుకుంద, బాపనంతాపురం, వెంకటాపురం, శ్రీపతిరావుపేట, ఇందిరేశ్వరం, సిద్ధేపల్లి, ముష్టేపల్లి, వడ్లరామాపురం తదితర గ్రామాల్లో ఆదివారం వినాయక నిమజ్జన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని గణనాథులను గ్రామపురవీధుల గుండా ఊరేగించారు. ఎర్రగూడూరు వద్ద ఉన్న ఎస్ఆర్ఎంసీ కాల్వలో నిమజ్జనం చేయగా మరిన్ని గ్రామాల్లోని గణనాథులను ఆయా గ్రామాల చెరువుల్లో నిమజ్జనం చేపట్టారు. ఉత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు.

విఘ్నేశ్వరుడికి వీడ్కోలు

బై..బై.. గణేశా..

- ఆత్మకూరులో ప్రశాంతంగా ముగిసిన నిమజ్జనం
- శ్రీశైలం కుడి ప్రధానకాల్వలో వదిలిన భక్తులు
- భారీగా తరలివచ్చిన భక్తజనం

ఆత్మకూరు: ఆత్మకూరులో గణనాథుడికి ఆదివారం నిమజ్జనంగా ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సుమారు 35 వినాయక విగ్రహాలతో పాటు చుట్టు పక్కల గ్రామాలకు చెందిన గణనాథులకు నిమజ్జన వేడుక ప్రశాంతంగా జరిగింది. గణనాథుల విగ్రహాలను పాములపాడు మండలం శ్రీశైలం కుడి ప్రధాన కాల్వలో నిమజ్జనం చేశారు. కాగా ఆత్మకూరు ప్రాంతంలో ఏర్పాటైన వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణమంతా కాషాయపు జెండాలతో సుందరంగా తీర్చిదిద్దారు. నిమజ్జన మహోత్సవంలో భాగంగా అమ్మవారిశాల, లింగాయతీవీధి, గొల్లపేట, అంబాభవానీఆలయం, గాందీపా ర్కు, తోటగేరి, జెండారచ్చ వీధి, కప్పలకుంట, సాయిబాబానగర్, వెంకటేశ్వరస్వామి ఆలయం, వెంగళరెడ్డినగర్, అర్బన్‌కాలనీ, వీఆర్ఎస్పీరోడ్, ఏకలవ్యానగర్, కిషన్‌సింగ్‌వీధి, చిట్యాల వీధి తదితర కాలనీలకు చెందిన గణనాథులను నిర్ణయించిన క్రమసంఖ్య ప్రకారం ఊరేగింపు నిర్వహించారు. ఆయా కాలనీల్లో గణనాథులను డ్రమ్స్ మోతల నడుమ గ్రామోత్సవాన్ని కన్నుల పండుగగా జరిపారు. పెద్దబజార్, తోటగేరి, కప్పలకుంట, గౌడ్‌సెంటర్, కర్నూలు-గుంటూరు ప్రధాన రహదారి మీదుగా సాగిన ఉత్సవ క్రతువు అత్యంత కమనీయంగా సాగింది. ఆత్మకూరు సీఐ కృష్ణయ్య, ఎస్సైలు లోకేష్‌కుమార్, వెంకటసుబ్బయ్య, మహేశ్వరరెడ్డి, ఓబులేసులు త మ సిబ్బందితో కలిసి ఉత్సవంలో ఎలాంటి అపశృతులు చోటు చేసుకోకుండా గట్టిబందోబస్తు చర్యలు చేపట్టారు. క ర్నూలు నుంచి ప్రత్యేకంగా తీసుకొచ్చిన డ్రమ్స్‌వాయిద్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకలను తహసీల్దార్ రా జశేఖరబాబు, మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు దగ్గరుండి పర్యవేక్షించారు.

గణనాథులకు తప్పిన నీటి సమస్య

నిమజ్జనం జరిగే ముందురోజు వరకు గణనాథులను నిమజ్జనం చేసేందుకు ఎక్కడ అనుకూలమైన ప్రదేశం లభించలేదు. అయితే శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ఎట్టకేలకు శ్రీశైలం కుడిప్రధాన కాల్వలో 8అడుగులకు పైగా నీటినిల్వలు చేరడంతో నిమజ్జనం ప్రశాంతంగా సాగింది.



నిమజ్జనాన్ని తిలకించేందుకు విచ్చేసిన భక్తులు



భారీ వర్షంతో శ్రీశైలం కుడి ప్రధాన కాల్వలో పెరిగిన జలాలు

కొత్తపల్లి మండలంలో...



నిమజ్జనానికి ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు

కొత్తపల్లి: మండలంలోని కొత్తపల్లి, శివపురం, గువ్వలకుంట్ల, వీరాపురం, నందికుంట, బావాపురం, సింగరాజుపల్లి, ముసలిమడుగు, ఎర్రమఠం, పాతమాడుగుల, లింగాపురం, కొక్కెరంచ తదితర గ్రామాల్లో కొలువైన గణనాధులను ఆయా గ్రామాల ప్రజలు ఆదివారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఉదయం 10గంటల నుంచి ఆయా గ్రామాల గణనాధులను పురోహితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ పురవీధుల గుండా భాజాభజంత్రీలు, తప్పెట్లతో గణనాధులను ఊరేగించారు. కాగా ఆదివారం నందికుంట, బావాపురం గణనాధులను పాములపాడు మండలంలోని ఎర్రగూడూరు వద్ద ఉన్న ఎస్ఆర్ఎంసీ కాల్వలో నిమజ్జనం చేశారు. అలాగే నల్లమల సమీపంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణనాధులను సంగమేశ్వరంలోని నదీజలాల్లో నిమజ్జనం చేయగా, మరిన్ని గ్రామాల్లోని విగ్రహాలను ఆయా గ్రామాల చెరువులు, వ్యవసాయ బావుల్లో నిమజ్జనం గావించారు. ఎస్సై శివశంకరనాయక్ ఆధ్వర్యంలో ఉత్సవంలో ఎలాంటి అపశృతులు చోటు చేసుకోకుండా బందోబస్తు చర్యలు చేపట్టారు.



వినాయక నిమజ్జనం చేసేందుకు విచ్చేసిన చిన్నారి

పాములపాడు: మండలంలోని వేంపెంట, భానుముక్కల, వాడాల, మద్దూరు, కృష్ణానగర్, చెలిమిల్ల, లింగాల, జూటూరు, మిట్టకందాల, బుద్దానగర్, రుద్రవరం, కృష్ణరావుపేట, తుమ్మలూరు, ఇస్కాల తదితర గ్రామాల్లో 50 గణనాథులను ఎస్సార్బీసీ కాల్వ, నిప్పులవాగు, శ్రీశైలం కుడిగట్టు ప్రధాన కాల్వలో నిమజ్జనం చేశారు. ఆత్మకూరు సీఐ కృష్ణయ్య, ఎస్ఐలు సుధాకర్‌రెడ్డి, ఓబులేసు, లోకేష్, వెంకటసుబ్బయ్యలు బందోబస్తు చర్యలు చేపట్టారు, ఆత్మ కూరు, పాములపాడు, కొత్తపల్లి మండలాల తహసీల్దార్లు రాజశేఖరబాబు, నాగేంద్రరావు, రామ కృష్ణుడులు నిమజ్జన కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. భానుముక్కల గ్రామంలో టీడీపీ నాయకులు బండ్లమూరి వెం కటేశ్వరరావు, హనుమంతరాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన గణనాథుని ల డ్డూ వేలంపాటలో బండ్లమూరి రమేష్ రూ.25వేలకు లడ్డూను దక్కించు కున్నారు.

మతసామరస్యానికి ప్రతీక :

మండల కేంద్రమైన పాములపాడులో రామాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయక మంటపం వద్ద నిర్వహించిన లడ్డూ వేలం పాటలో గ్రామానికి చెందిన నబిసా అనే యువకుడు లడ్డూను దక్కించుకుని మతసామరస్యానికి ప్రతీకగా నిలిచారు.

వెలుగోడు మండలంలో...



వాయిద్యాలతో సందడి చేస్తున్న దృశ్యం

వెలుగోడు: వెలుగోడు పట్టణంతోపాటు చుట్టూ పక్కల గ్రామాల్లో వినాయక చవితిని పురస్కరించుకుని ప్రతిష్ఠించిన సుమారు 47గణనాథుల విగ్రహాలను ఆదివారం నిమజ్జనం చేశారు. పట్టణంలో వెలసిన 28విగ్రహాలను వాయిద్యాల న డుమ, బాణాసంచాలతో ఊరేగించి గాలేరు నదిలో నిమజ్జనం చేశారు. నిమజ్జనం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది భారీ బందోబస్తు నిర్వహించారు.

భారీగా లడ్డూ వేలం పాటలు :

పట్టణంలోని సీపీనగర్ కాలనీలో గణనాధులతో లడ్డూ వేలం పాటలను నిర్వహించగా వడ్డె వెంకటేశ్వర్లు రూ.22వేలకు దక్కించుకోగా, అలాగే పెద్ద మ్మగుడి వద్ద వెంకటశివుడు వేలం పాటల్లో గణనాధుల లడ్డూను రూ.35 వేలకు, తెలుగుపేటలో తెలుగు గోవింద రూ.25వేలకు, అమ్మవారిశాల వద్ద త్రిపుర రైస్‌మిల్ యాజమాన్యం రూ.17500లకు గణనాధుల లడ్డూను వేలం పాటలోదక్కించుకున్నారు.



ఆత్మకూరులో ఊరేగింపు..



విచిత్ర వేషధారణతో ఆకట్టుకున్న యువకుడు



ఊరేగింపును ప్రారంభిస్తున్న అధికారులు

అఫ్లియేషన్ రుసుము తగ్గింపు పట్ల హర్షం

బనగానపల్లె: ప్రైవేటు ఇంజనీరు కళాశాలలకు సంబంధించి అఫ్లియేషన్ రుసుమును రాష్ట్ర విద్యాశాఖామంత్రి గంటా శ్రీనివాస రావు తగ్గిస్తూ నిర్ణయం తీసుకోవడం పట్ల ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు జూనియర్ కళాశాలల జిల్లా అధ్యక్షుడు సురేష్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం హరిహర జూనియర్ కళాశాలలో ఆయనమాట్లాడుతూ 2016-17 సంవత్సరానికి సంబంధించి ప్రైవేటు కళాశాలల అఫ్లియేషన్ రుసుమును 300 శాతం నుంచి 50 శాతానికి తగ్గించినట్లు విద్యాశాఖామంత్రి ఆమోదం తెలిపారన్నారు. అలాగే కాకినాడలో జరిగిన ప్రైవేటు కళాశాల మీటింగ్ సమావేశంలో ఈ నెల 31వ తేదీ లోగా ఎలాంటి ఫైన్ లేకుండా అఫ్లియేషన్ ఫీజు చెల్లించవచ్చునని ఆయన తెలిపారు.

వన్యప్రాణులకు రక్షణేది?

- కొలిమిగుండ్ల మండలంలో మృత్యువాత పడుతున్న వైనం
- రక్షణ చర్యలు చేపట్టని అటవీశాఖాధికారులు

కొలిమిగుండ్ల: వన్యప్రాణుల సంరక్షణ గాలికొదిలేశారు. అరుదైన ప్రాణులు మృత్యువాతపడుతున్నా పట్టించుకోని దుస్థితి.

మండలంలో కొండలు అధికంగా ఉన్నాయి. అవుకు మండలం ఎర్రమల కొండలు ఈ మండలంలో ఉన్నాయి. అనంతపురం, కడప జిల్లాలను కలుపుతూ కొలిమిగుండ్లలో కొండలు, చిట్టడువులు ఉన్నాయి. అబ్దుల్లాపురం, ఉమ్మాయిపల్లె, ఎర్రగుడి, తిమ్మనాయునిపేట, బి ఉప్పలూరు, బి తాడిపత్రి, గొర్విమానుపల్లె, పెట్నికోట, మీర్జాపురం, కోటపాడు, లక్షుంపల్లె, ఇటిక్యాల గ్రామాల పరిధిలో కొండలు ఉన్నాయి.

అధికంగా వన్యప్రాణులు

మండలంలో జింకలు, అడవి పందులు, నక్షత్ర తాబేళ్లు, నెమళ్లు అధికంగా ఉన్నాయి. జింకలు సుమారు 1000కి పైబడి ఉన్నాయి.

మృతువాత పడుతున్న జింకలు

జింకలు రాత్రి వేళ రోడ్డు దాటుతూ మృత్యువాత పడుతున్నాయి. కుక్కలు వాటిపై దాడి చేస్తుండడంతో ప్రాణాలు కోల్పోతున్నాయి. అబ్దుల్లాపురం పరిధిలో తాటి చెట్లను కొందరు స్వార్థపరులు నరికేస్తుండడతో నెమళ్లు అంతరించిపోతున్నాయి. గతంలో సుమారు 200కు పైబడి నెమళ్ల ప్రస్తుతం 20 నుంచి 30 లోపు ఉన్నాయి.



వాహనం ఢీ కొట్టడంతో చనిపోయిన జింక (ఫైల్)



అటవీశాఖాధికారికి జింక పిల్లను అప్పగిస్తున్న పోలీసులు (ఫైల్)



కుక్కల దాడిలో మృతి చెందిన జింక

వన్యప్రాణుల రక్షణకు చర్యలు కరవు:

అటవీశాఖ అధికారులు వన్యప్రాణుల సంరక్షణకు చర్యలు తీసుకోవడం లేదు. జింకలు దొరికినపుడు గొర్రెల కాపరులు వాటిని స్థానిక పోలీసుల సహకారంతో అటవీశాఖాధికారులకు అప్పగిస్తున్నారు. చనిపోయిన జింకలను ఖననం చేస్తున్నారే తప్పా జింకలు, నెమళ్ల సంరక్షణకు చర్యలు చేపట్టడం లేదని జంతు ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

'భవన నిర్మాణ కార్మికులకు పింఛన్ మంజూరు చేయాలి'



సమావేశంలో మాట్లాడుతున్న చిన్న రెహమాన్

బేతంచెర్ల: 55 సంవత్సరాలు పూర్తి చేసుకున్న భవన నిర్మాణ కార్మికులకు నెలకు రూ.3వేలు పింఛన్ మంజూరు చేయాలని ఏపీ భవన నిర్మాణ కార్మిక జిల్లా అధ్యక్షుడు చిన్న రెహమాన్ డిమాండ్ చేశారు. మండలంలోని సిమెంట్‌నగర్‌లో సంఘం అధ్యక్షుడు సూర్యచంద్రబాబు అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

నూతన కార్యవర్గం ఏర్పాటు

సిమెంట్‌నగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడిగా శ్యామేలు, అధ్యక్షుడిగా ప్రభ, ఉపాధ్యక్షుడిగా ఇమ్మానుయేలు, ప్రధాన కార్యదర్శిగా సూర్యచంద్రబాబు, సహాయ కార్యదర్శిగా వెంకటరాముడు, కోశాధికారిగా శంకర్, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఎస్టీయూ ఆధ్వర్యంలో కంటి వైద్యశిబిరం



కంటి పరీక్ష నిర్వహిస్తున్న వైద్యులు

బేతంచెర్ల: నంద్యాల శాంతిరాం ఆస్పత్రి సౌజన్యంతో ఎస్టీయూ మండల ఉపాధ్యాయ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో కంటివైద్య శిబిరం నిర్వహించారు. శాంతిరాం ఆస్పత్రి కంటి వైద్యులు శశి 54 మందికి కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. 14 మందికి ఆపరేషన్లు అవసరమని చెప్పారు. శిబిరంలో ఎస్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఆజాంబేగ్, మండల అధ్యక్ష, కార్యదర్శులు శివకుమార స్వామి, లతీఫ్, వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

మండలంలో భారీ వర్షం



దద్దనాల ప్రాజెక్టులో చేరిన వర్షపునీరు

బనగానపల్లె: మండలంలో గత రెండు రోజులుగా భారీ వర్షం కురవడంతో ప్రజలు, రైతులు ఊపిరి పీల్చుకున్నారు. జూన్‌లో వర్షం తప్పా జూలై, ఆగస్టులో పెద్దగా వర్షాలు కురవలేదు. శుక్ర, శని వారాల్లో మండలంలో భారీ వర్షపాతం నమోదయ్యింది. మండలంలో శుక్రవారం 63.4 ఎంఎం, శనివారం 9.6 ఎంఎం వర్షపాతం నమోదు అయ్యింది. దద్దనాల ప్రాజెక్టుకు సుమారు 7 అడుగుల వరకు నీరు చేరింది. పత్తి, కంది తదితర పంటలకు ఈ వర్షం ఊపిరిపోసింది.

అవుకులో 50.2 మిల్లీమీటర్ల వర్షపాతం

అవుకు: మండలంలో శనివారం రాత్రి కురిసిన వర్షపాతం 50.2 మిల్లీమీటర్లుగా నమోదు అయింది. రిజర్వాయరులో స్వల్పంగా నీటిమట్టం పెరిగి 0.58 టీఎంలకు చేరుకుంది. పంటలను సాగు చేసుకొనేందుకు ఈ వర్షం చాలా ఉపయోగపడుతుందని రైతులు పేర్కొంటున్నారు. ఇప్పటికే సాగు అయిన మిరప, మినుము, పత్తి, కంది పంటలకు ఈ వర్షం జీవం పోసినట్లు అవుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం 15.2 మిల్లీమీటర్లు వర్షం, శనివారం 50.2 మిల్లీమీటర్ల వర్షపాతం పడడంతో భూగర్భజలాలు పెరిగి బోర్ల కింద కూడా పంటలను సాగు చేసుకొనేందుకు రైతులు సిద్ధం అవుతున్నారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



స్పిల్ వే గేట్ల వద్ద స్వల్పంగా పెరిగిన నీటి మట్టం

24 గంటల పీహెచ్‌సీలో అందుబాటులో లేని వైద్యులు



ఖాళీగా ఉన్న వైద్యుడి కుర్చీ

బేతంచెర్ల: బేతంచెర్లలోని 24 గంటల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండడం లేదు. ఇక్కడ నలుగురు వైద్యులు డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ శ్రీలక్ష్మి (జనరల్), డాక్టర్ రజనీ (డెంటల్), డాక్టర్ సిరాజ్ అహ్మద్ (యునాని) విధులు నిర్వహిస్తున్నారు. వీరిలో ఏ ఒక్కరూ ఆదివారం డ్యూటీకి రాలేదు. స్టాఫ్ నర్సు త్రివేణి మాత్రమే విధుల్లో ఉన్నారు. తాను ఇచ్చిన మాత్రలే తీసుకొనివెళ్లాలని చెప్పడంతో రోగులు వెనుదిరిగారు. గతంలో ఇదే ఆస్పత్రిలో వైద్యులు, సిబ్బంది సకాలంలో చికిత్స చేయకపోవడంతో కొందరు మృత్యువాత పడ్డ ఘటనలను జిల్లా వైద్య ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారి పట్ల ఏ చర్య తీసుకోకపోవడంతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఇకనైనా బేతంచెర్ల 24 గంటల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించేలా చూడాలని రోగులు కోరుతున్నారు.

'స్వయం పోషక స్వతంత్ర పాఠశాల చట్టాన్ని అమలు చేయరాదు'

బనగానపల్లె: స్వయం పోషక స్వతంత్ర్య పాఠశాల చట్టం 2017 చట్టాన్ని అమలు చేయరాదని యూటీఎఫ్ మండల అధ్యక్షుడు సత్యప్రకాష్, ప్రధాన కార్యదర్శి దస్తగిరి కోరారు. ఆదివారం యూటీఎఫ్ స్వయం పోషక స్వతంత్ర్య పాఠశాల చట్టంపై బనగానపల్లె యూటీఎఫ్ కార్యాలయంలో చర్చావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జూలై మొదటి వారంలో విద్యాశాఖ వెబ్‌సైట్ లో ప్రజాభిప్రాయం కోసం స్వతంత్ర్య పాఠశాల చట్టం 2017పై ముసాయిదా బిల్లును పెట్టారన్నారు. ఈ చట్టం విద్యాహక్కు చట్టానికి విరుద్ధమన్నారు. ఈ చట్టం వలన విద్యావ్యాపారం చట్టబద్దమవుతుందన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలు చేస్తున్న తప్పుడు పద్ధతులకు ఆమోద ముద్ర వేసినట్లు అవుతుందన్నారు. ఈ చట్టం వలన ప్రభుత్వ పాఠశాలలు కనుమరుగు అవుతాయన్నారు. ఈ చట్టం అమలయితే యాజమాన్యమే ఫీజులు నిర్ణయిస్తుందని, యూనిఫాం, బూట్లు, ప్రైవేటు స్కూళ్లలోనే కొనాలని నిబంధన చేస్తారన్నారు. ఈ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల గౌరవాధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, ఆర్థిక కార్యదర్శి సతీష్, సహ అధ్యక్షుడు సుధాకర్, గౌరవ సలహాదారుడు శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి ప్రతాప్, విజయకుమార్, రంగన్న, గోపాల్, మద్దిలేటి, జయప్రకాష్, మనోహర్ పాల్గొన్నారు.

గణనాథులకు పూజలు

బేతంచెర్ల: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందారెడ్డి ఘన విజయం సాధించాలని బేతంచెర్ల పట్టణంలో గణనాథులకు సైకిల్‌పై పర్యటిస్తూ రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు కాకర్ల తిరుమలేష్ చౌదరి ఆదివారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలేష్ చౌదరి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నంద్యాల అభివృద్ధికి కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. నంద్యాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజలు టీడీపీపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయక భూమా బ్రహ్మానందారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గణనాథులకు ప్రత్యేక పూజలు చేశామన్నారు.

ఘనంగా గణనాథుల నిమజ్జనం


నందవరంలో నిమజ్జనానికి తరలివెళ్తున్న గణేశుడు

బనగానపల్లె రూరల్: మండలంలో వినాయక నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలో దాదాపు 54 విగ్రహాలను ఏర్పాటుచేశారు. యనకండ్లలో 12, పలుకూరులో 10, నందవరంలో 7, టంగుటూరులో 4 విగ్రహాలను ఆదివారం నిమజ్జనం చేశారు. నిమజ్జనం సందర్భంగా ఉదయం గణనాథుడికి పూజలు నిర్వహించి మధ్యాహ్నం ఆయా గ్రామాల్లో ప్రజలకు అన్నదానం చేశారు. అనంతరం విగ్రహాలను ట్రాక్టర్లలో నిమజ్జనానికి తరలించారు. గ్రామాల్లో అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్ఐ రాకేష్, నందివర్గం ఎస్ఐ హనుమంతరెడ్డి బందోబస్తు ఏర్పాటు చేశారు.

బేతంచెర్ల మండలంలో..

బేతంచెర్లలో సుమారు 45 విగ్రహాలను ఏర్పాటు చేశారు. వివిధ రూపాల్లో కొలువుదీరిన గణనాథులను భక్తులు దర్శించుకుంటున్నారు.

నిమజ్జనోత్సవాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలి: సీఐ


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ తిరుపాలు

బేతంచెర్ల: బేతంచెర్లలో సోమవారం నిర్వహించే గణేష్ నిమజ్జనోత్సవాన్ని గణేష్ ఉత్సవ మండలి నిర్వాహకులు ప్రశాంతంగా నిర్వహించాలని, అల్లర్లు సృష్టిస్తే చర్యలు తప్పవని సీఐ కంబగిరి రాముడు, ఎస్ఐ తిరుపాలు హెచ్చరించారు. స్థానిక అమ్మవారిశాలలో ఆదివారం సాయంత్రం గణేష్ ఉత్సవ మండలి నిర్వాహకులతో వారు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిమజ్జనానికి నిర్వాహకులు ఎలాంటి ఆర్భాటాలు చేయవద్దన్నారు. సమావేశంలో కృష్ణమూర్తి, గోపాల్, శ్రీధర్‌రెడ్డి, పుల్లారెడ్డి, వెంకటరమణ, నాగేశ్వర రెడ్డి, ఆయా గణేష్ ఉత్సవ మండలి నిర్వాహకులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ప్రశాంతంగా నిమజ్జనం

బేతంచెర్ల: బేతంచెర్ల మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం, సీతారామాపురం, బుగ్గానిపల్లె, సిమెంట్‌నగర్ తదితర గ్రామాల్లో గణేష్ నిమజ్జనం కార్యక్రమం ఆదివారం ప్రశాంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో గణేష్ విగ్రహాలను మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించి ఆయా గ్రామాల సమీపంలోని బావుల్లో, కుంటల్లో గణేష్ నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బేతంచెర్ల సీఐ కంబగిరి రాముడు ఆధ్వర్యంలో ఎస్ఐ తిరుపాలు, జీఎండీ బాషాలు గ్రామాల్లో గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు.


రంగాపురంలో గణేష్ ఊరేగింపు

కొలిమిగుండ్ల మండలంలో...

కొలిమిగుండ్ల: మండలంలో గణేష్ నిమజ్జనం ఆదివారం నిర్వహించారు. కొలిమిగుండ్లలో కోటవీధి, శాంతినగర్, పెద్దమ్మ వీధి, శివాలయం, తేరుమిద్దె, డాక్టర్ రామసుబ్బారెడ్డి వీధిలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలకు 3 రోజుల పాటు పూజలు చేసి ఊరేగింపు నిర్వహించారు. కోటవీధిలో ఆటల పోటీల్లో గెలుపొందిన పిల్లలకు సాయినాథ్ మినరల్స్ అధినేత పేరం బయ్యపురెడ్డి బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పేరం సత్యనారాయణ రెడ్డి, నాగేశ్వర రెడ్డి, నందకిశోర్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, ఎంపీపీ రామాంజనేయులు, డాక్టర్ కిరణ్‌కుమార్, ఆదిరెడ్డి, డాక్టర్ మల్లికార్జున రెడ్డి, ఎర్రబోతుల వెంకటరెడ్డి, సర్పంచు నాగరాజు, రవికుమార్ పాల్గొన్నారు.

కోవెలకుంట్ల మండలంలో..


నిమజ్జనం చేస్తున్న భక్తులు

కోవెలకుంట్ల: కోవెలకుంట్ల పట్టణం, గ్రామాల్లో ఆదివారం గణేష్ నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. విగ్రహాలను ట్రాక్టర్లపై నిమజ్జనానికి తరలించారు. విగ్రహాల ముందు డప్పుల వాయిద్యానికి యువకులు చిందులు వేస్తూ విగ్రహాలను కుందూనదికి తరలించారు. సీఐ శ్రీనివాస రెడ్డి, తహసీల్దారు రామచంద్రారెడ్డి నిమజ్జనం జరిగే చోట గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్ఐలు మంజునాథ్, శ్రీధర్, మధుసూదన్‌లతో పాటు పోలీసులు పర్యవేక్షించారు.

నిమజ్జనం వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న గణేష్ ఉత్సవ కమిటీ కార్యాధ్యక్షుడు మాధవరెడ్డి

బనగానపల్లె: సోమవారం నిర్వహించే గణేష్ నిమజ్జనోత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని పట్టణ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు డి వెంకటసుబ్బయ్య, కార్యాధ్యక్షుడు లాయర్ మాధవరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో గణేష్ ఉత్సవ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ పట్టణంలో మొత్తం 51 గణేష్ విగ్రహాలను ఏర్పాటుచేశామని, అధికారికంగా 37, అనధికారికంగా మరో 14 విగ్రహాలు ఉన్నాయన్నారు. సోమవారం ఉదయం 10 గంటలకు విగ్రహాలను నిమజ్జనానికి తరలించాలని, సాయంత్రం 3 గంటల లోపు పట్టణంలోని విగ్రహాలను బనగానపల్లె నుంచి కుందూనదికి తరలించాలని కోరారు. ప్రతి విగ్రహానికి 5 మంది సభ్యులను నియమించామని, వారు ఊరేగింపును పర్యవేక్షించాలన్నారు. ఉత్సవాల్లో మద్యం తాగరాదని కోరారు. టంగుటూరు పెద్దమ్మ గుడి వద్ద భోజన వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. రాయపాడు సమీపంలోని కుందూనదిలో విగ్రహాలను నిమజ్జనం చేయనున్నట్లు తెలిపారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా గత ఈతగాళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ కార్యదర్శి నాగమల్లారెడ్డి, కోశాధికారి వెంకటరామిరెడ్డి, ఉపాధ్యక్షుడు నాగముని, జగన్నాథరెడ్డి, సూరి, రామిరెడ్డి పాల్గొన్నారు.

మహిళలకు పోటీలు


పోటీల్లో పాల్గొన్న మహిళలు

బనగానపల్లె: వినాయక చవితి సందర్భంగా పట్టణంలోని వివిధ కాలనీల్లో మహిళలకు ప్రత్యేక పోటీలు నిర్వహించి ఆదివారం బహుమతులు అందజేశారు. పెండేకంటినగర్‌లో యాగంటిరెడ్డి, కృష్ణవేణి ఆధ్వర్యంలో నిర్వహించిన వంటల పోటీల్లో ప్రథమ బహుమతి లక్ష్మీదేవి, ద్వితీయ బహుమతి మంజుల, తృతీయ బహుమతి సుమాంజలి అందుకున్నారు. ఫ్యాషన్ షో కార్యక్రమంలో సహస్ర లక్ష్మీ, సుప్రీత్,ప్రణతి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందుకున్నారు. అంత్యాక్షరి పోటీలు అందరిని ఆకట్టుకున్నాయి. స్టార్ మహిళ పోటీలు విశేషంగా ఆకట్టుకున్నాయి. పాల్గొన్న మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందించారు. అలాగే కరీంబాగ్‌లోని గణేష్ మండపం వద్ద నిర్వహించిన ముగ్గుల పోటీల్లో లక్ష్మీతులశమ్మకు ప్రథమ బహుమతి, సుప్రియకు ద్వితీయ, మౌనికకు తృతీయ బహుమతి అందించారు. ఈ పోటీల్లో 27 మంది పాల్గొన్నారు. కార్యక్రమంలో నందిపైపుల డిస్ట్రిబ్యూటర్ రామచంద్రారెడ్డి, లాయర్‌బాబు, జమ్మిరెడి పాల్గొన్నారు.

అవుకు మండలంలో..


అవుకు రిజర్వాయరులో గణనాథుడి నిమజ్జనం

అవుకు: మండలంలోని ఆదివారం 60 వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలివెళ్లడంతో వాడవాడలా సందడి కన్పించింది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మధ్యాహ్నం 12 గంటల నుంచే నిమజ్జనానికి విగ్రహాలను తరలించే ఏర్పాట్లను నిర్వాహకులు చేస్తున్నారు. ట్రాక్టర్లలో గణపతి విగ్రహాలను ప్రధాన వీధుల గుండా ఊరేగిస్తూ నిమజ్జనం కార్యక్రమానికి తరలివెళ్లారు. చెర్లోపల్లె గ్రామంలో లడ్డూ వేలాన్ని నిర్వహించారు. స్థానిక గ్రామానికి చెందిన శీలం గురుప్రసాద్ రూ.18వేలకు వేలంలో గణపతి లడ్డూను దక్కించుకున్నారు. రిజర్వాయరు వద్ద క్రమపద్ధతిలో విగ్రహలను నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు చల్లా రాజశేఖర రెడ్డి, మాజీ సర్పంచు చల్లా విజయభాస్కర్ రెడ్డి, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ చల్లా రఘునాథ్ రెడ్డి, పట్టణ ఉప సర్పంచు రవీంద్రనాథ్ రెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాస రెడ్డి, జయచంద్రారెడ్డి, సీఐ మధుసూదన గౌడ్, మద్దిలేటి గౌడ్ పాల్గొన్నారు.

సంజామల మండలంలో..

సంజామల: మండలంలో గణనాథుల నిమజ్జనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో 30వినాయక విగ్రహాలను కొలువు తీర్చారు. గ్రామాల్లో కొలువు దీరిన పార్వతీ తనయుడికి 3 రోజుల పాటు విశేష అలంకరణతో ప్రత్యేక పూజలు చేశారు. వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఆయా గ్రామాల్లో వినాయక నిమజ్జనాన్ని అత్యంత వైభవంగా జరుపుకున్నారు. సంజామలలోని పెండేకంటినగర్, తోట వీధి, పోలీస్‌స్టేషన్ పక్కన కొలువుదీర్చిన గణనాథులను నిమజ్జనం చేశారు. గ్రామంలో వినాయక విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి స్థానిక పాలేరువాగులో నిమజ్జనం చేశారు.

తాగుబోతు వీరంగం

వెల్దుర్తి: పట్టణంలో ఆదివారం తాగుబోతు వీరంగం సృష్టించాడు. రోడ్డుపై అడ్డంగా పడుకొని వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగించారు. జనాలపై రాళ్లు విసిరాడు. పట్టణానికి చెందిన కిట్టు అనే తప్పతాగి మొదట పట్టణంలోని పోలీసుస్టేషన్ ఎదుట బండలను పగులగొట్టారు. తర్వాత రోడ్డుపై పడుకొని వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలిగించారు.

డోన్ సినిమాలు

రాజా : జయ జానకినాయక
శ్రీరామ : వివేకం
రాఘవేంద్ర: వివిపీ-2
శ్రీనివాస : ఫిదా

గణేశుడికి సెలవు..

●డోన్‌లో ఘనంగా నిమజ్జనం ●అబ్బిరెడ్డిపల్లె చెరువులో విగ్రహాల నిమజ్జనం


నిమజ్జనానికి తరలుతున్న వినాయక విగ్రహాలు


చెరువులో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేస్తున్న దృశ్యం


నిమజ్జన వేడుకలు ప్రారంభిస్తున్న దృశ్యం

డోన్: దండాలయ్యా.. ఉండ్రాలయ్యా.. బోలో గణేష్ మహారాజ్‌కు జై.. వెళ్లి రావయ్యా.. ఓ బొజ్జ గణపయ్యా అంటూ భక్తులు వేడుకున్నారు. పట్టణంలో వినాయక నిమజ్జన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంతోపాటు గ్రామాల్లోనూ 300లకు పైగా విగ్రహాలను ఏర్పాటు చేశారు. భక్తి, శ్రద్ధలతో ప్రజలు మూడురోజులపాటు వినాయక విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని అమ్మవారిశాల వీధిలో ఏర్పాటు చేసిన విగ్రహానికి మున్సిపల్ ఛైర్‌పర్సన్ కోట్రికె గాయత్రిదేవి, డీఎస్పీ బాబాఫకృద్దీన్, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కోట్రికె ఫణిరాజ్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కోట్రికె వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సి.యం.శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్, డీఎస్పీ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉదయం 11గంటల నుంచే పట్టణంలో నిమజ్జన కార్యక్రమ సందడి మొదలైంది. యువకులు, చిన్నారులు, మహిళలు సైతం నిమజ్జనంలో తరించారు. డప్పు వాయిద్యాల నడుమ రంగులు చల్లుకుంటూ యువకులు సందడి చేశారు. పలు కాలనీల్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అజంత హోటల్ వీధిలో ఏర్పాటు చేసిన విగ్రహం దగ్గర లడ్డును వేలం పాటలో బాలు రూ.35వేలకు దక్కించుకున్నారు. వినాయక విగ్రహాలను అబ్బిరెడ్డిపల్లె చెరువులో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్రేన్ సాయంతో నిమజ్జనం చేశారు.

పోలీసుల గట్టి బందోబస్తు:

నిమజ్జన వేడుకల్లో ఎలాంటి సంఘటనలు జరుగకుండా పట్టణంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. డోన్ డీఎస్పీ బాబాఫకృద్దీన్ ఆధ్వర్యంలో సీఐ శ్రీనివాసులు పర్యవేక్షణలో ఉదయం నుంచే విగ్రహాలను నిమజ్జనానికి తరలించే కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణ ఎస్ఐ శ్రీనివాసులు, జయశేఖర్‌గౌడ్, రూరల్ ఎస్ఐ రామసుబ్బయ్య నిమజ్జన కార్యక్రమాన్ని వీధుల్లో పర్యవేక్షిస్తూ విగ్రహాలను తరలించారు.

డోన్(రూరల్): మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల నిమజ్జనం ఆదివారం మధ్యాహ్నం ప్రశాంతంగా ముగిసింది. మండలంలోని చిన్నమల్కాపురం, కొత్తపల్లి, ఎర్రగుంట్ల, దేవరబండ, జగదుర్తి, కొచ్చెర్వు, వెంకటాపురం, వెంకటనాయునిపల్లె, ఉడుములపాడు తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను సమీప చెరువుల్లో, కుంటల్లో నిమజ్జనం చేశారు. డోన్ రూరల్ ఎస్ఐ రామసుబ్బయ్య ఆధ్వర్యంలో పోలీసులు నిమజ్జన కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

కొనసాగుతున్న వినాయక చవితి వేడుకలు

వెల్దుర్తి: వెల్దుర్తి పట్టణంలో వినాయక చవితి వేడుకలు కొనసాగుతున్నాయి. పట్టణంలోని 2వవార్డులో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. దీంతో పట్టణంలోని ప్రజలు మట్టి వినాయకుడికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. అదే విధంగా మండలంలో ఆదివారం వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. పట్టణంలోని ఏర్పాటు చేసిన సోమవారం నిమజ్జనానికి తరలివెళ్లనున్నాయి.

వెల్దుర్తి: వెల్దుర్తి పట్టణంలో సోమవారం నిర్వహించే వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎస్ఐ ఖాజావలి తెలిపారు.

నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి

ఆదివారం విగ్రహాలను నిమజ్జనం చేసే పట్టణంలోని ఆయా ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ ఉదయం 12గంటల లోపు నిమజ్జనానికి బయలుదేరుతాయన్నారు. ఊరేగింపు తర్వాత వీరన్నగట్టు చెరువులో నిమజ్జనం చేయడం జరుగుతుందన్నారు. ఊరేగింపులో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని చర్య లు తీసుకుంటున్నామన్నారు.


నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

'ఆర్యవైశ్యులు ఐక్యత చాటాలి'

ప్యాపిలి: ఆర్యవైశ్యులు ఐక్యత చాటాలని రాష్ట్ర ఆవోపా సంఘం అధ్యక్షుడు పువ్వాడ చంద్రశేఖర్, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు జయంతి వెంకటేశ్వర్లు అన్నారు. మండల ఆవోపా సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారులుగా బి.సి.విజయ్‌కుమార్, చిన్నసుంకయ్య, జితేంద్రకుమార్‌లు ఇటీవల కర్నూలులో జరిగిన ఆర్యవైశ్య సంఘం సమావేశంలో ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం స్థానిక కన్యకాపరమేశ్వరి ఆలయంలో నిర్వహించిన ప్రమాణస్వీకార కార్యక్రమానికి రాష్ట్ర నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్, జయంతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు వ్యాపారాలకే పరిమితం కాకుండా రాజకీయాల్లో కూడా రాణించాలన్నారు. అలాగే మండలంలో సేవా కార్యక్రమాలు కూడా చేపట్టాలన్నారు. అనంతరం రాష్ట్ర ఆవోపా అధ్యక్షుడు ఎన్నికైన ఆవోపా సంఘం నాయకులు, సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆవోపా అధ్యక్షుడు తల్లం సత్యనారాయణ, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు సర్వేశ్వరప్రసాద్, కార్యదర్శి రత్నప్రసాద్, డోన్ ఆవోపా సంఘం అధ్యక్షుడు మాకం క్రిష్ణకిషోర్, నాయకులు రాజానారాయణమూర్తి, గురుప్రసాద్, ఎన్. ఎల్.మధు, ధనుంజయ, నయకంటి రవి, జొన్నలగడ్డ హరి, బాలచంద్రగుప్తా, శ్రీరంగనాథ్, బైసాని సురేష్ పాల్గొన్నారు.


ఆవోపా సంఘం నాయకులతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న దృశ్యం

'ఇక తిరుగుబాటు ఉద్యమాలు'

డోన్(రూరల్): ప్రభుత్వంపై తిరుగుబాటు ఉద్యమాలు చేసి కార్మికులకు అండగా ఉంటామని ఏ ఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుంకయ్య, సీపీఐ పట్టణ కార్యదర్శి నక్కిశ్రీకాంత్, ఏపీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి సురేంద్ర అన్నారు. ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో పెయింటర్స్ వర్కర్స్ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం ఇతర పథకాలకు మళ్లిస్తే సహించమన్నారు. అనంతరం పెయింటర్స్ యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షునిగా లక్ష్మినారాయణ, అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ప్రకాష్, చిన్నా, సుంకన్న, తిరుమలేష్, కార్యదర్శిగా విజయ్‌కుమార్, సహాయ కార్యదర్శులుగా కుమార్, రాజులను ఎన్నుకున్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సుంకయ్య

'నిరసన దీక్షను జయప్రదం చేయండి'

డోన్(రూరల్): నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 29వతేదీన చేపట్టిన నిరసన దీక్షను జయప్రదం చేయాలని ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ మౌలాలి, జిల్లా కార్యదర్శులు రమణ, ఇక్బాల్, శ్రీనివాసులు కోరారు. ఆదివారం డోన్ పట్టణంలోని ఎస్టీయూ ప్రాంతీయ కార్యాలయంలో నిరసన దీక్షకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్నే అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎస్టీయూ అధ్యక్ష, కార్యదర్శులు మద్దిలేటి, జానకిరామ్, నాయకులు రాంప్రసాద్, కుమార్‌పెద్దయ్య, రామ్మూర్తి, షేక్షావలి, భాస్కర్, వెంకటేశ్వర్లు, పరమేష్, కిరణ్‌కుమార్, లక్ష్మిరెడ్డి పాల్గొన్నారు.


కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

నంద్యాల ఫలితంపై డోన్‌లోనూ ఉత్కంఠ

డోన్: నంద్యాల ఉప ఎన్నిక ఫలితంపై డోన్ నియోజకవర్గంలోనూ సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. విజయం ఏ పార్టీని వరిస్తుందోనన్న దానిపై అందరిలోనూ ఆసక్తి నెలకొంది. నంద్యాల ఉప ఎన్నిక ఫలితాలు సోమవారం వెలువడనున్నాయి. దీంతో ఉప ఎన్నిక ఫలితం ప్రధాన పార్టీలపై తీవ్ర ప్రభావం చూపనుండటంతో.. విజయంపై ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే టీడీపీ, వైసీపీ నాయకులు భారీ స్థాయిలో బెట్టింగ్‌లు కూడా పెట్టారు. రూ.కోట్లలోనే బెట్టింగ్‌లు నడిచాయి. ఏ పార్టీ గెలుస్తుందన్న దానిపై బెట్టింగ్‌రాయుళ్లలోనూ ఆందోళన రేకెత్తిస్తోంది. ఆదివారం ఎక్కడ చూసినా పట్టణంలో నంద్యాల ఉప ఎన్నికపై చర్చ కనిపించింది. పల్లెలోనూ ఉప ఎన్నిక గెలుపుపైనే చర్చ కొనసాగింది.

ఫ్యామిలీ కౌన్సెలింగ్‌లో 16 జంటలు రాజీ

కర్నూలు: స్థానిక మహిళా పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన ఫ్యామిలీ కౌన్సెలింగ్‌లో 16 జంటలు రాజీ అయ్యారు. డీఎస్పీ వెంకటాద్రి ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ సభ్యులు డాక్టర్ పాపయ్య గుప్త, ఇందుమతి, నాగశేషయ్య, సైకాలజిస్ట్ లెనిన్‌బాబు, సత్యనారాయణరావు, ఎస్ఐలు చంద్ర, పీరయ్య యాదవ్ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సెలింగ్‌కు 29 జంటలు హాజరుకాగా, 16 జంటలు రాజీ అయ్యాయి. మిగతా 10 జంటలకు వచ్చే వారం కౌన్సెలింగ్ రావాలని, మిగిలిన 3 జంటలు కోర్టుకు వెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు.

గణనాథుడికి ప్రత్యేక పూజలు



గణేశుడికి పూజలు చేస్తున్నమాజీ మంత్రి కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి



వినాయకుడికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి

నగరంలోని వివిధ ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాలకు మూడో రోజు ఆదివారం ఘనంగా పూజలు నిర్వహించారు. వివిధ మంటపాల వద్ద ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి, మాజీ కేంద్ర మంత్రి కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

కర్నూలు(కార్పొరేషన్): నగరంలో వినాయకచవితి వేడుకలు ప్రశాంతంగా, సంతోషంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి కోరారు. ఆదివారం నగరంలోని రాంబొట్ల దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాధాకృష్ణ టాకీస్, నాలుగు రస్తాల ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను సందర్శించి పూజలు నిర్వహించారు. నగరంలోని టెలీకాంనగర్, మాధవీనగర్, శ్రీనగర్ కాలనీ, బీ.క్యాంప్, డాక్టర్స్ కాలనీల్లో ఏర్పాటు చేసిన భారీ వినాయక విగ్రహాలకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మాజీ కేంద్ర మంత్రి కోట్ల సూర్య ప్రకాశ్‌రెడ్డి పూజలు

కర్నూలు(కల్చరల్): బాలాజీ నగర్ కోట్ల విజయభాస్కర్ రెడ్డి (న్యూ పోస్టల్ కాలనీ)లో శ్రీసాయి వినాయక ఉత్సవ సమితి ఏర్పాటు చేసిన గణేశ్ విగ్రహ మంటపం వద్ద మాజీ కేంద్ర మంత్రి కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ సమితి ప్రతినిధులు బిర్రు ప్రతాపరెడ్డి, వీహెచ్‌పీ రాష్ట్ర కార్యాధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డి, నగర అధ్యక్షుడు డాక్టర్ అమరసింహారెడ్డి, నాయకులు టి.ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

పాతనగరంలో తొలిపూజలు అందుకునే వివేకానంద యువజన సంఘం విగ్రహం వద్ద కర్నూలు ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి ఆదివారం పూజలు నిర్వహించారు. విగ్రహ ఏర్పాట్లపై ప్రతినిధులతో చర్చించారు. ఈ సందర్భంగా యువజన సంఘం ప్రతినిధులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో యువజన సంఘం ప్రతినిధులు విఠల్‌రావు, బాలాజీరావు, సుబ్బారావు, వెంకోబారావు, భాస్కర్, అప్పి, సాయి చక్రి, అశోక్‌రావు, మధుకిరణ్, సుమన్, మల్లిరావు, లోకేశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు. అలాగే పాతనగరంలోని కుమ్మరివీధి బాలాంజనేయ స్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ విగ్రహానికి ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి ఆదివారం పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా 3 వేల మందికి అన్నదానం చేశారు. నగర శివారులోని విజ్ఞాన పీఠం అనాథ బాలురకు మధ్యాహ్న భోజనాన్ని అందజేశారు.

ప్రతిభా పోటీలకు విశేష స్పందన

గణేశ్ మహోత్సవ కేంద్ర సమితి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక బుధవారపేటలోని కేశవ మోమోరియల్ ఉన్నత పాఠశాల్లో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన పోటీలకు విశేష స్పందన లభించింది. పాఠశాల స్థాయి విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఈ పోటీల్లో వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొని ఆయా అంశాల్లో పోటీపడ్డారు. 'చైనా వస్తువులను బహిష్కరించాల్సిన ఆవశ్యకత - స్వదేశీ వస్తువుల వినియోగం, దేశాభివృద్ధి' అనే అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, 'పర్యావరణ పరిరక్షణ' అనే అంశంపై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. పోటీలను గణేశ్ మహోత్సవ కేంద్ర సమితి నగర కార్యాధ్యక్షుడు కె.కృష్ణన్న, ఉత్సవ ప్రతినిధులు డాక్టర్ కొట్టె చెన్నయ్య, కాళింగి నరసింహవర్మ పరిశీలించారు. విజేతలకు నిమజ్జనోత్సవాల్లో భాగంగా వినాయక ఘాట్ వద్ద ఏర్పాటు చేసే సాంస్కృతిక ప్రదర్శనల వేదికపై ముఖ్య అతిథుల ద్వారా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు.

వినాయకునికి ప్రత్యేక పూజలు

కర్నూలు(న్యూసిటీ): కొత్తపేటలోని అభయ గణపతి సేన ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన నరసింహ అవతారంలో ఉన్న గణనాథుడికి చిన్నారులు పూజలు నిర్వహించారు. అదే విధంగా పాతకంట్రోలు రూం సమీపంలోని ఇండోర్ స్టేడియం వద్ద ఏర్పాటు చేసిన గణనాథుడికి కమిటీ బృందం పూజలు నిర్వహించారు. కొన్ని ప్రాంతాల్లో మూడో రోజునే వినాయకుడిని నిమజ్జనం చేశారు.

పటాలంలో అన్నదానం

కర్నూలు: ఏపీఎస్పీ రెండో బెటాలియన్‌లో వినాయక చవితి సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి బెటాలియన్ కమాండెంట్ సామ్యూల్ జాన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మరియదాన్ ఆశ్రమానికి, అరక్షిత శిశు మందిర్ ఆశ్రమానికి రక్షిత అంధుల ఆశ్రమంలో ఉన్న అంధులకు సబ్బులు, పేస్టులు, టవళ్లు, ఫలహారాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ మూర్తి, ఆర్ఐలు రామకృష్ణయ్య, నరసింహులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పోటీలు

కర్నూలు(రాజ్‌విహార్): నగరంలో కేశవ మెమోరియల్ పాఠశాలలో ఆదివారం వినాయక చవితి పండుగ సందర్భంగా గణేష్ మహోత్సవ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో వక్తృత్వ పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా సమితి కార్యదర్శులు కే.కిష్టన్న సందడి సుధాకర్, డాక్టర్ చెన్నయ్య మాట్లాడారు. విద్యార్థులకు 'చైనా వస్తువులు బహిష్కరణ, భారతీయ వస్తువుల వినియోగం'పై వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనంలో పోటీలు నిర్వహించారు.

శనివారం నిమజ్జన కార్యక్రమంలో బహుమతులు అందజేస్తామన్నా రు. కార్యక్రమంలో మాకం నాగరాజు, గుర్రప్ప, నరసింహవర్మ, రంగస్వామి, శివప్రసాద్ పాల్గొన్నారు.





కొత్తపేటలో గణనాథుడికి పూజలు చేస్తున్న చిన్నారులు, వ్యాసరచన పోటీలను పరిశీలిస్తున్న కృష్ణన్న

నిమజ్జనోత్సవ నిర్వహణపై ఆందోళన వద్దు

- కేసీ నీటి కోసం రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేనితో చర్చించాం
- జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపాలి
- గణేశ్ మహోత్సవ కేంద్ర సమితి జిల్లా కార్యాధ్యక్షుడు కపిలేశ్వరయ్య



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న కపిలేశ్వరయ్య

కర్నూలు (కల్చరల్): సెప్టెంబర్ 2న కర్నూలులో జరిగే గణేశ్ నిమజ్జనోత్సవానికి కేసీకి నీటి విడుదలపై రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుతో చర్చించామని, నీరు విడుదల చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని గణేశ్ మహోత్సవ కేంద్ర సమితి జిల్లా కార్యాధ్యక్షుడు కె. కపిలేశ్వరయ్య తెలిపారు. ఆదివారం స్థానిక వినాయక ఘాట్ వినాయక మందిరంలోని గణేశ్ మహోత్సవ కేంద్ర సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిమజ్జనోత్సవాల నిర్వహణపై గణేశ్ ఉత్సవ మండళ్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఇప్పటికే వరుణుడు కరుణించి జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురిపిస్తున్నాడని చెప్పారు. జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా ముందుకు వచ్చి, కేసీకి నీటి విడుదలపై చొరవ చూపాలని కోరారు.

సంస్కృతి ప్రతిబింబించేలా ఉత్సవం సాగాలి...

హిందూ సంస్కృతి ప్రతిబింబించేలా ఉత్సవం సాగాలని, యువకులు మద్యానికి దూరంగా ఉంటూ, పరస్పర సహకారం, సేవా భావంతో వేడుకలు నిర్వహించాలన్నారు. ఇతరులపై రంగులు చల్లడం, వేడుకకు సంబంధం లేని వారిని ఇబ్బంది పెట్టడం తగదని అన్నారు.

మతసామరస్యానికి ప్రతీకగా...

గత మూడేళ్లుగా కర్నూలులో నిమజ్జనోత్సవం రోజునే బక్రీద్ పండుగ రావడం ఒక విశేషంగా నిలుస్తోంది. ఇది మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని కపిలేశ్వరయ్య చెప్పారు. నగరంలో ఒకే రోజున నిర్వహించే బక్రీద్, గణేశ్ నిమజ్జనోత్సవాలను సమష్టిగా విజయవంతం చేస్తూ, దేశంలోనే కర్నూలు నగరాన్ని ఆదర్శంగా, మతసామరస్యానికి ప్రతీకగా నిలుపుదామని పిలుపునిచ్చారు.

చైనా వస్తువులకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం...

గణేశ్ మహోత్సవ కేంద్ర సమితి నగర కార్యాధ్యక్షుడు కృష్ణన్న మాట్లాడుతూ 'చైనా వస్తువులను బహిష్కరిద్దాం... స్వదేశీ వస్తువులనే వాడుదాం' అనే నినాదం ఉత్సవాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలోనే సమితి చైనా వస్తువులకు వ్యతిరేకంగా ప్రతిభా పోటీలు నిర్వహించామని చెప్పారు. సమావేశంలో సమితి జిల్లా సమన్వయ కార్యదర్శి డాక్టర్ ఎం. నాగఫణిశాస్త్రి, ప్రధాన కార్యదర్శి బి. బాలసుబ్రహ్మణ్యం, కోశాధికారి సందడి సుధాకర్, నగర ప్రధాన కార్యదర్శి రంగస్వామి, ఇతర ప్రతినిధులు సందడి మహేశ్, జి.ఎస్. నాగరాజు, హరీష్‌బాబు, ప్రాణేశ్ పాల్గొన్నారు.



పర్యావరణ సమతుల్యాన్ని పరిరక్షిద్దాం

● ఏపీఎస్ ఐడీసీ ఛైర్మన్ కేఈ ప్రభాకర్ ● స్ఫూర్తిదాయకంగా సాగిన జాతీయ స్థాయి సాంస్కృతిక పోటీలు



పొగాకు ఉత్పత్తుల వాడకం నిషేధంపై విడుదల చేస్తున్న పోస్టర్

కర్నూలు (కల్చరల్): వేగవంతంగా మారిపోతున్న పర్యావరణ సమతుల్యానికి పరిరక్షిద్దామని, అందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని ఏపీఎస్ ఐడీసీ ఛైర్మన్ కేఈ ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక కృష్ణనగర్ రైల్వేగేటు సమీపంలోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాలులో ఎస్వీ సుబ్బారెడ్డి ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 17వ జాతీయ స్థాయి సాంస్కృతిక పోటీల్లో భాగంగా సామాజిక సమస్యలపై నృత్యరూపకాలు, పాటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కేఈ ప్రభాకర్ పొగాకు ఉత్పత్తులపై కలిగే అనర్థాలను తెలియజేసేపోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ వాతావరణ కాలుష్యం వల్లే ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడుతున్నాయని చెప్పారు. భూగర్భంలో మట్టిలో కరిగిపోని పదార్థాలు చేరిపోతున్న తరుణంలో భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్వీ సుబ్బారెడ్డి ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, కర్నూలు ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజాన్ని సాధించడంలో ముందుండాలని, ధూమపానంతోపాటు పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని కోరారు. అవయవ దానాలపై అవగాహన పెంచుకొని ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ బాలమద్దయ్య, వ్యక్తిత్వ వికాస నిపుణుడు డాక్టర్ ఎస్.జయారెడ్డి, ఎస్వీ సుబ్బారెడ్డి ఫౌండేషన్ సంస్థ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాస్, గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ శంకర శర్మ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాషా వికాస ఉద్యమ సంస్థ రాష్ట్ర కార్యదర్శి జేఎస్ఆర్‌కే శర్మ, సిల్వర్‌జూబ్లీ కళాశాల తెలుగు శాఖ విభాగాధిపతి డాక్టర్ విజయకుమార్, టీడీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు పార్వతి, కార్యదర్శి సుశీల, టీడీపీ సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు పి.హనుమంతరాయ చౌదరి, నైస్ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యవర్గ సభ్యురాలు రాయపాటి నాగలక్ష్మి, సాహితీవేత్త ఎలమర్తి రమణయ్య, గజల్స్ గాయకుడు మహ్మద్ మియా తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సమస్యలపై ఏర్పాటు చేసిన ఈ పోటీల్లో వివిధ అంశాలను వివరిస్తూ నిర్వహించిన నృత్య రూపకాలు, పాటలు ఆకట్టుకున్నాయి.

బీసీ హాస్టల్‌లో ఐజీ శ్రమదానం



విద్యార్థులతో కలిసి శ్రమదానం చేస్తున్న ఐజీ మహమ్మద్ ఇక్బాల్

కర్నూలు: బీ.క్యాంప్‌లోని బీసీ హాస్టల్ లోవిద్యార్థులతో కలిసి రాయలసీమ రేంజ్ ఐజీ మహమ్మద్ ఇక్బాల్ శ్రమదానం చేశారు. హాస్టల్ ఆవరణలో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. అనంతరం కాసేపు విద్యార్థులతో గడిపారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో బాగా చదువుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని తెలిపారు. ఐజీ విద్యార్థులతో కలిసి శ్రమదానం చేసిన ప్రాంతం క్రీడాప్రాంగణంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

'యునాని వైద్యుల రక్షణ, హక్కులను పరిరక్షించండి'

కర్నూలు(స్పోర్ట్స్): జిల్లాలో యునాని వైద్యుల రక్షణ హక్కులను పరిరక్షించాలని ఏపీ యునాని డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ జుబైర్, కార్యదర్శి డాక్టర్ డబ్ల్యూఎం సర్ఫరాజ్ నవాబ్ అన్నారు. ఆదివారం నగరంలోని డాక్టర్ అబ్దుల్ హక్ యునాని మెడికల్ కళాశాలలో జిల్లా యునాని వైద్యుల సమావేశం జరిగింది. సమావేశంలో కార్యదర్శి డాక్టర్ సర్ఫరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ యునాని వైద్యశాలను కర్నూలులో ఏర్పాటు చేయాలని, యునాని ఔషదాలను స్థాపించాలని తెలిపారు. సమావేశంలో డాక్టర్ ఎఫ్ఎండీ జుబేర్, డాక్టర్ ఎగ్బాల్ హుస్సేన్, డాక్టర్ నవీన్‌కుమార్, డాక్టర్ అబ్దుల్ మాధీన్, డాక్టర్ ఎం.దిల్‌వర్ భేగ్, ఫజుల్ రహ్మాన్, డాక్టర్ జలాలుద్దీన్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

ఓర్వకల్లు: మండలంలోని చింతలపల్లె గ్రామానికి చెందిన శంకర్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి ఆదివారం గ్రామంలో జరిగిన వినాయక నిమజ్జనంలో ఉత్సాహంగా పాల్గొని ద్విచక్రవాహనంపై కర్నూలుకు వెళ్తుండగా గ్రామ సమీపాన కుక్క అడ్డం రావడంతో ప్రమాదవశాత్తు కిందపడింది.

ఈ ప్రమాదంలోడగా ద్విచక్రవాహనంపై వెళ్తున్న శంకర్‌రెడ్డికి తీవ్ర గాయాలు కాగా, మహేశ్వరరెడ్డికి స్వల్ప గాయాలయ్యాయి. వీరిని 108 వాహనంలో కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చంద్రబాబు నాయుడు తెలిపారు.

క్రీడాదుస్తుల పంపిణీ

కర్నూలు(స్పోర్ట్స్): వచ్చేనెల 1-3వ తేదీ వరకు ఒంగోలులో జరిగే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలకు పాల్గొనే జిల్లా జట్లకు ఆదివారం క్రీడాదుస్తుల కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా జిల్లా సాఫ్ట్‌బాల్ సంఘం అధ్యక్షులు గంగాధర్‌గౌడ్ హాజరై దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిభ కలిగిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేయడం విశేషమన్నారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటాలన్నారు. ఈ నెల 28వ తేదీ కోచింగ్ క్యాంప్ నిర్వహిస్తున్నామని జిల్లా కార్యదర్శి టీ.గంగాధర్ తెలిపారు. కార్యక్రమంలో పీఈటీలు సుబాని, కళ్యాణ్, ప్రతాప్, మంజుల, నాగేష్, కోచ్ విజయ్, పర్వేజ్, డేవిడ్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఆర్టీసీ ఏఎన్ఎల్ పార్శల్ సేవలు

కర్నూలు(రూరల్): రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో కొన్నేళ్ళపాటు కొనసాగిన ఏఎన్ఎల్ పార్శిల్ సర్వీసు సేవలు శనివారం నాటికి కుదుర్చుకున్న అగ్రిమెంట్ ఒప్పందం ముగిసిందని కర్నూలు ఇన్‌చార్జి రీజినల్ మేనేజర్ టి.శ్రీనివాసులు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 22 ప్రాంతాలలో ఆర్టీసీ అనుబంధంగా నడుస్తున్నా ఏఎన్ఎల్ పార్శల్ సేవలను రద్దుచేశామన్నారు. అలాంటి చోట్ల ఆదివారం నుంచి ఏపీఎస్ఆర్‌టీసీ పార్శల్ అండ్ లగేజ్ సర్వీసు సేవలు కొనసాగిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఇక నుంచి ఆర్టీసీకి ఏఎన్ఎల్ పార్శల్ ఉండదని పూర్తిస్థాయిలో ఆర్టీసీ పార్శల్ సర్వీసు సేవలు ద్వారా వినియోగదారులక అందిస్తామని ఆర్ఎం సూచించారు. కావున జిల్లాలో ఉన్న ప్రయాణికులు, పార్శల్ వినియోగదారులు గమనించాలని ఆయన కోరారు.

'పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత'



సందీప్‌కు అభినందిస్తున్న టీజీ భరత్

కర్నూలు(స్పోర్ట్స్): పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, అందుకు సందీప్‌ను ఆదర్శంగా తీసుకోవాలని టీజీబీ యూత్ అధ్యక్షుడు టీజీ భరత్ అన్నారు. దేశవ్యాప్తంగా 15 వేల కిలోమీటర్లు సైకిల్ యాత్ర లక్ష్యంగా పెట్టుకున్న హైదరాబాద్ వాసి సందీప్ ఆదివారం కర్నూలు నగరం చేరుకున్నారు. ఈ సందర్భంగా టీజీబీ యూత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో యువ పారిశ్రామికవేత్త టీజీ భరత్ సందీప్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ 15వేల కిలోమీటర్లు సైకిల్ యాత్ర చేస్తున్న సందీప్ అందరికీ ఆదర్శమన్నారు. డీజిల్, పెట్రోల్‌తో నడిచే వాహనాల వినియోగం తగ్గించాలన్నారు. టీజీబీ యూత్ ఆధ్వర్యంలో ఇటీవల నగరంలో సైక్లోథాన్ సైకిల్ యాత్రను నిర్వహించామన్నారు. అనంతరం సైకిల్ యాత్రికుడు సందీప్ తన యాత్రలో భాగంగా ఇప్పటివరకు 13,478 కిలోమీటర్లు పూర్తయిందన్నారు. మరో 1600 కిలోమీటర్లు పూర్తి చేసి తన లక్ష్యం పూర్తవుతుందని, గిన్నిస్ బుక్ రికార్డ్ సాధిస్తానని అన్నారు.

రేపటి నుంచి అంతర్జాతీయ రగ్బీ కోచ్‌లతో శిక్షణ

కర్నూలు(స్పోర్ట్స్): ఇంగ్లాండ్, వేల్స్, స్కాట్‌లాండ్, ఆస్ట్రేలియా దేశాలకు చెందిన ప్రపంచ స్థాయి విదేశీ శిక్షకులు కర్నూలు నగరానికి మంగళవారం రానున్నారు. వీరితో పాటు ఐదుగురు జాతీయ స్థాయి శిక్షకులు, నగరానికి చెందిన 20 మంది సీనియర్ క్రీడాకారులు జిల్లాలో విద్యార్థులకు రగ్బీ క్రీడ అవగాహన కల్పిస్తారు. 5 రోజుల ప్రణాళికలో భాగంగా 10 వేల మంది విద్యార్థులను లక్ష్యంగా ఎంచుకుని విదేశీ కోచ్‌లు శిక్షణ ఇవ్వనున్నారు. నగరంలోని ఇండస్, రిడ్జ్, నంద్యాల ఎస్‌డీఆర్ మైదానంలో శిక్షణకు ఎంచుకున్నారు. టీజీ వెంకటేశ్ ఆర్థికసాయంతో రగ్బీ కృషి చేస్తున్నామని, కార్యదర్శి తెలిపారు. రాష్ట్రంలో 9 జిల్లాలో రగ్బీ ఆదరణ ఉందని ఆయన తెలపారు. రాష్ట్ర క్రీడాపాధికారి సంస్థ, ఇండియన్ రగ్బీ అసోసియేషన్/ సహకారం మెండుగా ఉందన్నారు.

'నీట్, జేఈఈ మెయిన్స్ పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయాలి'

కర్నూలు(ఎడ్యుకేషన్): కర్నూలు నగరంలో నీట్, జేఈఈ మెయిన్స్ పరీక్ష కేంద్రం ఏర్పాటుకు కృషి చేయాలని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డికి నీట్, జేఈఈ మెయిన్స్ పరీక్ష కేంద్ర సాధన కమిటీ ఆదివారం వినతి పత్రం అందజేసింది. ఈ సందర్భంగా కమిటీ గౌరవ సలహాదారు కే.చెన్నయ్య, ముఖ్య సలహాదారుడు పి.లింగేశ్వరరెడ్డి మాట్లాడుతూ కర్నూలులో కేంద్రం ఏర్పాటు చేయడంలో విద్యార్థులకు ఉపయుక్తంగా ఉందన్నారు. ఇందుకు సంబంధించిన వైసీపీ జిల్లా అధ్యక్షుడు గౌరు చరితారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.నరసింహ, ఉపాధ్యక్షుడు ప్రసాద్ శర్మ, ఎల్లాగౌడు పాల్గొన్నారు.

కోల్స్ చర్చిలో ఘనంగా యువజన ఆదివారం

కర్నూలు(కల్చరల్): కోల్స్ సెంటీనియల్ తెలుగు బాప్టిస్టు చర్చిలో 52వ యువజన ఆదివారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చర్చి యువజన విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి దైవసందేశం బ్రదర్ కే.చేతన్‌ప్రమోద్ అందజేశారు. ఈ సందర్భంగా చేతన్ ప్రమోద్ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ యువత దైవభక్తిని అలవర్చుకొని క్షమ, దయాగుణం, సోదర ప్రేమ కలిగి ఉండాలని సూచించారు. రెవ. ఆర్పీ సజీవన్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో చర్చి యూత్ డైరెక్టర్లు ఈకే రేచల్ ఫటర్స్, వీ. నరేష్ యువత కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బైబిల్ పఠనాన్ని బి.వినయ్, ఏ.ఉమ, పి.జాన్ నిర్వహించారు. కార్యక్రమంలో చర్చి యూత్ అధ్యక్ష కార్యదర్శులు నిఖిల్ మనోజ్, రోహిత్ షభుయేల్, ఎథేల్‌గ్రేస్, మోహన్, ఆకాష్, చర్చి పాస్టర్ రెవ. ఆర్ ఫాస్కల్ ప్రకాష్, అధ్యక్ష కార్యదర్శులు అబ్రహం లింకన్, అనిల్‌నాథ్ పాల్గొన్నారు.

నవ్యాంధ్ర జీర్ణకోశ వ్యాధుల సంఘం ఏర్పాటు

కర్నూలు(హాస్పిటల్): రాష్ట్ర విభజన తర్వాత నవ్యాంధ్ర గ్యాస్ట్రో ఎంట్రాలజీ సంఘం ఏర్పాటైంది. ఆదివారం నగరంలోని సూరజ్ గ్రాండ్ హోటల్‌లో జరిగిన వైద్య విజ్ఞాన సదస్సు జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రముక గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు, ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంట్రాలజి ఛైర్మన్ పద్మశ్రీ డాక్టర్ నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ పెద్ద పేగు, చిన్న పేగులో ఉన్న కణుతులను ఆపరేషన్ లేకుండా ఎండోస్కోపి ద్వారా తొలగించే పద్ధతిని వివరించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన నవ్యాంధ్ర ఇండియన్ సొసైటీ ఆఫ్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ అధ్యక్షుడిగా డాక్టర్ శంకర్‌శర్మ, కార్యదర్శి డాక్టర్ వెంకట రంగారెడ్డి, కోశాధికారిగా డాక్టర్ జి.మోహన్‌రెడ్డి ఎన్నికయ్యారు. గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టులు డాక్టర్ సాయికుమార్, డాక్టర్ రామచంద్రనాయుడు పాల్గొన్నారు.

కల్లూరులో రక్తదాన శిబిరం

కల్లూరు: రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఎస్సీ, ఎస్టీ కులాల పరీరక్షణ సమితి అధ్యక్షుడు ఏజే తిరుపల్లి దాసు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక చౌడేశ్వరిదేవి ఆలయంలో దాసు అధ్యక్షతన మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. బ్లాడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కే.లక్ష్మి, పీజీ డాక్టర్ లక్ష్మి, బ్లడ్‌బ్యాంక్ కౌన్సిలర్ అప్పలనాయుడు పాల్గొన్నారు.

'ప్రయాణికులకు అదనపు బస్సు సర్వీసులు'

కర్నూలు(రూరల్): ఆర్టీసీ కొత్తబస్టాండులో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా అదనపు బస్సు సర్వీసులను తిప్పినట్లు ఇన్‌చార్జి రీజనల్ మేనేజర్ టి.శ్రీనివాసులు తెలిపారు. వినాయకచవితికి సెలవు రావడంతో వారి స్వగ్రామాలకు వెళ్లిన విషయం తెలిసిందే. సెలవులు ముగియడంతో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బెంగుళూరు, హైదరాబాద్, చెన్నై, తిరుపతి, విజయవాడ ప్రాంతాలకు సుమారు 30 బస్సులను తిప్పినట్లు శ్రీనివాసులు నడిపారు.

ఒత్తిడిని అధిగమిస్తేనే విజయం

ఐఏఎండీ ప్రతినిధి
డాంగ్ యోప్ కిమ్

కర్నూలు(న్యూసిటీ): విధి నిర్వహణలో మానసిక ఒత్తిడికి అధిగమిస్తే విజయం తథ్యమని కొరియా దేశస్థుడు డాంగ్‌యోప్ కిమ్ సూచించారు. కర్నూలులోని ప్రధాన తపాలా కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. విధి నిర్వాహణలో ఒత్తిడి, ఒడిదుడుకులు ఎక్కువగా ఉంటాయని, వాటిని తట్టుకోవాలంటే మనసును ప్రశాంతంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. చేసేపని ఇష్టం లేకపోతే ఒత్తిడికి గురవుతారని ఆయన తేల్చిచెప్పారు. అందుకే ఇష్టం ఉండే పనిని ఎంచుకుని చేసుకుంటూ పోవాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ సహోద్యోగులతో సఖ్యతగా ఉండాలని, మంచిగా మాట్లాడుతూ సందేహాలను నివృత్తి చేసుకుంటే ఎలాంటి ఒత్తిడీ దరిచేరదని అన్నారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రంలో పలు అవగాహన



పోస్టల్ ఉద్యోగులకు అవగాహన కల్పిస్తున్న కొరియా దేశస్తుడు డాంగ్‌యోప్‌కిమ్

సదస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక అవగాహన కోసమే..

ప్రభుత్వ ఉద్యోగులు ఎక్కువగా ఒత్తిడికి గురవుతున్నారన్న విషయాన్ని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మైండ్ డెవలప్‌మెంట్ సంస్థ ఇటీవల గుర్తించింది. ఈ సంస్థ హైదరాబాదులో ఏర్పాటైంది. సంస్థ డైరెక్టర్ డాంగ్ యోప్ కిమ్ మైండ్ డెవలప్‌మెంట్ సబ్జెక్ట్‌లో ప్రత్యేక నిపుణుడుగా పేరుప్రఖ్యాతులు సంపాదించారు. దీంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు మానసిక ఒత్తిడిని దూరం చేయాలనే ఉద్దేశ్యంతో సంస్థ ఆయనను నియమించింది. ఇందులో భాగంగా రెండు రోజుల క్రితం కర్నూలులోని ఏపీఎస్పీ బెటాలియన్‌లో పోలీసులకు మానసిక ఒత్తిడిపై అవగాహన కల్పించారు. పోస్టల్ శాఖ ఉద్యోగులకు ఆదివారం అవగాహన కల్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల ప్రభుత్వ ఉద్యోగులలో దాగి ఉన్న పని ఒత్తిడిని తరమికొట్టాలనే కృతనిశ్చయంతో ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు డాంగ్ యోప్ కిమ్ తెలిపారు.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మైండ్ డెవలప్‌మెంట్ సంస్థను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం సంస్థకు 5 ఎకరాల స్థలాన్ని కేటాయించిందని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన అవగాహన సదస్సులు ఇవ్వాలన్నదే తెలంగాణ ప్రభుత్వం ఉద్దేశ్యమని కిమ్ తెలిపారు.

సీ.క్యాంప్ రైతు బజార్

ఆదివారం ధరలు (కిలో.. రూ.)

టమోటా	30
వంకాయ	34
బెండ	14
పచ్చిమిర్చి	16-20
కాకర	16
బీర	14
క్యాలీఫ్లవర్	26
క్యారెట్	66
క్యాబేజీ	24
బీన్స్	56
దొండ	20
ఆలు	20
ఉల్లి	10-20
చౌలేకాయలు	18
సొరకాయ	10
బుడంకాయ	14
దోసకాయ	14
చిక్కుడు	38
బీట్‌రూట్	36
ముల్లంగి	18
సీమవంకాయ	30
మునగ(1)	3
నిమ్మ(1)	2.00
అల్లం	60
చామ	40
క్యాప్సికం	46
ఎర్రమిర్చి	42

\- కర్నూలు(అగ్రికల్చర్)

'సెమిస్టర్ విధానానికి శ్రీకారం'

కర్నూలు(ఎడ్యుకేషన్): విజ్ఞానంతోపాటు ఉపాధి అవకాశాల్ని అందిపుచ్చుకునేలా తమ విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండేలా అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాయం ఈ విద్యాసంవత్సరం నుంచి సెమిస్టర్ విధానాన్ని అమలుచేస్తోందని సిల్వర్ జూబ్లీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అబ్దుల్‌ఖాదర్ అన్నారు. ఆదివారం స్థానిక సిల్వర్‌జూబ్లీ కళాశాలలోని యూనివర్సిటీ అధ్యయన కేంద్రంలో సీబీసీఎస్ విధానంపై యుజీ అకడమిక్ కౌన్సిలర్స్‌కు అధ్యయన కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.అజంత్‌కుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ 2017-18 విద్యా సంవత్సరం నుంచి డిగ్రీ కోర్సులో చేరే విద్యార్థులు ఛాయిస్ బెస్ట్ క్రెడిట్ సిస్టమ్ కిందనే సబ్జెక్టుల్ని ఎంపిక చేసుకోవాలన్నారు. గతానికి భిన్నంగా డిగ్రీ మొదటి సంవత్సరంలోనే బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సు సబ్జెక్టులను ఎంచుకోవాలన్నారు. అధ్యయన కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.అజంత్‌కుమార్ మాట్లాడుతూ సెమిస్టర్ విధానంవల్ల విద్యార్థికి సిలబస్ భారం తగ్గుతుందన్నారు. ఏడాదికి రెండు సెమిస్టర్లు ఉంటాయన్నారు. ఆరు నెలలకు ఒకసారి పరీక్షలకు హాజరయ్యే అవకాశం ఉంటుందన్నారు. సీబీసీఎస్ విధానం ప్రకారం 6 సంవత్సరాల్లోపు కోర్సును పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది. సమావేశంలో కౌన్సిలర్లు విశ్రాంత అధ్యాపకులు జయప్రతాప్, చిన్న వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ అజంత్‌కుమార్

నేడు బస్సుల్లో ఖాళీ సీట్ల వివరాలు

రూటు	ఏ/సీ బస్సుల్లో		నాన్ ఏ/సీ బస్సుల్లో	
	పగలు	రాత్రి	పగలు	రాత్రి
హైదరాబాద్	30	33	143	183
బెంగళూరు	02	01	150	83
చెన్నై	0	54	57	11
విజయవాడ	0	0	251	133

రిజర్వేషన్ కోసం సెల్: 9959225826 (కర్నూలు రూరల్)

'ప్రీతిబాయి మృతికి కారకులను కఠినంగా శిక్షించాలి'

కర్నూలు(సీ.క్యాంప్): ప్రీతిబాయి మృతికి కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలని న్యాయ పోరాట కమిటీ సభ్యులు శ్రీరాములు, ఆనంద్, శ్రీదేవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కలెక్టరేట్ ఎదుట ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాలతో కలిసి కళ్లకు గంతలు కట్టుకొని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కట్టమంచి జనార్దన్ రెడ్డిపై, పాఠశాల యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కారుమంచి చంద్రప్ప, ఆనంద్‌బాబు, రాజు, గుంతల నాయక్, గిరి, రాజీవ్ కుమార్, రామరాజు, దేవేంద్ర పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

కర్నూలు: ఉల్లిందకొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో బొల్లవరం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వెంకటరాముడు (22) దుర్మరణం చెందాడు. కోడుమూరు మండలం అనుగొండ గ్రామానికి చెందిన వెంకటరాముడు మార్కెట్ యార్డు లో హమాలీగా పనిచేస్తున్నాడు. ఆదివారం రాత్రి మోటర్‌సైకిల్‌పై ఇంటికి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న మోటర్‌సైకిల్ ఢీకొట్టింది. వెంకటరాముడుని చికిత్స నిమ్మిత్తం ఆసుపత్రికి తరలించగా కోలుకోలేక మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కారుపై విరిగిపడిన చెట్టు

కర్నూలు(రాజ్‌విహార్): నగరంలోని అశోక్ నగర్ - లేబర్ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారిలోని ఓ వేపచెట్టు శనివారం అర్ధరాత్రి ఇంటి ముందు నిలిపి ఉంచిన కారుపై విరిగి పడింది. అల్పపీడనం సందర్భంగా జిల్లాలో పలు చోట్ల ఉరుములు, ఈదురు గాలులతో భారీ వర్షాలు కురుస్తున్నాయి. శనివారం రాత్రి కురిసిన వర్షానికి అశోక్ నగర్ - లేబర్ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారిలోని ఓ వేపచెట్టు కారుపై విరిగి పడింది. దీంతో కారు పాక్షికంగా దెబ్బతినింది. కారులో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.



కారుపై పడ్డ వేపచెట్టు

'వాల్మీకులు గౌరవంగా జీవించాలి'

కర్నూలు(న్యూసిటీ): వాల్మీకులు గౌరువంగా జీవించాలని హిందూపురంలోని అంబికా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం జిల్లా పరిషత్ సమావేశ భవనంలో వాయిస్ సంస్థ నంద్యాల వారి ఆధ్వర్యంలో వాల్మీకి బోయ కుల బంధువుల ఉచిత వివాహ పరిచయ వేదిక జరిగింది. ఇందులో భాగంగా 250 మంది యువతీ యువకులు తమ పేర్లు నమోదు చేసుకున్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈ రోజుల్లో వాయిస్ లాంటి సంస్థలు బోయ వాల్మీకులు గౌరవంగా బతకడానికి కృషి చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో భాగంగా రాష్ట్రపతి అవార్డు గ్రహీత అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ నరహరిని ఘనంగా సన్మానించారు. అనంతరం వధూవరులకు సంబంధించిన పుస్తకాలు, సీడీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు మురళీ కృష్ణ, కార్యదర్శి శివ, బుట్టా ఫౌండేషన్ మేనేజర్ బి.రాజేష్, కుంపటి కృష్ణ, తలారి కృష్ణ, రాయలసీమ జిల్లాల నుంచి యువతీ, యువకులు, వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.



ఏసీపీ నరహరిని సన్మానిస్తున్న వాల్మీకి బంధువులు

'మిలీనియం మార్చ్‌ను విజయవంతం చేయండి'

కర్నూలు(ఎడ్యుకేషన్): విజయవాడలో శుక్రవారం జరిగే మిలీనియం మార్చ్‌ను విజయవంతం చేయాలని ఏపీసీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామనరసింహ, జిల్లా అధ్యక్షుడు ఎస్.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆదివారం నవ్యాంధ్ర, స్టడీ సర్కిల్‌లో జిల్లా స్థాయి విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగి ఆర్థిక భరోసాను దెబ్బతీసే సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంభూపాల్, జహీర్, కార్యదర్శి మద్దయ్య, రామనాయుడు, రమేష్, హబేబుల్లా, రామాంజనేయులు, వెంకటరమణారెడ్డి, షేక్షా, రాజశేఖర్, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వంపై యుద్ధం తప్పదు

8న రాష్ట్ర మహాసభలు: వీఆర్పీఎస్



అభివాదం చేస్తునన వీఆర్పీఎస్ నాయకులు, కార్యకర్తలు

కర్నూలు(హాస్పిటల్): అక్టోబర్ 5లోగా వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ చట్ట బద్ధం చేయకుంటే ప్రభుత్వంపై యుద్ధం ప్రకటిస్తామని వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎం.సుభాష్ చంద్రబోస్ హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం సి.క్యాంప్‌లోని ఆయన నివాసంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. వచ్చేనెల 8న కర్నూలులో వీఆర్పీఎస్ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేసి వాల్మీకులను ఎస్టీలుగా గుర్తిస్తూ అసెంబ్లీ తీర్మాణం చేసి కేంద్రానికి సిఫారసు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీఆర్పీఎస్ రాష్ట్ర నాయకులు గూడూరు గిడ్డయ్య, పత్తికొండ రవిచంద్ర, గోవింద్, పడమట శేఖర్, నగర అధ్యక్షుడు నాగేశ్వరరావు నాయుడు, బురాన్‌దొడ్డి శ్రీరాములు పాల్గొన్నారు.

కూలిన మిద్దె.. తప్పిన ప్రమాదం

కోడుమూరు: స్థానిక మెయిన్ బజార్‌లో నివాసం ఉంటున్న వెంకటలక్ష్మి ఇల్లు కూలింది. వెంకటలక్ష్మి తన కుటుంబ సభ్యులతో వినాయక నిమజ్జనం వేడుకలను తిలకించేందుకు ఆదివారం సాయంత్రం వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో మిద్దె కూలడంతో పెద్ద ప్రమాదం తప్పిందని కుటుంబ సభ్యులంతా ఊపిరి పీల్చుకొన్నారు. వర్షాలకు ఇల్లు కూలి తాము తీవ్రంగా నష్టపోయామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తమకు తగిన సాయం అందించాలని బాధితులు కోరారు.

దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

కమిషనర్ నయీమ్ అహ్మద్


గూడూరులో ఫాగింగ్ చేస్తున్న దృశ్యం

గూడూరు: గూడూరు నగర పంచాయతీ పరిధిలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు నగర కమిషనర్ నయీం అహ్మద్ వెల్లడించారు. ఆదివారం గూడూరు నగర పంచాయతీ పరిధిలో దోమల నివారణకు ఫాగింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ నయీం అహ్మద్ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం సీజన్ సందర్భంగా పారిశుధ్య పనులను ముమ్మరంగా చేయించడంతో పాటు దోమల నివారణకు ఫాగింగ్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల ఉపాధ్యక్షుడు కరుణాకర్‌రాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్ పీరా, వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కోడుమూరులో 62.2 మి.మీ వర్షపాతం

కోడుమూరు(రూరల్): మండలంలో శనివారం రాత్రి వరకు వర్షపాతం 62.2. మీ.మీలుగా నమోదైంది. భారీ వర్షం పడడంతో వివిధ గ్రామాల్లోని చెక్‌డ్యాంలు జలకళను సంతరించుకున్నాయి. ఈ ఖరీఫ్ సీజన్‌లో ఇంతవరకు నమోదు కాని వర్షపాతం శనివారం నమోదైంది. భారీ వర్షం పడడంతో ఉల్లి కోతలు పూర్తైన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పంట పొలాల్లో నిల్వ ఉంచిన ఉల్లి పంట నీట మునిగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయితే భారీ వర్షం నమోదు కావడంతో పత్తి, సజ్జ, కంది, వేరుశనగ వంటి పంటలు కళకళలాడుతున్నాయి. వర్షం చాలా రోజుల తర్వాత పంటలకు మేలు చేకూర్చిందని రైతులు పేర్కొంటున్నారు.


ఉల్లి పంటను కాపాడుకుంటున్న రైతు

'నీవుంటే చాలు నా జత' సినిమా షూటింగ్ ప్రారంభం

సీ.బెళగల్: మండలంలోని పోలకల్, శ్రీకృష్ణ దేవాలయం సమీపాన ఆదివారం నీవుంటే చాలు నా జత.. సినిమా షూటింగ్ ప్రారంభమయింది. ఈ సందర్భంగా హీరో రఘునాథ్, హీరోయిన్ ప్రసన్న సోమసుందర్, శ్రీకృష్ణ దేవాలయం, చెన్నసోమేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో కొండ సమీపాన సినిమా షూటింగ్‌ను డైరెక్టర్ కమల్‌వర్మ, కెమెరా మెన్లు మురళీసాగర్, మ్యూజిక్ డైరెక్టర్ చిన్న కృష్ణ, హరినాథ్ పాల్గొన్నారు. గ్రామస్థులు, నాగన్న, దస్తగిరి తదితరులు ఉన్నారు.


సినిమా షూటింగ్‌ను తిలకిస్తున్న గ్రామస్థులు

ధర్మ జాగరణ ఆధ్వర్యంలో భక్తులకు తాగునీటి సౌకర్యం

గూడూరు: గణేష్ నిమజ్జనం పురస్కరించుకొని ధర్మజాగరణ, గోసంరక్షణ ఆధ్వర్యంలో భక్తులకు తాగునీరు అందించారు. ఆదివారం గూడూరు పట్టణంలో గణేష్ నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరు పాతబస్టాండ్ ప్రాంతంలో ధర్మజాగరణ, గోసంరక్షణ ఆధ్వర్యంలో భక్తులకు తాగునీటి సదుపాయం కల్పించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ప్రతి ఏడాది గణేష్ నిమజ్జనం పురస్కరించుకొని భక్తులకు తాగునీటి వసతి కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సమితి సభ్యులు నాగప్ప యాదవ్, గిరినాయుడు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా వినాయక నిమజ్జనం


పూజలు నిర్వహిస్తున్న సర్పంచ్ సీబీ లత, ఎస్ఐ

కోడుమూరు: వినాయక విగ్రహ నిమజ్జన కార్యక్రమం ఆదివారం కోడుమూరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ సీబీ లత, ఎస్ఐ మహేష్‌కుమార్ ఊరి చివరలోని బావి దగ్గర పూజలు నిర్వహించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వినాయక చవితిని పురస్కరించుకొని మూడు రోజుల పాటు పూజలందుకున్న గణనాథుడిని నిమజ్జనం చేసేందుకు ఆయా భక్త బృంద సభ్యులు ఎంతో ఉత్సాహం చూపారు. మధ్యాహ్నం నుంచే స్వామి విగ్రహం మీద ఉన్న వస్తువులకు వేలం పాటలు నిర్వహించారు. అనంతరం పట్టణ వీధుల గుండా విగ్రహాలు వరుస క్రమంలో ఊరేగించారు. సుమారు 150 విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, ఎద్దుల మహేశ్వరరెడ్డి, ఈశ్వరరెడ్డి కృషి చేశారు.

వినాయకా.. సెలవిక

ఘనంగా గణనాథుడి నిమజ్జనం



ఓర్వకల్లు మండలం హుస్సేనాపురంలో గణనాథుని తీసుకువెళ్తున్న యువకులు, సోమయాజులపల్లెలో వినాయకుడికి పూజలు

ఓర్వకల్లు: మండలంలో ఆదివారం వినాయకుడి నిమజ్జనం ఘనంగా జరిగింది. ఓర్వకల్లు, కన్నమడకల, పూడిచెర్ల, నన్నూరు, లొద్దిపల్లె, మీదివేముల, ఉయ్యాలవాడ, ఉప్పలపాడు, హుస్సేనాపురం, కాల్వ, శకునాల, బ్రాహ్మణపల్లె, తిప్పాయపల్లె, ఎన్.కొంతలపాడు, గుట్టపాడు తదితర గ్రామాల్లో మూడు రోజులుగా గణనాథుడికి వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నిమజ్జనం సందర్భంగా వినాయకుడ్ని ట్రాక్టర్లపై ప్రతిష్ఠించి మేళతాళాలతో, డప్పు వాయిద్యాలతో వీధుల గుండా ఊరేగించారు. టపాకాయలు కాలుస్తూ, ఒకరికొకరు రంగులు చల్లుకొని సంబరాలు ఘనంగా నిర్వహించారు. నిమజ్జనంలో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఓర్వకల్లులో వినాయకుని కుందూ వాగులో నిమజ్జనం చేశారు. హుస్సేనాపురంలో యువత ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్‌కు ఎదురుగా ఏర్పాటు చేసిన వినాయకుడి నిమజ్జనం అత్యంత వైభవంగా జరిగింది. వినాయకుడ్ని కాల్వబుగ్గలో నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

గూడూరులో..

గూడూరు పట్టణంలో ఆదివారం గణేష్ నిమజ్జనోత్సవం అంగరంగ వైభవంగా యువకుల ఆనందోత్సవాల మధ్య కన్నుల పండువగా సాగింది. పట్టణంలో దాదాపు 30 వినాయక విగ్రహాలు కొలువుతీరగా మొదటి విగ్రహం లక్కీ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో మొదటి గణనాథుడు అయిన స్థానిక సిద్దూ హోటల్ సమీపంలో కొలువు తీరిన గణనాథుడికి మాజీ జడ్పీటీసీ సభ్యుడు ఎల్.వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు రేమట వెంకటేశ్వర్లు, కౌశిక్‌నాయుడు, శేషశ్రీనివాసులు, దస్తగిరి, నాగరాజు తదితరులు పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. మూడు రోజుల పాటు భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆదివారం నిమజ్జన కార్యక్రమానికి ఊరేగింపుగా గణనాథులను తరలించగా పట్టణంలోని భక్తులు, ప్రజలు వేలాదిగా తరలివచ్చి పూజా కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం గుడిపాడు సమీపంలో ఉన్న పెద్దకాల్వ దగ్గర గణనాథులను నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోడుమూరు సీఐ శ్రీనివాసులు, గూడూరు ఎస్సై పవన్‌కుమార్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. అలాగే ధర్మజాగరణ, గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఊరేగింపు సాగింది.

సీ.బెళగల్‌లో..

సీ.బెళగల్ మండలంలోని పోలకల్, బెళగల్, కంబదహాల్, కొత్తకోట, బురాన్‌దొడ్డి 12 గ్రామ పంచాయతీల్లో ఆదివారం వినాయక నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ శ్రీనివాసులు సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు. అలాగే వినాయకచవితి పండుగ సందర్భంగా పోలకల్ గ్రామంలో లడ్డూను రూ.5 వేలు వేలం వేశారు. మూడు రోజుల పాటు వినాయకుడికి విశేష పూజల అనంతరం ఆదివారం నిమజ్జనం యువకుల ఆనందోత్సాహాల మధ్య సాగింది.

ఘనంగా నిమజ్జనం

కోడుమూరు(రూరల్): మండలంలోని వివిధ గ్రామాల్లో మూడు రోజులుగా విశేష పూజలు అందుకుంటున్న గణనాథులు ఆదివారం నిమజ్జనానికి తరలారు. వివిధ గ్రామాల్లో వెలిసిన వినాయక విగ్రహాలకు ఆయా కాలనీల ప్రజలు భక్తిశ్రద్ధలతో మూడు రోజుల పాటు పూజలు నిర్వహించారు. మూడో రోజు విగ్రహాలను వాహనాలపై కొలువు ఉంచి డప్పు వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించారు. వెంకటగిరి, గోరంట్ల, ప్యాలకుర్తి, వర్కూరు, క్రిష్ణాపురం, ముడుమలగుర్తి తదితర గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి.

ఉల్లిందకొండలో..

కల్లూరు: మండల పరిధిలోని ఉల్లిందకొండలో వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉల్లిందకొండ ప్రాథమిక వ్యవసాయ సంఘం అధ్యక్షులు కేవీ రమణారెడ్డి ఆధ్వర్యంలో వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు ఎన్టీఆర్ కాలనీలో నిర్వాహకులు సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కల్లూరు సింగిల్ విండో అధ్యక్షుడు లక్ష్మీకాంతరెడ్డి, చంద్రారెడ్డి, కేశవరెడ్డి, డైరెక్టర్లు వెంకటరమణ, మునిస్వామి, నాయకుడు రంగన్న, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

చెట్ల మల్లాపురంలో..

మండల పరిధిలోని చెట్లమల్లాపురంలో గణేష్ నిమజ్జనం వైభవంగా నిర్వహించారు. ఆదివారం గ్రామంలో గణేషునికి ప్రత్యేక పూజలు, అన్నదాన ప్రసాదాలను పంపిణీ చేశారు. అలాగే గణపతి లడ్డూను గ్రామ సర్పంచ్ వెంకటరెడ్డి రూ. 15 వేలకు వేలంపాటలో దక్కించుకున్నారు. అనంతరం గణేషున్ని గ్రామంలో ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో భాస్కర్, నాగరాజు, క్రిష్ణ, సుధాకర్, శేఖర్, కుర్వ పెద్దయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

పెద్దటేకూరులో..

మండల పరిధిలోని పెద్దటేకూరు గ్రామంలో గణేష్ నిమజ్జనం వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఉప సర్పంచ్ చంద్రారెడ్డి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయకుడికి ప్రత్యేక పూజలు, అన్నదానప్రసాద వితరణ చేపట్టారు. అనంతరం గణేషుడి లడ్డూకు నిర్వహించిన వేలంపాటలో కురువ క్రిష్ణ రూ.10,116కు పాడి లడ్డూను కైవసం చేసకున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ యాగంటయ్య, మునిస్వామి, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరెడ్డి, కమిటీ సభ్యులు మునీశ్వర్, రాజేష్, క్రిష్ణ పాల్గొన్నారు.



గూడూరులో వినాయక నిమజ్జన కార్యక్రమంలో యువకుల కేరింతలు, ఉల్లిందకొండలో వినాయకుడికి పూజలు

ఎల్లెల్సీ, జీడీపీలను పరిశీలించిన అధికారులు

గోనెగండ్ల: మండలంలోని గాజులదిన్నె ప్రాజెక్టు (జీడీపీ), తుంగభద్ర దిగువ కాలువ(ఎల్లెల్సీ)ను ఆదివారం ఇరిగేషన్ ఈఈ చెంగయ్య కుమార్, డీఈ వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఎల్లెల్సీ నుంచి జీడీపీకి 170క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు వారు తెలిపారు. అలాగే ప్రాజెక్టులోకి వరద నీరు చేరుతుందన్నారు. జీడీపీలో 0.265 టీఎంసీల నీరు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

వైభవంగా నిమజ్జనం




పెద్దకడబూరు, మంత్రాలయంలో నిమజ్జనానికి తరలుతున్న గణనాథులు

కౌతాళం: మండలంలోని ఆయా గ్రామాలలో ఆదివారం గణేశ్ నిమజ్జనం వైభవంగా జరిగింది. కౌతాళంలో గణపయ్యలను వీధుల గుండా ఊరేగింపుగా తీసుకొని వెళ్లి తుంగభద్ర దిగువ కాలువలో నిమజ్జనం చేశారు. కౌతాళంతో పాటు హాల్వి, ఉరుకుంద, కామవరం, సుళకేరి, పొదలకుంట, కాత్రికి, ఎరిగేరి, బాపురం గ్రామాల్లో నిమజ్జనం వేడుకలు ఘనంగా జరిగాయి. ఎస్ఐ సుబ్రహ్మణ్యంరెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

కోసిగిలో: కోసిగిలో ఆదివారం గణేశ్ నిమజ్జనం ఘనంగా జరిగింది. వినాయక విగ్రహాలను గ్రామ వీధుల గుండా ఊరేగించారు. ఉదయం నుంచి గణనాథుల మండపాలు వద్ద ప్రత్యేక పూజలు చేసి అన్నదానం నిర్వహించారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు గణేశ్ విగ్రహాలను తుంగభద్రనదిలో నిమజ్జనం చేశారు. ఎస్ఐ ఆశోక్ కుమార్ ఆధ్యక్షతన పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

పెద్దకడబూరులో: మండలంలోని ముచ్చిగిరి, కల్లుకుంట, చిన్న తుంబళం, చిన్న కడబూరు, బసలదొడ్డి, హెచ్ మురవళి, పెద్దకడబూరు తదితర గ్రామాల్లో వినాయకుడి నిమజ్జనాన్ని నిర్వహించారు. ఉదయం నుంచే వినాయకుడికి ఇష్టమైన ఉండ్రాళ్లు, పిండి వంటకాలు, ఫలహారాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వాముల వా రిని లడ్డను వేలం పాట పాడారు. మండల కేంద్రమైన పెద్దకడుబూరులోని బస్టాండ్ ఆవరణంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూను అత్యధికంగా బోయ మెట్రు ఈరన్న రూ. 20,101 వేలంలో దక్కించుకున్నారు. సాయంత్రం గ్రామ వీధుల గుండా వినాయకుడి విగ్రహాలను ఊరేగింపు చేసిన అనంతరం ఎల్లెల్సీ కాలువలో నిమజ్జనం చేశారు. ఎస్ఐ శివాంజిల్ గట్టి పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

మంత్రాలయంలో : మంత్రాలయంతో పాటు ఆయా గ్రామాల్లో కొలువుదీరిన గణపయ్యలను ఊరేగింపుగా తీసుకొని వచ్చి తుంగభద్ర నదిలో నిమజ్జనం చేశారు. యువకులు రంగులు చల్లుకొని, నృత్యాలు చేశారు. ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం లడ్డూ వేలం పాటలను కొనసాగించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కమిటీ నిర్వాహకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గణనాథుడికి టీడీపీ నాయకులు పూజలు

కౌతాళం: కౌతాళంలో వెలసిన గణనాథులను ఆదివారం తెలుగు యువత జిల్లా కార్యదర్శి సురేష్‌నాయుడు దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు ఆయన్ను పూలమాలలతో సత్కరించి స్వామి ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా సురేష్ నాయుడు మాట్లాడుతూ పండుగలు మత సామరస్యానికి ప్రతీకమన్నారు. కార్యక్రమంలో నాయకులు కిరణ్‌కుమార్, బసవరాజు, వీరేష్, కృష్ణ పాల్గొన్నారు.




కోసిగి చింతలగేరి వీధిలో ఊరేగుతున్న గణనాథుడు, కౌతాళంలో వినాయకుడిని నిమజ్జనం చేస్తున్న దృశ్యం

రాఘవరాయుడికి ప్రత్యేక పూజలు

మంత్రాలయం: రాఘవే ంద్ర స్వామి మఠంలో ఆదివారం రాఘవరాయుడికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఉదయం నుంచి రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి నిర్మల్య విసర్జన, సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం తదితర పూజలు చేసి స్వర్ణ కవచాలు, పట్టువస్త్రాలు, వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. ప్రహ్లాదరాయలకు పాద పూజ, కనకాభిషేక తదితర పూజలను నిర్వహించారు. స్వర్ణ పల్లకిలో మృత్తిక బృందావనంలో ఉంచి ఆలయ ప్రాకారం చుట్టూ ఊరేగించారు. రాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రహ్లాదరాయలను అలంకరించి ఆయా రథాలపై ఆశీనులను చేసి ఆలయ ప్రాకారం చుట్టూ ఊరేగించారు. అనంతరం ఊంజల సేవ చేవారు. స్వామి దర్శనార్థం వచ్చిన భక్తులకు మఠం పీఠాధిపతి సుభుదేంద్ర తీర్థులు ఫల, పుష్ప, మంత్రాక్షింతలు ఇచ్చి ఆశీర్వాదించారు.

పెద్దకడుబూరులో 32.4 మి.మీ వర్షపాతం

పెద్దకడుబూరు: పెద్దకడుబూరులో శనివారం రాత్రి భారీ వర్షం కురిసింది. మండలంలో మొత్తం 32.4మి.మీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. గత నెల రోజుల నుంచి వర్షభావం వల్ల పంటలు దెబ్బతింటున్న సమయంలో వర్షం కురవడం వల్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇది వరకే రైతులు సాగుచేసిన పత్తి, మొక్కజొన్న, ఉల్లి, మిరప పంటలకు ఈ వర్షం మేలు చేకూరుతుందని, మరికొంతమంది రైతులు వరినాట్లను వేసుకునేందుకు పొలాలను సిద్ధం చేసుకుంటున్నారు.

మంత్రాలయం రూరల్: మంత్రాలయంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో శనివారం రాత్రి భారీ వర్షం కురిసింది. 39.06 మి.మీ వర్షపాతం నమోదైనట్లు డిప్యూటీ తహసీ ల్దార్ చంద్రశేఖర్ తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల్లో రాత్రి కురిసిన వర్షానికి కుంటలు, వాగులు పొంగి పోర్లాయి. మాధవరం గ్రామంలో లోతట్టు గ్రామాల్లోని ఇళ్లలోకి వర్షపు నీరు చేరాయి. దీంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

'మదర్‌థెరిస్సా ఆశయ సాధనకు కృషి చేయాలి'

కౌతాళం: మదర్ థెరిస్సా ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని రక్ష ఎడ్యుకేషనల్ సొసైటీ మండల అధ్యక్షుడు రాజాబాబు అన్నారు. ఆదివారం కౌతాళంలో మదర్ థెరిస్సా 107వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి ఆర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవత్వం కోసం తమ జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహానీయురాలు థెరిస్సా అని అన్నారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు రామచంద్ర, రామాంజినేయులు, తిక్కస్వామి పాల్గొన్నారు.



మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం

'ఎన్నికల హామీలు నేరవేర్చడంలో ప్రభుత్వాలు విఫలం'

ఎమ్మిగనూరు: ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని పీఎస్ రాధాకృష్ణ విమర్శించారు. ఆదివారం కోసిగిలో సీపీఎం ఆధ్వర్యంలో జీపుజాతా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులికనుమ ప్రాజెక్టును పూర్తి చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని, ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణ పనులను చేపట్టి కోసిగి రైతులకు సాగునీరందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగన్న, రాముడు, మల్లికార్జున, వీరేష్, సిద్ధప్ప పాల్గొన్నారు.



జీపుజాతాలో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

'కాశ్యప పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి'

ఎమ్మిగనూరు టౌన్: బ్రాహ్మణ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వితంతువులు, వృద్ధులకు అందిస్తున్న కాశ్యప పింఛన్ పథకాన్ని అం దరూ సద్వినియోగం చేసుకోవాలని ఏపీ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ అసెంబ్లీ కో-ఆర్డినేటర్ కరుణం నాగభూషణరావు కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ పథకానికి సెప్టెంబర్ 17వ తేదీ వరకు అన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలన్నారు. గురురాఘవేంద్ర, వేణుగోపాల్, పార్లపల్లి నాగభూషణం, రాఘవేంద్ర పాల్గొన్నారు.

'క్రమశిక్షణతో చదవాలి'

ఎమ్మిగనూరు టౌన్: విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలని కుర్ణి దైవచార సంఘం అధ్యక్షుడు మాచాని రఘునాథ్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని దైవచార సంఘం భవనంలో భ్రమరాంభ మల్లికార్జున స్వామి ఎడ్యుకేషన్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు అందిస్తున్న సేవలను పలువురు కొనియాడారు. కార్యక్రమంలో కోడిగంటి శివన్న, ఏడీఈ వీరేష్, నీలకంఠ, బాలకృష్ణ, ప్రధానోపాధ్యాయులు అంపయ్య, మేఘనాథ్, ఝాన్సీ లక్ష్మీబాయ్, శివరామ్, మధు, ఎంఈవో గట్టు సోమశేఖర్, కార్యవర్గ సభ్యులు మల్లారి భీమే ష్, బండా మల్లికార్జున పాల్గొన్నారు.

మగ్గం గుంతల్లో వర్షపు నీరు

ఇబ్బంది పడ్డ చేనేతలు

ఎమ్మిగనూరు: పట్టణంలో శనివారం సాయంత్రం నుంచి రాత్రి వరకు భారీ వర్షం కురిసింది. పట్టణ శివారులోని శివన్ననగర్, ఎన్టీఆర్ కాలనీ, ఎంఎస్‌నగర్‌ల్లోని చేనేత కార్మికుల గుడిసెల్లో ఉన్న మగ్గాల గుంతల్లో నీరు చేరడంతో మగ్గాలు నేసేందుకు వీలుకాకపోవడంతో వారు ఇబ్బందులు పడ్డారు. నీటిని గుంతల్లో నుంచి బయటకు ఎత్తివేసినప్పటికీ తిరిగి వర్షపు నీరు గుంతల్లో ఊరి పైకి వస్తుండడంతో కార్మికుల ఆవస్థలు అంతా ఇంతా కావు. అంతేగాక వేలాది రుపాయలు వెచ్చించి విలువైన చీరలు, పంచలు, దోమతెరలు, టవళ్లు నేసేందుకు తెచ్చిన ముడిసరుకు నూలు, జెరి, రంగు వంటివి తడిసి పనికి రాకుండా పోతున్నాయి. ప్రభుత్వం స్పందించి చేనేత కార్మికులకు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.




శివన్న నగర్‌లో మగ్గం గుంతలోకి చేరిన నీరు, నీటిని తోడేస్తున్న చేనేత కార్మికురాలు

వర్షం వచ్చినప్పుడుల్లా ఇదే పరిస్థితి



వర్షం వచ్చిందంటే మగ్గం గుంతల్లోకి నీరు చేరుతాయి. దీంతో ఆ రెండు, మూడు రోజులు మగ్గాన్ని పక్కన పెట్టాల్సిందే. ఒకవేళ రోజుల తరబడి వర్షం కురిస్తే మా పరిస్థితి మరి దారుణంగా ఉంటోంది.

\- మాదుగుండు శాంతి, శివన్న నగర్

రెండు రోజుల కూలి డబ్బులు వదులుకోవాల్సిందే



వర్షం వచ్చినప్పుడల్లా మగ్గం గుంతల్లో నీరు ఉన్నంత వరకు మగ్గాన్ని పక్కన పెట్టాల్సిందే. దీంతో ఆ రెండు, మూడు రోజులు కూలి డబ్బులు వదులుకోవాల్సి వస్తోంది. ప్రభుత్వం చేనేత కార్మికులను ఆదుకోవాలి.

\- ధనలక్ష్మి, చేనేత కార్మికురాలు

రోడ్లపైకి ఆవులను వదిలితే చర్యలు: కమిషనర్

నందికొట్కూరు టౌన్: పట్టణంలో రోడ్లపైకి ఆవులను వదిలితే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎన్ రెడ్డి హెచ్చరించారు. ఆదివారం రోడ్లపై ఉన్న 30ఆవులను రైతు సంఘం నాయకులతో కలిసి బందెలదొడ్డికి తరలించారు. ఆవులకు సంబంధించిన యజమానులకు సమాచారం ఇచ్చి ఆవులు కావాలంటే రూ.500 రుసుము చెల్లించి తీసుకుని వెళ్లాలన్నారు. యజమానులు ఆవులను తమ సంరక్షణలో ఉంచుకోవాలని సూచించారు. లేనిపక్షంలో ఎలాంటి నోటీసులు జారీ చేయకుండా ఆవులను తరలిస్తామని తెలిపారు.

ఏక దంతుడికి ఘన వీడ్కోలు

కృష్ణా నది, భవనాశి, పుష్కరఘాట్ కోనేరులో విగ్రహాల నిమజ్జనం





తంగడంచలో వినాయక నిమజ్జనం ఊరేగింపు చేస్తున్న దృశ్యం, కొణిదేలలో నిమజ్జనానికి ఊరేగింపుగా వెళ్తున్న గణేశ్ విగ్రహాలు, ముచ్చుమర్రి పుష్కరఘాట్ కోనేరులో నిమజ్జనం చేస్తున్న దృశ్యం

నందికొట్కూరు రూరల్: నందికొట్కూరు డివిజన్‌లోని గ్రామాల్లో మూడు రోజుల పాటు పూజలు అందుకున్న గణనాథులకు ఘనంగా వీడ్కోలు పలికి ఆదివారం నిమజ్జనం చేశారు. నందికొట్కూరు, పగిడ్యా ల, మిడుతూరు, జూపాడుబంగ్లా మండలాల్లోని విగ్రహాలను ట్రాక్టర్లపై ఏర్పాటు చేసి ఊరేగింపు నిర్వహించి కృష్ణానది, భవనాశి, పుష్కరఘాట్ కోనేరు, బావుల్లో నిమజ్జనం చేశారు. వినాయక లడ్డూలను వేలం పాటలు నిర్వహించగా భక్తులు పోటీ పడి దక్కించుకున్నారు. నందికొట్కూరు మండలం కొణిదేల, నాగటూరు గ్రామాల్లో నిమజ్జనం సందర్భంగా వినాయక మండపాల వద్ద పూజలు, అభిషేకాలు చేసి ట్రాక్టర్లపై ఏర్పాటు చేసి మేళాతాళాలు, డప్పులతో యువత రంగులు చల్లుకుంటూ ఊరేగింపు నిర్వహించారు. ముచ్చుమర్రిలోని పుష్కరఘాట్ కోనేరులో నిమజ్జనం చేశారు. శాతనకోట, మల్యాల, అల్లూరు, బిజినవేముల గ్రామాల్లోని విగ్రహాలను కృష్ణానదిలో నిమజ్జనం చేశారు. బ్రాహ్మణకొట్కూరులోని విగ్రహాలను మద్దూరు సుబ్బారెడ్డి నగర్ సమీపంలోని బావిలో నిమజ్జనం చేశారు. పగిడ్యాల మండలంలోని ముచ్చుమర్రి, పగిడ్యాల గ్రామాల్లో వినాయక విగ్రహాలను పుష్కరఘాట్ కోనేరులో నిమజ్జనం చేశారు. ప్రాతకోట, గణపురం, సంకిరేణిపల్లి గ్రామాల్లోని విగ్రహాలను భవనాశి నదిలో నిమజ్జనం చేశారు. నెహ్రూనగర్‌లోని విగ్రహాలను మూర్వకొండ వద్ద కృష్ణా నదిలో నిమజ్జనం చేశారు. మిడుతూరు మండలంలోని వివిధ గ్రామాల్లోని వినాయక విగ్రహాలను ఊరేగించి ఎస్ఆర్‌బీసీ, మద్దిగుండం చెరువు, అలగనూరు రిజర్వాయర్‌లో నిమజ్జనం చేశారు. నిమజ్జనం సందర్భంగా గట్టి పోలీస్‌బందోబస్తు ఏర్పాటు చేశారు. ముచ్చుమర్రి పుష్కరఘాట్ కోనేరు వద్ద ఎస్ఐ బాలనరసింహులు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

వైభవంగా వినాయక నిమజ్జనం

జూపాడుబంగ్లా: మండలంలో మూడు రోజులుగా పూజలు అందుకున్న వినాయకుడు ఆదివారం గంగమ్మ ఒడికి చేరాడు. జూపాడుబంగ్లా, తంగడంచ, మండ్లెం, తర్తూరు, తాటిపాడు, పారుమంచాల, భాస్కరాపురం, పి.లింగాపురం, పోతులపాడు గ్రామాల్లోని వినాయక విగ్రహాలకు పూజలు నిర్వహించి మధ్యాహ్నం తరువాత ట్రాక్టర్లపై అధిష్టించి ఊరేగింపు నిర్వహించారు. జలాశయాలు, కేసీ కాలువలో నీరు లేకపోవడంతో తర్తూరు గ్రామంలోని వినాయకుడి విగ్రహాన్ని గ్రామ సమీపంలోని బావిలో నిమజ్జనం చేశారు. మండ్లెం గ్రామంలోని విగ్రహాలను మండ్లెం సబ్‌స్టేషన్ పక్కన ఉన్న ఫారం పాండ్ గుంతలో నిమజ్జనం చేశారు. తంగడంచ, జూపాడుబంగ్లా విగ్రహాలను ఎర్రగుడూరు వద్ద ఎస్ఆర్ఎంసీ కాలువలో నిమజ్జనం చేశారు. మండలంలో 33 విగ్రహాలకుగాను 28 విగ్రహాలను నిమజ్జనం చేశారు.

2019 ఎన్నికల్లో వైసీపీదే అధికారం: ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఐజయ్య

నందికొట్కూరు రూరల్: 2019 ఎన్నిక ల్లో అత్యధిక స్థానాల్లో విజయం సాధించి వైసీపీ అధికారం చేపడుతుందని ఎమ్మెల్యే ఐజయ్య అన్నారు. స్థానిక ముబారక్ షాదిఖానాలో ఆదివారం మండల స్థాయి భూత్ కమిటీలతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అధినేత జగన్ ప్లీనరీ సమావేశంలో ప్రకటించిన నవరత్నాల పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లేందుకు ఇంటింటి ప్రచారం నిర్వహించేందుకు ప్రణాళికను సిద్ధం చేసినట్లు తెలిపారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే నవరత్నాలను అమలు పరుస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో అవినీతి రాజ్యమేలుతోందని విమర్శించారు. జన్మభూమి కమిటీల పేరుతో పార్టీ కార్యకర్తలకు మాత్రమే ప్రభుత్వ పథకాలను మంజూరు చేస్తున్నారని ఆరోపించారు. అధికారం లేకపోయినప్పటికీ ప్రభుత్వం చేపడుతున్న వ్యతిరేక విధానాలను వివరిస్తూ ప్రజల్లోకి వెళ్తుతున్నామని తెలిపారు. నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ భారీ ఎత్తున డబ్బును పంపిణీ చేసి అక్రమ మార్గంలో గెలుపొందేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. ఈ ఎన్నికలో వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడ వైసీపీ అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తుందన్నారు. సమావేశంలో మిడుతూరు జడ్పీటీసీ యుగంధర్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ మురళీమోహన్‌రెడ్డి, వైసీపీ నాయకులు భరత్‌కుమార్‌రెడ్డి, చౌడయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

సినిమా గైడ్

నందికొట్కూరు

శాంతి	: ఆనందోబ్రహ్మ
శివశంకర్	: వివేకం
అప్సర	: నేనే రాజు.. నేనే మంత్రి
శ్రీరామ	: జయ జానకి నాయకా
శ్రీకృష్ణ	: వివిపి-2

పీకే ప్రాగటూరులో నిమజ్జనం చేయాలన్న పోలీసులు

5రోజుల్లో చేస్తామన్న గ్రామస్థులు

జూపాడుబంగ్లా: పగిడ్యాల మండలం పీకే ప్రాగటూరులో వినాయక విగ్రహాన్ని ఆదివారం నిమజ్జనం చేయాలని పోలీసులు చెప్పడంతో గ్రామస్థులు చేయమని తేల్చి చెప్పారు. మండలంలోని అన్ని గ్రామాల్లో నిమజ్జనం చేస్తున్నారని, అందరితోపాటు చేయాలని పోలీసులు గ్రామానికి వెళ్లి మహిళలు, రైతులతో చెప్పడంతో గ్రామస్థులు అడ్డుకున్నారు. తమ గ్రామంలో ప్రతి ఏడాది వినాయకుడిని ఐదు రోజుల్లో నిమజ్జనం చేస్తున్నామని, ఈ ఏడాది కూడ ఐదు రోజుల్లోనే చేస్తామని పోలీసులకు తెలిపారు. నిమజ్జనం చేయాలని పోలీసులు ఎంత చెప్పినా గ్రామస్థులు ఒప్పుకోలేదు. దీంతో చేసేదీ లేక పోలీసులు వెనుదిరిగారు.

జూపాడుబంగ్లాలో 38.2మి.మీ. వర్షపాతం

జూపాడుబంగ్లా: మండలంలో శనివారం రాత్రి 38.2మి.మీ వర్షపాతం నమోదైంది. బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో వారం రోజులుగా జల్లులు కురుస్తున్నాయి. శనివారం భారీ వర్షం కురిసింది. రైతులు సాగు చేసిన పంటలకు ఊరటనిచ్చింది. మండలంలో వర్షం పడడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఎన్నికల ఫలితాలపై జోరుగా బెట్టింగ్‌లు

గ్రామాల్లో ఊపందుకున్న పందేలు

నందికొట్కూరు టౌన్: నంద్యాల ఉప ఎన్నిక ఫలితాలు మరి కొన్ని గంటల్లో వెలువడుతున్న నేపథ్యంలో బెట్టింగ్‌లు జోరందుకున్నాయి. నందికొట్కూరు, జూపాడుబంగ్లా, పగిడ్యాల, మిడుతూరు మండలాల్లోని గ్రామాల్లో పందేలు ఊపందుకున్నాయి. ఎన్నడూ లేని విధంగా గ్రామాల్లో అత్యధికంగా పందేలు వేస్తున్నారు. రాజకీయ పరిజ్ఞానం లేని యువకులు సైతం పందేలు వేస్తూ ఫలితాల కోసం ఎదురు చూస్తున్నారు. ఓటింగ్ జరగక ముందు వైసీపీ తరపున ఒకటికి రెండింతలు పలికిన బెట్టింగ్‌లు ఓటింగ్ అనంతరం ఒకటికి ఒకటి పలికింది. రూ.వేలు బెట్టింగ్‌లు చేతులు మారుతున్నాయి. అత్యధికంగా మిడుతూరు మండలంలో వైసీపీపై రూ.లక్షలు బెట్టింగ్‌లు పెట్టినట్లు సమాచారం. పగిడ్యాల మండలంలో టీడీపీపై అధికంగా బెట్టింగ్‌లు వేసినట్లు తెలిసింది. నందికొట్కూరు పట్టణం, గ్రామాల్లో యువకులు భారీ ఎత్తున బెట్టింగ్‌లు వేశారు. ఓటింగ్ జరగగక ముందునుంచే కింది స్థాయి రాజకీయ నాయకులు, కార్యకర్తలు వారి స్థాయిని బట్టి బెట్టింగ్‌లు వేసుకున్నారు. ఎక్కువ శాతం బెట్టింగ్‌లు వైసీపీ గెలుస్తుందని వేసినట్లు సమాచారం. క్రికెట్ మ్యాచ్‌లపై బెట్టింగ్‌లు వేసుకునే యువకులు ఈసారి ఉప ఎన్నికలపై పందేలు వేసుకున్నట్లు తెలిసింది. పట్టణంలో ఎక్కడా చూసినా ఉప ఎన్నికల ఫలితాలపై చర్చలు జరుగుతున్నాయి. ప్రధాన సెంటర్లల్లో, హోటళ్లల్లో ఫలితాలపై ఎవరి అంచనాలు వారు వేసుకుంటున్నారు. టీడీపీ గెలుస్తుందని, కాదు వైసీపీ గెలుస్తుందంటూ బెట్టింగ్‌లు రూ.లక్షల వరకు జరుగుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ నంద్యాల ఉప ఎన్నికల జోరు నందికొట్కూరు నియోజకవర్గంలో పెద్ద చర్చనీయాంశంగా మారిపోయింది. ఎన్నికల ఫలితాలు వెలువడగానే పెద్ద ఎత్తులో డబ్బులు చేతులు మారే అవకాశం ఉన్నట్లు తెలిసింది.



జీఎస్‌టీ పేరుతో నిలువు దోపిడీ: బీజేపీ

నంద్యాల టౌన్: పట్టణంలోని పలువురు వ్యాపారులు పాత స్టాకును జీఎస్‌టీ పేరుతో అంటగడుతూ వినియోగదారులను నిలువునా దోపిడీ చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ ముక్తార్ బాషా ఆవేదన వ్యక్తం చేశారు. పలువురు వ్యాపారులు నిత్యావసర వస్తువులు, సిగరెట్లు, ఇతర వస్తువులపై జీఎస్‌టీ పన్నుతో ప్రజలపై భారం వేస్తున్నారని పేర్కొన్నారు. వినియోగదారులకు ఎటువంటి రసీదులు ఇవ్వటం లేదని, ప్రజలను, ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారని ఆరోపించారు. సిగరెట్ ప్యాకెట్ మీద ఎంఆర్‌పీ రూ.57 ఉండగా జీఎస్‌టీ పేరుతో రూ.70 వసూలు చేస్తున్నారని, ఆరోపించారు. ఇటువంటి వ్యాపారులపై ప్రభుత్వం దృష్టి సారించి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

గోస్పాడులో ఓ మోస్తరు వర్షం



పసురుపాడులో జలమయమైన ఎస్సీ కాలనీ

గోస్పాడు: మూడు రోజులుగా మండలంలో ఓ మోస్తరు వర్షం కురుస్తుండటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నాలుగు రోజుల్లో దాదాపు మండలంలో 8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఖరీఫ్‌లో వేసిన మినుము పంట దెబ్బతినడంతో రైతులు కేసీ కాల్వకు నీరువస్తే వరి మాగాణి వేసుకోవడానికి సిద్ధమవుతున్నారు. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షం వల్ల పలు గ్రామాల్లో కొన్ని కాలనీలు నీటిలో మునిగాయి.

'వైసీపీ గెలుపు తథ్యం'

గోస్పాడు: నంద్యాల ఉప ఎన్నికలో వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి గెలుపు తథ్యమని మండల వైసీపీ యువ నాయకుడు పామిరెడ్డి మధుసూదన్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత వల్లే భారీ పోలింగ్ జరిగిందన్నారు. గోస్పాడు మండలంలో వైసీపీకి మంచి మెజార్టీ వస్తుందన్నారు. అధికార పార్టీ నాయకులు గ్రామాల్లో ప్రజలను ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా ప్రజలు వైసీపీ పక్షానే ఓటు వేశారన్నారు.

'రెచ్చగొట్టేలా ప్రవర్తిస్తే కఠిన చర్యలు'

గోస్పాడు: నంద్యాల ఉప ఎన్నిక కౌంటింగ్ సోమవారం జరుగుతున్నందున గెలుపు ఎవరి పక్షాన వచ్చినా గ్రామాల్లో రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ నరేష్ హెచ్చరించారు. టపాకాయలు, బాణసంచా కాల్చి కేకలు వేయడం, హేళన చేయడం తగదన్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. అనవసరంగా ఘర్షణపడి కేసుల్లో ఇరుక్కోవద్దని సూచించారు.

భక్తులకు అన్నదానం



అన్నదానం నిర్వహిస్తున్న ఆర్యవైశ్య నాయకులు

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బింగుమళ్ల శ్యామ్‌సుందర్ గుప్తా ఆధ్వర్యంలో ఆదివారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక హరిజనవాడలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహం వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బింగుమళ్ల శ్యామ్‌సుందర్ గుప్తా మాట్లాడుతూ భక్తులకు, పేదలకు సేవ చేయడంలో ఆర్యవైశ్య సంఘం ముందుంటుందని అన్నారు. నంద్యాల మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి నాగరాజు, సభ్యులు శివకుమార్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

నోరు తెరుచుకున్న బోరు బావులు

నిర్లక్ష్యంగా యజమానులు ● పట్టించుకోని అధికారులు





ప్రమాదకరంగా ఉన్న బోరు బావులు

గడివేముల: చిన్నపాటి నిర్లక్ష్యం ఎన్నో ప్రమాదాలకు తావిస్తుంది. నీళ్ల కోసం వేసుకున్న బోరు బావులు నోళ్లు తెరుచుకొని మృత్యు కుహరాలుగా మారుతున్నాయి. అభం.. శుభం తెలియని చిన్నారుల జీవితాలను సమాధి చేస్తున్నాయి. కొద్దిపాటి సమయం కేటాయించి బోరు బావుల వద్ద రక్షణ చర్యలు చేపడితే ప్రమాదాలను అరికట్టవచ్చన్న అవగాహన బోరు బావుల యజమానుల్లో కల్పించాల్సి ఉంది.

ఇటీవల గడివేముల మండలంలోని రైతులు తమ పంట పొలాల్లో బోరు బావులు వేశారు. నీరు పడిన బోరు బావుల్లో మోటార్‌ను బిగించుకొని పొలానికి పారించుకుంటున్నారు. నీరు పడని బోరు బావులను నిర్లక్ష్యంగా వదిలి వేశారు. బోర్‌వెల్స్ యజమాన్యం బోరు బావులలోని కేసింగ్‌ను తీసుకువెళ్లారు. దీంతో బోరు బావులు నోళ్లు తెరుచుకొని ప్రమాదకరంగా తయారయ్యాయి. ప్రస్తుతం కొద్దిపాటి వర్షాలు పడటంతో రైతులు తమ పొలాల్లో పొలం పనులను చేయిస్తున్నారు. ఈ పొలం పనులకు కూలీలు తమతో పాటు చిన్న పిల్లలను తీసుకుపోతుంటారు. బోరు బావుల గురించి చిన్న పిల్లలకు అవగాహన ఉండదు. పిల్లలు ఆడుకుంటూ అందులో పడిపోయే ప్రమాదం ఉంది. ఇటీవల చిన్న పిల్లలు బోరుబావులలో పడి మరణించిన సంఘటనలు తెలుగు రాష్ట్రాల్లో చోటు చేసుకున్న విషయం విదితమే. అధికారులు ముందస్తు చర్యలు తీసుకొని బోరు బావులను మూయించి వేయాలని పలువురు కోరుతున్నారు.

నివారణ చర్యలు

- భూగర్భ శాఖ అధికారులను సంప్రదించి భూమిలో నీరు ఉన్న చోట బోరు బావులను తవ్వించాలి.
- నీరు పడని బోరు బావులపై తాత్కాలికంగా మూతలు వేయాలి.
- నీరు పడని బోరు బావుల పైపుల చివర్లోని పైపును కాల్చి రంధ్రాన్ని పూడ్చి వేయాలి.

ప్రజలకు అవగాహన కల్పించాలి: దామోదరం నాగశేషుడు, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు



బోరు బావుల వల్ల వచ్చే ప్రమాదాలపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలి. రైతులు బోర్లు వేసేటప్పుడు భూగర్భ శాఖ అధికారులను సంప్రదించి వారి సూచన మేరకే బోర్లను వేయాలి. దీని వలన రైతులు నష్టపోకుండా నీళ్లున్న ప్రదేశంలో మాత్రమే బోర్లు వేసుకునే అవకాశం ఉంటుంది. బోర్లలో నీరు పడకపోతే వాటిని పూడ్చివేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి.

అధికారుల అనుమతితో బోర్లు వేయాలి: నాగకళ్యాణి, తహసీల్దార్, గడివేముల



రెవెన్యూ అధికారుల అనుమతితోనే బోర్లు వేయాలి. ఇష్టారాజ్యంగా బోర్లు వేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. నీళ్ల పడని బోరు బావులను రైతులు వెంటనే మూసివేయాలి. అలా చేయకపోతే రైతులపై, బోరు వేసే వారిపై చర్యలు తీసుకుంటాం.

గురురాజాలో ఘనంగా వీకెండ్ ఫెస్ట్



నృత్య ప్రదర్శనలు ఇస్తున్న విద్యార్థులు

నంద్యాల (ఎడ్యుకేషన్): పట్టణంలోని గురురాజ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆదివారం సాయంత్రం వీకెండ్ ఫెస్ట్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గురురాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ దస్తగిరిరెడ్డి, మధునిరంజన్‌రెడ్డిలు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు పోయమ్స్, రైమ్స్, మైమ్, స్టోరీ టెల్లింగ్, సంస్కృత శ్లోకాలు, సీనియర్, సబ్ జూనియర్ విభాగాల్లో శాస్త్రీయ, ఆధునిక నృత్య ప్రదర్శనలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ విద్యాసంస్థల కో-డైరెక్టర్లు మౌలాలిరెడ్డి, షేక్షావలిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

గ్రామాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

ఎంఎం రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి, ఏ కోడూరు, బండిఆత్మకూరు మండలం



బండిఆత్మకూరు: ప్రభుత్వం నుంచి మంజూరయ్యే అన్ని రకాల నిధులను గ్రామాభివృద్ధికి కేటాయిస్తున్నామని ఏ.కోడూరు పంచాయతీ కార్యదర్శి ఎంఎం రామకృష్ణ తెలిపారు. గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల సహకారంతో ముందుకు సాగుతున్నట్లు వివరించారు.

ప్రశ్న: పారిశుధ్య పనులు ఏమి చేస్తున్నారు.

జవాబు: గ్రామంలో మురుగు కాల్వల్లో పూడికతీత, చెత్తచెదారాలు తొలగించాం. మురుగు నీటి నిల్వలు ఉన్నచోట్ల బ్లీచింగ్, సున్నం చల్లించాం.

ప్ర: అభివృద్ధి పనులు ఏమి జరుగుతున్నాయి.

జ: సీసీ రోడ్లు, డ్రైనేజీ కాల్వలు 14వ ఆర్థిక సంఘం నిధులు, ఉపాధి హామీ నిధులతో కలిపి వేయించాం.

ప్ర: పంచాయతీకి సొంత భవనం ఉందా.

జ: నూతన భవన నిర్మాణం జరిగింది. ప్రారంభం కావాల్సి ఉంది.

ప్ర: పన్నుల వసూళ్లు ఎలా ఉన్నాయి.

జ: జనంలో పన్నుల పట్ల చైతన్యం వచ్చింది. ఇప్పటికి నీటి, ఇంటి పన్నులు 70 శాతం వసూలు చేశాం.

ప్రతిభ వృద్ధాశ్రమానికి వంట పాత్రల విరాళం

నంద్యాల (కల్చరల్): నంద్యాల పట్టణంలోని రైతునగర్ రోడ్‌లో గల ప్రతిభా వృద్ధాశ్రమానికి రోటరీ క్లబ్ మిడ్‌టౌన్ అధ్యక్షుడు సుబ్బయ్య, నరసింహయ్యల సహకారంతో రూ.6 వేల విలువ గల వంట పాత్రలను ఆదివారం విరాళంగా అందజేశారు. వృద్ధాశ్రమ నిర్వాహకులు నారాయణకు వంట పాత్రలు అందజేసి అలాగే వృద్ధాశ్రమంలోని వృద్ధులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు ఓబుల్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, కూడా సుబ్బరామయ్య, ఇసాక్‌వలి, ఉసేన్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

సమాచారం

బండిఆత్మకూరు మండల అధికారుల ఫోన్ నంబర్లు

గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్	7093931284
పంచాయతీ రాజ్ ఇంజనీర్	8886111487
ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్	9642641846
మండల వ్యవసాయాధికారి	8886613103
ఎస్‌ఐ	9440795532 , 08514- 232433
వెలుగు ఏపీఎం	9177101437
బీసీ వసతి గృహ అధికారి	9908747425
తహసీల్దార్	8333988977
ఏఈ ట్రాన్స్‌కో	9440813402
పశువైద్యాధికారి	8790997527
ఈవోపీఆర్డీ	9866288704
ఏపీవో	7702074787
అటవీ రేంజ్ ఆఫీసర్	7093008664
కస్తూర్బా స్కూల్ స్పెషల్ ఆఫీసర్	9493548637
మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్	9966467780
మండల అభివృద్ధి అధికారి	9704234590
ఓంకారం క్షేత్ర ఈవో	9440323285
వైద్యాధికారి (నారాయణపురం)	9493353539
వైద్యాధికారి (బండిఆత్మకూరు)	7702299949
సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం	08514- 252840

టీడీపీతోనే ప్రజా సంక్షేమం: తుగ్గలి నాగేంద్ర

తుగ్గలి: టీడీపీతోనే ప్రజా సంక్షేమం సాధ్యమని రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర అన్నారు. ఆదివారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీ విజయం ఖాయమన్నారు. లోటు బడ్జెట్ ఉన్నా రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. పేదలు టీడీపీ వైపే ఉన్నారన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గణనాథుడికి వీడ్కోలు

● మూడో రోజున ఘనంగా నిమజ్జనం ● ఉట్టి కొట్టడానికి పోటీపడ్డ యువకులు


పత్తికొండలో..


పత్తికొండ ఆంధ్రాబ్యాంక్ ఆధ్వర్యంలో అన్నదానం

పత్తికొండ/టౌన్: నియోజకవర్గంలో మూడో రోజున వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తుగ్గలి, మద్దికెర, దేవనకొండ మండలాల్లోని ఆయా గ్రామాల్లో కూడా వినాయక నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని బుల్స్ అండ్ ఈగల్స్, లక్కీరాయల్స్, సిద్ధార్థ, బ్యాడ్ బాయ్స్, గనియూత్, ఆంధ్రాబ్యాంక్ తదితర యూత్ ఆధ్వర్యంలో విగ్రహాల ఊరేగింపు యువకుల నృత్యాలతో, రంగులు చల్లుకుంటూ అట్టహాసంగా సాగింది. ఈ ఉత్సవాలను తిలకించేందుకు పట్టణవాసులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. పట్టణంలో వినాయక విగ్రహాలు వరుస క్రమంలో ర్యాలీతో బయలుదేరి చెరువులో నిమజ్జనాన్ని నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ విక్రమసింహ, ఎస్ఐ మదుసూదన్‌రావుల ఆధ్వర్యంలో బందోబస్తును నిర్వహించారు.


తుగ్గలిలో హారతులతో నిమజ్జనానికి..

మద్దికెరలో..

మండలంలోని మద్దికెర, పెరవలి, ఎం.అగ్రహారం గ్రామాల్లో వినాయకుడి నిమజ్జనం ఘనంగా జరిగింది. మండలంలోని మద్దికెర, ఎం.అగ్రహారం తదితర గ్రామాల్లో వినాయకుడిని ఎంపీపీ పద్మావతి, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు ధనుంజయుడు, వైసీపీ మండల అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి హనుమప్ప, బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు వినాయకుడిని దర్శించుకొని పూజలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ అబ్దుల్‌జహీర్ బందోబస్తు నిర్వహించారు.


దేవనకొండలో..

బసినేపల్లిలో మొదటి సారిగా..

మండలంలోని బసినేపల్లి గ్రామంలో వినాయకచవితి పురస్కరించుకుని మొదటి సారిగా వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో వినాయక మండపాల దగ్గర యువకులు ఉట్టికొట్టి సంబరాలు జరుపుకున్నారు. మద్దికెర, పెరవలి తదితర గ్రామాల్లో అన్నదానం ఏర్పాటు చేశారు.

దేవనకొండలో..

మండలంలోని అన్ని గ్రామాల్లో కొలువుదీరిన వినాయక విగ్రహాల నిమజ్జనం వైభవంగా జరిగింది. ఉదయం పిండివంటలతో స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు. చెరువులు, కుంటల్లో నీరు లేకపోవడంతో నిమజ్జనం చేసేందుకు చాలా ఇబ్బందులు పడ్డారు.


మద్దికెరలో డ్యాన్స్ వేస్తున్న యువకులు


పత్తికొండలో..

తుగ్గలిలో..

రెండు రోజుల నుంచి వినాయకచవితి సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆదివారం నిమజ్జనం కోసం గ్రామ వీధుల గుండా ఊరేగింపు ఘనంగా నిర్వహించారు.

రెండు బల్బులు.. రూ.20,800 బిల్లు

నాలుగేళ్లుగా అధికారులు పట్టించుకోవడం లేదని బాధితుడి ఆవేదన

మద్దికెర: మండలంలోని బొజ్జనాయనపేట గ్రామంలో 2013లో లక్ష్మన్న అనే వ్యక్తి సర్వీస్ నెం.40కు రూ.20,800 బిల్లు వచ్చింది. అయితే ఆ రోజు నుంచి ఈ రోజు వరకు విద్యుత్ అధికారులు సరిచేస్తామంటూ కాలయాపన చేస్తూ వచ్చారు. ప్రతి నెల రూ.80 బిల్లు కట్టించుకుంటూ వచ్చారు. అయితే ఈనెల బిల్లు కట్టించుకొని సర్వీస్ తొలగించారు. ఈ సందర్భంగా వినియోగదారుడు విలేఖర్లతో మాట్లాడుతూ నాలుగేళ్లుగా బిల్లు అధికంగా వచ్చిందని, పలుమార్లు ప్రజాదర్బార్‌లో విద్యుత్ అధికారులకు విన్నవించుకున్నానని తెలిపారు. అయితే అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రెండు బల్బులకు ఇంత విద్యుత్ బిల్లు ఎలా వస్తుందని అతడు ప్రశ్నించాడు. విద్యుత్ ఏఈ డేవిడ్ మాట్లాడుతూజిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి విద్యుత్ బిల్లును పరిశీలిస్తామని వివరణ ఇచ్చారు.


బాధితుడు లక్ష్మన్న

బాలికలు బాగా చదవాలి: ఎస్ఐ

మద్దికెర: బాలికలు బాగా చదివి ప్రయోజకులు కావాలని ఎస్ఐ అబ్దుల్‌జహీర్, ఎంఈవో రంగస్వామి ఆకాంక్షించారు. మండల కేంద్రంలో డాక్టర్ బీఆర్. అంబేడ్కర్ జనసేన ఆధ్వర్యంలో ఆదివారం విద్యార్థినికి సైకిల్ అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సుధాకర్, ఎంపీటీసీ విష్ణువర్ధన్, అంబేడ్కర్ జనసేన నిర్వాహకులు చంద్రహరి తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థినికి సైకిల్ అందజేస్తున్న ఎస్ఐ అబ్దుల్ జహీర్

నేటి నుంచి సప్త భజనలు

మద్దికెర: మండలంలోని ఎం.అగ్రహారంలో సోమవారం నుంచి సప్త భజనలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం వారు విలేఖర్లతో మాట్లాడుతూ గ్రామశివారులోని దొనపాడులోని శివాలయంలో 7 రోజుల పాటు సప్తభజనలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వర్షాలు పుష్కలంగా కురిసి మంచిపంటలు పండాలని, ప్రతి ఏడాది సప్త భజనలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

'పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి'

పత్తికొండటౌన్: నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ఎస్టీయూ జిల్లా గౌరవాధ్యక్షుడు కుంపటి నారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక శాంతి టాలెంట్ హైస్కూల్ ఆధ్వర్యంలో జరిగిన ఎస్టీయూ సమావేశంలో ఆయన మాట్లాడారు. 2004 తరువాత ఉద్యోగంలో చేరిన ప్రతి ఉద్యోగికి పాత పెన్షన్ విధానం అమలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు మంగళవారం కలెక్టరేట్ ఎదుట నిరసన దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి ఉద్యోగి సీపీఎస్‌కు వ్యతిరేకంగా గళం విప్పి పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎస్టీయూ నాయకులు పెర్లప్ప, రామ్మోహన్‌రెడ్డి, రాజునాయక్, హుల్తెన్న, వీరేష్, చంద్రశేఖర్, చెన్నకేశవరావు, బలరాముడు, రమేష్, వెంకటరాముడు పాల్గొన్నారు.

పత్తికొండ కోర్టును సందర్శించిన జిల్లా అడిషనల్ జడ్జి

పత్తికొండ: పత్తికొండ కోర్టును జిల్లా అడిషనల్ జడ్జి శ్రీనివాసులు ఆదివారం సందర్శించారు. పత్తికొండ మెజిస్ట్రేట్ మహమ్మద్ అబ్దుల్‌జలీల్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సోమప్ప, సీనియర్ న్యాయవాదులు సురేష్, మైరాముడు, గోపాల్‌రెడ్డిలతో పాటు బార్‌అసోసియేషన్ సభ్యులు ఆయనకు స్వాగతం పలికారు. కోర్టు అభివృద్ధి పనులకు సంబంధించి జిల్లా జడ్జికి సమర్పించిన నేపథ్యంలో ఆయన నూతన కాంపౌండ్, కోర్టు ఆవరణంలో సీసీ రోడ్డు నిర్మాణం అంశాలను పరిశీలించారు. బార్‌కౌన్సిల్ సభ్యులు శాలువాలతో ఆయనను సత్కరించారు. కోర్టు ఆవరణలో ఆయన మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఆదోని జూనియర్ సివిల్ జడ్జి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.


మొక్క నాటుతున్న జడ్జి

'న్యాయం జరిగే దాకా పోరాటం'

పత్తికొండటౌన్: అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగేంత వరకు పోరుసాగిద్దామని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు భీమలింగప్ప అగ్రిగోల్డ్ కస్టమర్స్ ఏజెన్సీ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షుడు మల్లికార్జున పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సీఆర్ భవన్‌లో నియోజకవర్గస్థాయి అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం జరిగింది. వారు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని ఎండకట్టేందుకు డిపాజిట్లను తిరిగి చెల్లించుకునేందుకు చేపట్టిన బస్సు యాత్ర ఈనెల 13న పత్తికొండకు వస్తుందని తెలిపారు. అగ్రిగోల్డ్ ఏజెంట్లు, కస్టమర్స్ అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నబీరసూల్, గురుదాసు, మండల, పట్టణ కార్యదర్శులు కారన్న, సురేంద్ర, అగ్రిగోల్డ్ అసోసియేషన్ నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
పత్తికొండ
11
కర్నూలు । సోమవారం 28 ఆగస్టు 2017
పత్తికొండ । దేవనకొండ । మద్దికెర । తుగ్గలి

టీడీపీతోనే ప్రజా సంక్షేమం: తుగ్గలి నాగేంద్ర

తుగ్గలి: టీడీపీతోనే ప్రజా సంక్షేమం సాధ్యమని రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ ఛైర్మన్ తుగ్గలి నాగేంద్ర అన్నారు. ఆదివారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీ విజయం ఖాయమన్నారు. లోటు బడ్జెట్ ఉన్నా రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. పేదలు టీడీపీ వైపే ఉన్నారన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గణ నాథుడికి వీడ్కోలు

● మూడో రోజున ఘనంగా నిమజ్జనం ● ఉట్టి కొట్టడానికి పోటీపడ్డ యువకులు


పత్తికొండలో..


పత్తికొండ ఆంధ్రాబ్యాంక్ ఆధ్వర్యంలో అన్నదానం

పత్తికొండ/టౌన్: నియోజకవర్గంలో మూడో రోజున వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తుగ్గలి, మద్దికెర, దేవనకొండ మండలాల్లోని ఆయా గ్రామాల్లో కూడా వినాయక నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని బుల్స్ అండ్ ఈగల్స్, లక్కీరాయల్స్, సిద్ధార్థ, బ్యాడ్ బాయ్స్, గనియూత్, ఆంధ్రాబ్యాంక్ తదితర యూత్ ఆధ్వర్యంలో విగ్రహాల ఊరేగింపు యువకుల నృత్యాలతో, రంగులు చల్లుకుంటూ అట్టహాసంగా సాగింది. ఈ ఉత్సవాలను తిలకించేందుకు పట్టణ వాసులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. పట్టణంలో వినాయక విగ్రహాలు వరుస క్రమంలో ర్యాలీతో బయలుదేరి చెరువులో నిమజ్జనాన్ని నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ విక్రమసింహ, ఎస్ఐ మదుసూదన్‌రావుల ఆధ్వర్యంలో బందోబస్తును నిర్వహించారు.


తుగ్గలిలో హారతులతో నిమజ్జనానికి..

మద్దికెరలో..

మండలంలోని మద్దికెర, పెరవలి, ఎం.అగ్రహారం గ్రామాల్లో వినాయకుడి నిమజ్జనం ఘనంగా జరిగింది. మండలంలోని మద్దికెర, ఎం.అగ్రహారం తదితర గ్రామాల్లో వినాయకుడిని ఎంపీపీ పద్మావతి, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు ధనుంజయుడు, వైసీపీ మండల అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి హనుమప్ప, బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు వినాయకుడిని దర్శించుకొని పూజలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ అబ్దుల్‌జహీర్ బందోబస్తు నిర్వహించారు.


దేవనకొండలో..

బసినేపల్లిలో మొదటి సారిగా..

మండలంలోని బసినేపల్లి గ్రామంలో వినాయకచవితి పురస్కరించుకుని మొదటి సారిగా వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో వినాయక మండపాల దగ్గర యువకులు ఉట్టికొట్టి సంబరాలు జరుపుకున్నారు. మద్దికెర, పెరవలి తదితర గ్రామాల్లో అన్నదానం ఏర్పాటు చేశారు.


మద్దికెరలో డ్యాన్స్ వేస్తున్న యువకులు

దేవనకొండలో..

మండలంలోని అన్ని గ్రామాల్లో కొలువుదీరిన వినాయక విగ్రహాల నిమజ్జనం వైభవంగా జరిగింది. ఉదయం పిండివంటలతో స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు. చెరువులు, కుంటల్లో నీరు లేకపోవడంతో నిమజ్జనం చేసేందుకు చాలా ఇబ్బందులు పడ్డారు.


పత్తికొండలో..

తుగ్గలిలో..

రెండు రోజుల నుంచి వినాయకచవితి సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆదివారం నిమజ్జనం కోసం గ్రామ వీధుల గుండా ఊరేగింపు ఘనంగా నిర్వహించారు.

రెండు బల్బులు.. రూ.20,800 బిల్లు

నాలుగేళ్లుగా అధికారులు పట్టించుకోవడం లేదని బాధితుడి ఆవేదన

మద్దికెర: మండలంలోని బొజ్జనాయనపేట గ్రామంలో 2013లో లక్ష్మన్న అనే వ్యక్తి సర్వీస్ నెం.40కు రూ.20,800 బిల్లు వచ్చింది. అయితే ఆ రోజు నుంచి ఈ రోజు వరకు విద్యుత్ అధికారులు సరిచేస్తామంటూ కాలయాపన చేస్తూ వచ్చారు. ప్రతి నెల రూ.80 బిల్లు కట్టించుకుంటూ వచ్చారు. అయితే ఈనెల బిల్లు కట్టించుకొని సర్వీస్ తొలగించారు. ఈ సందర్భంగా వినియోగదారుడు విలేఖర్లతో మాట్లాడుతూ నాలుగేళ్లుగా బిల్లు అధికంగా వచ్చిందని, పలుమార్లు ప్రజాదర్బార్‌లో విద్యుత్ అధికారులకు విన్నపించుకున్నానని తెలిపారు. అయితే అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రెండు బల్బులకు ఇంత విద్యుత్ బిల్లు ఎలా వస్తుందని అతడు ప్రశ్నించాడు. విద్యుత్ ఏఈ డేవిడ్ మాట్లాడుతూజిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి విద్యుత్ బిల్లును పరిశీలిస్తామని వివరణ ఇచ్చారు.


బాధితుడు లక్ష్మన్న

బాలికలు బాగా చదవాలి: ఎస్ఐ

మద్దికెర: బాలికలు బాగా చదివి ప్రయోజకులు కావాలని ఎస్ఐ అబ్దుల్‌జహీర్, ఎంఈవో రంగస్వామి ఆకాంక్షించారు. మండల కేంద్రంలో డాక్టర్ బీఆర్. అంబేడ్కర్ జనసేన ఆధ్వర్యంలో ఆదివారం విద్యార్థినికి సైకిల్ అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సుధాకర్, ఎంపీటీసీ విష్ణువర్ధన్, అంబేడ్కర్ జనసేన నిర్వాహకులు చంద్రహరి తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థినికి సైకిల్ అందజేస్తున్న ఎస్ఐ అబ్దుల్ జహీర్

నేటి నుంచి సప్త భజనలు

మద్దికెర: మండలంలోని ఎం.అగ్రహారంలో సోమవారం నుంచి సప్త భజనలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం వారు విలేఖర్లతో మాట్లాడుతూ గ్రామశివారులోని దొనపాడులోని శివాలయంలో 7 రోజుల పాటు సప్తభజనలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వర్షాలు పుష్కలంగా కురిసి మంచిపంటలు పండాలని, ప్రతి ఏడాది సప్త భజనలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

'పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి'

పత్తికొండటౌన్: నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ఎస్టీయూ జిల్లా గౌరవాధ్యక్షుడు కుంపటి నారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక శాంతి టాలెంట్ హైస్కూల్ ఆధ్వర్యంలో జరిగిన ఎస్టీయూ సమావేశంలో ఆయన మాట్లాడారు. 2004 తరువాత ఉద్యోగంలో చేరిన ప్రతి ఉద్యోగికి పాత పెన్షన్ విధానం అమలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు మంగళవారం కలెక్టరేట్ ఎదుట నిరసన దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి ఉద్యోగి సీపీఎస్‌కు వ్యతిరేకంగా గళం విప్పి పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎస్టీయూ నాయకులు పెర్లప్ప, రామ్మోహన్‌రెడ్డి, రాజునాయక్, హుల్తెన్న, వీరేష్, చంద్రశేఖర్, చెన్నకేశవరావు, బలరాముడు, రమేష్, వెంకటరాముడు పాల్గొన్నారు.

పత్తికొండ కోర్టును సందర్శించిన జిల్లా అడిషనల్ జడ్జి

పత్తికొండ: పత్తికొండ కోర్టును జిల్లా అడిషనల్ జడ్జి శ్రీనివాసులు ఆదివారం సందర్శించారు. పత్తికొండ మెజిస్ట్రేట్ మహమ్మద్ అబ్దుల్‌జలీల్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సోమప్ప, సీనియర్ న్యాయవాదులు సురేష్, మైరాముడు, గోపాల్‌రెడ్డిలతో పాటు బార్‌అసోసియేషన్ సభ్యులు ఆయనకు స్వాగతం పలికారు. కోర్టు అభివృద్ధి పనులకు సంబంధించి జిల్లా జడ్జికి సమర్పించిన నేపథ్యంలో ఆయన నూతన కాంపౌండ్, కోర్టు ఆవరణంలో సీసీ రోడ్డు నిర్మాణం అంశాలను పరిశీలించారు. బార్‌కౌన్సిల్ సభ్యులు శాలువాలతో ఆయనను సత్కరించారు. కోర్టు ఆవరణలో ఆయన మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఆదోని జూనియర్ సివిల్ జడ్జి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.


మొక్క నాటుతున్న జడ్జి

'న్యాయం జరిగే దాకా పోరాటం'

పత్తికొండటౌన్: అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగేంత వరకు పోరుసాగిద్దామని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు భీమలింగప్ప అగ్రిగోల్డ్ కస్టమర్స్ ఏజెన్సీ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షుడు మల్లికార్జున పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సీఆర్ భవన్‌లో నియోజకవర్గస్థాయి అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం జరిగింది. వారు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని ఎండకట్టేందుకు డిపాజిట్లను తిరిగి చెల్లించుకునేందుకు చేపట్టిన బస్సు యాత్ర ఈనెల 13న పత్తికొండకు వస్తుందని తెలిపారు. అగ్రిగోల్డ్ ఏజెంట్లు, కస్టమర్స్ అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నబీరసూల్, గురుదాసు, మండల, పట్టణ కార్యదర్శులు కారన్న, సురేంద్ర, అగ్రిగోల్డ్ అసోసియేషన్ నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

'నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి'

ఎమ్మిగనూరు టౌన్: నూతన పెన్షన్ విధానాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బసవ రాజు ఆదివారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈనెల 29న కర్నూలు కలెక్టర్ కార్యాలయంలో నిరసన దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మూర్తి, శంకర్, మాణిక్యం వెంకటేశ్వర్లు, ప్రసన్నరాజు, ఎర్రన్న పాల్గొన్నారు.

ఘనంగా నిమజ్జనం





ఎమ్మిగనూరు, నందవరంలలో నిమజ్జనానికి తరలుతున్న గణనాథులు

ఎమ్మిగనూరు/ టౌన్: ఎమ్మిగనూరు పట్టణంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గత మూడు రోజులుగా పూజలందుకున్న వినాయకుడికి ఆదివారం భక్తిశ్రద్ధలతో నిమజ్జనానికి తరలించారు. వినాయక ఉత్సవాలను పురస్కరించుకొని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ఉట్టి కొట్టే కార్యక్రమాలు అందరిని ఆలరించాయి. అన్ని మండపాల వద్ద లడ్డూ వేలం పాటలు నిర్వహించారు. సోమప్ప సర్కిల్‌లో వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన బాణసంచా కార్యక్రమం అందరిని ఆకట్టుకుంది. సాయంత్రం తుంగభద్ర దిగువ కాలువ వద్ద చైర్‌పర్సన్ సాయసరస్వతి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ రఘునాథ్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మణ్‌దాస్ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కోటేకల్లులో వాల్మీకి శంకరయ్య వినాయక విగ్రహానికి పూజలు చేసి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించారు. దాదాపు రాత్రి 12 గం టల వరకు నిమజ్జన కార్యక్రమం కొనసాగింది. డీఎస్పీ కొల్లి శ్రీనివాసులు, సీఐ ప్రసాద్ ఆధ్వర్యంలో ముగ్గురు సీఐలు, 17 మంది ఎస్ఐలు, 100 మంది పోలీసులు, హోంగార్డుల ఆధ్వర్యంలో బందోబస్తు చేపట్టారు.

గోనెగండ్లలో.. మండలంలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయా మండపాల దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరశైవ మఠం పీఠాధిపతి శివయ్య స్వామి పావురం ఎగురవేసి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వినాయక మహారాజ్‌కి జై అంటూ యువకులు, పిల్లలు సందడి చేశారు. ఎల్లెల్సీ కాలువలో విగ్రహాలను నిమజ్జనం చేశారు. మండలంలోని పెద్ద నేలటూరులో వినాయక నిమజ్జన కార్యక్రమం ఘనంగా జరిగింది. నిమజ్జనంలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్ఐ కృష్ణమూర్తి బందోబస్తు నిర్వహించారు.

నందవరంలో : మండలంలోని ముగతి, నందవరం, పొనకలదిన్నె, టీ సోమలగూడూరు, హాలహర్వి, కనకవీడు, నాగలదిన్నె, నదికైరవాడి, ఇబ్రహీంపురం కొట్టాల, తదితర గ్రామాల్లో వినాయక నిమజ్జనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో వినాయక విగ్రహాలను వీధుల గుండా జై.. జై... గణేషా అంటూ నినాదాలు చేస్తు నిమజ్జనానికి తరలివెళ్లారు. కార్యక్రమంలో ఎంపీపీ చిన్న నరసింహరెడ్డి, టీడీపీ జిల్లా కార్యదర్శి దేశాయ్ మాధవరావు, ఉపాధ్యక్షుడు నాగరాజు గౌడ్, రైస్‌మిల్ అసోసియేషన్ తాలుకా అధ్యక్షుడు నారాయణ రెడ్డి, టీబీ డ్యామ్ డైరెక్టరు గడ్డం నారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీ రఘుమూర్తి, మండల పార్టీ కన్వీనర్ చిన్న రాముడు, మార్కెట్ యార్డ్ డైరెక్టరు రామకృష్ణారెడ్డి, టి సోమలగూడూరు చంద్ర, సాగునీటి సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, సర్పంచ్‌లు రామన్న గౌడ్, ప్రభాకర్, చంద్రకళ దాస్, ముగతి బాలరాజు, ముగతి వీరుపాక్షిరెడ్డి, తారకరాముడు, సహకార సంఘం మాజీ డైరెక్టర్ తిమ్మయ్య యాదవ్, కేశవ్ పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయి సంఘటనలు చోటు చేసుకోకుండా నందవరం ఎస్ఐ జగన్మోహాన్ యాదవ్ పోలీసు బందోబస్తు నిర్వహించారు.



ఎమ్మిగనూరు దిగువ కాలువ వద్ద పూజలు చేసి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్



దిగువ కాలువలో యువకుల సందడి







కోటేకల్లు, పెద్దనేలటూరులలో వినాయక విగ్రహానికి పూజలు చేస్తున్న ఎంపీపీ, యువకులు, నిమజ్జనంలో భక్తుల విన్యాసం

భారీ వర్షం

- నీట మునిగిన పంట పొలాలు
- పొంగి పోర్లిన వాగులు, వంకలు





గోనెగండ్లలో నీటిలో మునిగిన ఉల్లి పంట, ఎమ్మిగనూరులో పత్తి పొలంలో నిలిచిన వర్షపు నీరు

ఎమ్మిగనూరు: పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో, గోనెగండ్ల , నందవరం, మంత్రాలయం, పెద్దకడుబూరు, కోసిగి మండలాల్లో ఓ మోస్తారు నుంచి భారీ వర్షం శనివారం రాత్రి కురిసింది. దీంతో వాగులు, వంకలు పొంగి పోర్లాయి. పంట పొలాల్లో అక్కడక్కడ వర్షపునీరు నిలిచింది. ప్రధానంగా ఎమ్మిగనూరులో 69.2 మి.మీ వర్షపాతం నమోదు కాగా, నందవరంలో 73 మి.మీ, అత్యధికంగా గోనెగండ్లలో 85 మి.మీ, కోసిగిలో 80.8 మీ.మీ వర్షపాతం నమోదైంది. అలాగే పెద్దకడుబూరులో 32 మి.మీ, మంత్రాలయంలో 39.6 మి.మీ వర్షపాతం నమోదైంది. భారీ వర్షానికి ఎమ్మిగనూరు పట్టణంలోని శివారు కాలనీల్లో వర్షపు నీరు నిలిచి ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ప్రభుత్వ సహకారంతో రైతులు తవ్వుకున్న పంట కుంటలు, ఫారం పాండ్స్, నీటి కుంటలు, వర్షపు నీటితో కళకళలాడుతున్నాయి. అంతేగాక ఆయా గ్రామాల పరిధిలో ఉన్న చెరువులకు కూడా ఓ మోస్తరు వర్షపు నీరు చేరాయి. వర్షాలు లేక రైతులు సాగు చేసిన పంట పొలాలన్నీ వాడు ముఖం పట్టిన పైరుకు ఈ వర్షం ఊరటనిచ్చి నట్లైంది.

గోనెగండ్లలో.. గోనెగండ్లతోపాటు పలు గ్రామాల్లో ఆదివారం తెల్లవారుజామున భారీ వర్షం కురిసింది. 85.22మి.మీ వర్షపాతం నమోదైనట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. ఉల్లి, ఆముదం, వేరుశనగ తదితర పంటలన్నీ నీట మునిగాయి. ఉల్లి, ఆముదం పంటలకు కొంత నష్టం వాటిల్లినట్లు రైతులు తెలిపారు.



కొండమ్మ చెరువులోకి చేరిన వర్షపు నీరు

'విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి'

ఎమ్మిగనూరు టౌన్: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎన్ఎస్‌యూఐ నాయకులు వినాయక విగ్రహానికి వినూత్న రీతిలో ఆదివా రం వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు వీరేష్ యాదవ్, ఉసేని మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. నేటికీ అనేక మంది విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, సమదుస్తులు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ హాస్టల్‌లో కనీస సౌకర్యాలు లేకపోవడం తో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రైవేట్ పాఠశాలలో, కళాశాలలో జరుగుతున్న ఆత్మహత్యలపై ప్రభుత్వం పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలు పాల్గొన్నారు.



వినాయకుడికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

స్వచ్ఛ ఎమ్మిగనూరే లక్ష్యం: కమిషనర్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఎమ్మిగనూరు టౌన్: పట్టణంలో ఆపరిశుభ్రత లేకుండా స్వచ్ఛ ఎమ్మిగనూరే లక్ష్యంగా కృషి చేస్తామని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల పట్టణంలో ఆపరిశుభ్రత నెలకోనడంతో దోమలు కారణంగా ప్రజలు అనారోగ్య పాలై ఆసుపత్రి చేరి చికిత్స తీసుకుంటున్న వైనంపై ఆంధ్రజ్యోతి కథనం ప్రచురించింది. ఇందుకు స్పందించిన కమిషనర్ ఆదివారం పట్టణంలోని అన్ని వార్డుల్లోని నీటి కుంటల్లో దోమల నివారణ మందులను పిచికారి చేయించి, బ్లీచింగ్ పౌడరు చల్లించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు రవీంద్ర, బసిరెడ్డి, కార్మికులు పాల్గొన్నారు.



దోమల మందును పిచికారి చేస్తున్న మున్సిపల్ కార్మికుడు

'నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి'

ఎమ్మిగనూరు టౌన్: నూతన పెన్షన్ విధానాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బసవ రాజు ఆదివారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈనెల 29న కర్నూలు కలెక్టర్ కార్యాలయంలో నిరసన దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మూర్తి, శంకర్, మాణిక్యం వెంకటేశ్వర్లు, ప్రసన్నరాజు, ఎర్రన్న పాల్గొన్నారు.

ఘనంగా నిమజ్జనం




ఎమ్మిగనూరు, నందవరంలలో నిమజ్జనానికి తరలుతున్న గణనాథులు

ఎమ్మిగనూరు/ టౌన్: ఎమ్మిగనూరు పట్టణంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గత మూడు రోజులుగా పూజలందుకున్న వినాయకుడికి ఆదివారం భక్తిశ్రద్ధలతో నిమజ్జనానికి తరలించారు. వినాయక ఉత్సవాలను పురష్కరించుకొని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ఉట్టి కొట్టే కార్యక్రమాలు అందరిని ఆలరించాయి. అన్ని మండపాల వద్ద లడ్డూ వేలం పాటలు నిర్వహించారు. సోమప్ప సర్కిల్‌లో వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన బాణసంచా కార్యక్రమం అందరిని ఆకట్టుకుంది. సాయంత్రం తుంగభద్ర దిగువ కాలువ వద్ద చైర్‌పర్సన్ సాయసరస్వతి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ రఘునాథ్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మణ్‌దాస్ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కోటేకల్లులో వాల్మీకి శంకరయ్య వినాయక విగ్రహానికి పూజలు చేసి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించారు. దాదాపు రాత్రి 12 గం టల వరకు నిమజ్జన కార్యక్రమం కొనసాగింది. డీఎస్పీ కొల్లి శ్రీనివాసులు, సీఐ ప్రసాద్ ఆధ్వర్యంలో ముగ్గురు సీఐలు, 17 మంది ఎస్‌ఐలు, 100 మంది పోలీసులు, హోంగార్డుల ఆధ్వర్యంలో బందోబస్తు చేపట్టారు.

గోనెగండ్లలో.. మండలంలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయా మండపాల దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరశైవ మఠం పీఠాధిపతి శివయ్య స్వామి పావురం ఎగురవేసి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వినాయక మహారాజ్‌కి జై అంటూ యువకులు, పిల్లలు సందడి చేశారు. ఎల్లెల్సీ కాలువలో విగ్రహాలను నిమజ్జనం చేశారు. మండలంలోని పెద్ద నేలటూరులో వినాయక నిమజ్జన కార్యక్రమం ఘనంగా జరిగింది. నిమజ్జనంలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్‌ఐ కృష్ణమూర్తి బందోబస్తు నిర్వహించారు.

నందవరంలో : మండలంలోని ముగతి, నందవరం, పొనకలదిన్నె, టీ సోమలగూడూరు, హాలహర్వి, కనకవీడు, నాగలదిన్నె, నదికైరవాడి, ఇబ్రహీంపురం కొట్టాల, తదితర గ్రామాల్లో వినాయక నిమజ్జనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో వినాయక విగ్రహాలను వీధుల గుండా జై.. జై... గణేషా అంటూ నినాదాలు చేస్తు నిమజ్జనానికి తరలివెళ్లారు. కార్యక్రమంలో ఎంపీపీ చిన్న నరసింహరెడ్డి, టీడీపీ జిల్లా కార్యదర్శి దేశాయ్ మాధవరావు, ఉపాధ్యక్షుడు నాగరాజు గౌడ్, రైస్‌మిల్ అసోసియేషన్ తాలుకా అధ్యక్షుడు నారాయణ రెడ్డి, టీబీ డ్యామ్ డైరెక్టరు గడ్డం నారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీ రఘుమూర్తి, మండల పార్టీ కన్వీనర్ చిన్న రాముడు, మార్కెట్ యార్డ్ డైరెక్టరు రామకృష్ణారెడ్డి, టి సోమలగూడూరు చంద్ర, సాగునీటి సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, సర్పంచ్‌లు రామన్న గౌడ్, ప్రభాకర్, చంద్రకళ దాస్, ముగతి బాలరాజు, ముగతి వీరుపాక్షిరెడ్డి, తారకరాముడు, సహకార సంఘం మాజీ డైరెక్టర్ తిమ్మయ్య యాదవ్, కేశవ్ పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయి సంఘటనలు చోటు చేసుకోకుండా నందవరం ఎస్‌ఐ జగన్మోహాన్ యాదవ్ పోలీసు బందోబస్తు నిర్వహించారు.



ఎమ్మిగనూరు దిగువ కాలువ వద్ద పూజలు చేసి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్



దిగువ కాలువలో యువకుల సందడి





కోటేకల్లు, పెద్దనేలటూరులలో వినాయక విగ్రహానికి పూజలు చేస్తున్న ఎంపీపీ, యువకులు, నిమజ్జనంలో భక్తుల విన్యాసం

భారీ వర్షం

- నీట మునిగిన పంట పొలాలు
- పొంగి పోర్లిన వాగులు, వంకలు




గోనెగండ్లలో నీటిలో మునిగిన ఉల్లి పంట, ఎమ్మిగనూరులో పత్తి పొలంలో నిలిచిన వర్షపు నీరు

ఎమ్మిగనూరు: పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో, గోనెగండ్ల , నందవరం, మంత్రాలయం, పెద్దకడుబూరు, కోసిగి మండలాల్లో ఓ మోస్తారు నుంచి భారీ వర్షం శనివారం రాత్రి కురిసింది. దీంతో వాగులు, వంకలు పొంగి పోర్లాయి. పంట పొలాల్లో అక్కడక్కడ వర్షపునీరు నిలిచింది. ప్రధానంగా ఎమ్మిగనూరులో 69.2 మి.మీ వర్షపాతం నమోదు కాగా, నందవరంలో 73 మి.మీ, అత్యధికంగా గోనెగండ్లలో 85 మి.మీ, కోసిగిలో 80.8 మీ.మీ వర్షపాతం నమోదైంది. అలాగే పెద్దకడుబూరులో 32 మి.మీ, మంత్రాలయంలో 39.6 మి.మీ వర్షపాతం నమోదైంది. భారీ వర్షానికి ఎమ్మిగనూరు పట్టణంలోని శివారు కాలనీల్లో వర్షపు నీరు నిలిచి ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ప్రభుత్వ సహకారంతో రైతులు తవ్వుకున్న పంట కుంటలు, ఫారం పాండ్స్, నీటి కుంటలు, వర్షపు నీటితో కళకళలాడుతున్నాయి. అంతేగాక ఆయా గ్రామాల పరిధిలో ఉన్న చెరువులకు కూడా ఓ మోస్తరు వర్షపు నీరు చేరాయి. వర్షాలు లేక రైతులు సాగు చేసిన పంట పొలాలన్నీ వాడు ముఖం పట్టిన పైరుకు ఈ వర్షం ఊరటనిచ్చినట్లైంది.

గోనెగండ్లలో.. గోనెగండ్లతోపాటు పలు గ్రామాల్లో ఆదివారం తెల్లవారుజామున భారీ వర్షం కురిసింది. 85.22మి.మీ వర్షపాతం నమోదైనట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. ఉల్లి, ఆముదం, వేరుశనగ తదితర పంటలన్నీ నీట మునిగాయి. ఉల్లి, ఆముదం పంటలకు కొంత నష్టం వాటిల్లినట్లు రైతులు తెలిపారు.



కొండమ్మ చెరువులోకి చేరిన వర్షపు నీరు

'విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి'



వినాయకుడికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఎమ్మిగనూరు టౌన్: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎన్ఎస్‌యూఐ నాయకులు వినాయక విగ్రహానికి వినూత్న రీతిలో ఆదివా రం వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు వీరేష్ యాదవ్, ఉసేని మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. నేటికీ అనేక మంది విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, సమదుస్తులు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ హస్టల్‌లో కనీస సౌకర్యాలు లేకపోవడం తో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రైవేట్ పాఠశాలలో, కళాశాలలో జరుగుతున్న ఆత్మహత్యలపై ప్రభుత్వం పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఎమ్మిగనూరే లక్ష్యం: కమిషనర్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఎమ్మిగనూరు టౌన్: పట్టణంలో ఆపరిశుభ్రత లేకుండా స్వచ్ఛ ఎమ్మిగనూరే లక్ష్యంగా కృషి చేస్తామని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల పట్టణంలో ఆపరిశుభ్రత నెలకోనడంతో దోమలు కారణంగా ప్రజలు అనారోగ్యపాలై ఆసుపత్రి చేరి చికిత్స తీసుకుంటున్న వైనంపై ఆంధ్రజ్యోతి కథనం ప్రచురించింది. ఇందుకు స్పందించిన కమిషనర్ ఆదివారం పట్టణంలోని అన్ని వార్డుల్లోని నీటి కుంటల్లో దోమల నివారణ మందులను పిచికారి చేయించి, బ్లీచింగ్ పౌడరు చల్లించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు రవీంద్ర, బసిరెడ్డి, కార్మికులు పాల్గొన్నారు.



దోమల మందును పిచికారి చేస్తున్న మున్సిపల్ కార్మికుడు